ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ప్రకాశం 5
జిల్లా వార్తలు
శనివారం 6, ఏప్రిల్ 2024

- 2,183 కేంద్రాలలో 1,661 అవే
- ప్రశాంత పోలింగ్‌పై ప్రజల్లో అనుమానాలు
- వైసీపీ ప్రభుత్వ తీరుపై ఆందోళన
- యంత్రాంగానికి సవాల్‌గా మారనున్న ఎన్నికలు
- అప్రమత్తతతోనే సాఫీగా ప్రక్రియ



నియోజకవర్గాల వారీ సమస్యాత్మక కేంద్రాల సంఖ్య ఇదీ..	
సంతనూతలపాడు	204
ఎర్రగొండపాలెం	185
దర్శి	225
ఒంగోలు	207
కొండపి	225
మార్కాపురం	180
గిద్దలూరు	198
కనిగిరి	237

మూడొంతులకుపైగా సమస్యాత్మకమే!

జిల్లాలో ఈసారి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేనా అన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. అటు రాష్ట్రంలో అరాచక పాలన, ఇటు జిల్లాలో అధికార పార్టీ వ్యవహరించిన తీరు, తాజా ఘటనలతో ప్రజానీకం మరింత ఆందోళన చెందుతోంది. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో మూడొంతులకుపైగా సమస్యాత్మకమైనవిగా ఇప్పటికే ఎన్నికల నిర్వహణ యంత్రాంగం గుర్తించింది. ఈ నేపథ్యంలో మే 13న జరగనున్న సాధారణ ఎన్నికల పోలింగ్ శాంతియుత వాతావరణంలో నిర్వహించడం జిల్లా యంత్రాంగానికి కత్తి మీద సాములాగే కనిపిస్తోంది. అటు పోలీసులు, ఇటు అధికార యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తేనే ఈ సమస్యను అధిగమించే అవకాశం ఉంది.

ఒంగోలు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈసారి మూడొంతులకుపైగా పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. దీంతో యంత్రాంగానికి ఎన్నికల నిర్వహణ సవాల్‌గా మారనుంది. ఈనేపథ్యంలో ఎన్నికలు ఏమేరకు సాఫీగా సాగుతాయన్న అనుమానం ప్రజల్లో వ్యక్తమవుతోంది. గతంలోనూ ఎన్నికలకు ముందు, ఆతర్వాత పోలింగ్ రోజున వివిధ ఘటనలు జరిగేవి. కొన్నేళ్ల క్రితం వాటి తీవ్రత అధికంగా ఉన్నా.. గత పది, పదిహేనేళ్లలో తగ్గాయి. చెదురుమదురు ఘటనలు తప్ప పెద్ద ఇబ్బందికరంగా ఏమీ లేవు. 2019 ఎన్నికల సమయంలో వైపాలెం నియోజకవర్గంలోని ఒక్క కేంద్రంలో తప్ప ఎక్కడా రీపోలింగ్ జరగలేదు. అప్పట్లో జిల్లాపరిధిలో 670 సమస్యాత్మక కేంద్రాలే ఉన్నాయి. కాగా రానున్న ఎన్నికలలో సమస్యాత్మక కేంద్రాలే అధికంగా ఉన్నట్లు అధికారిక సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

76శాతం కేంద్రాలు సమస్యాత్మకం

జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 18.11 లక్షల మంది ఓటర్లు ఉండగా 2,183 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాగా వాటిలో 1,661 (76 శాతంపైగా) క్రిటికల్ (సమస్యాత్మక) కేంద్రాలుగా యంత్రాంగం గుర్తించింది. వాటిలో తీవ్ర సమస్యాత్మకమైనవి నాలుగో వంతు ఉండే అవకాశం ఉంటుంది. సాధారణంగా గతంలో జరిగిన ఎన్నికల్లో కొట్లాటలు, హత్యలు జరిగిన ఘటనలు, ఒకే పార్టీ లేదా ఒకే అభ్యర్థికి 75శాతంపైగా ఓట్లు వచ్చినవి, ఒకవర్గం వారిని పోలింగ్‌కు రాకుండా అడ్డుకున్న పరిస్థితులు, ప్రత్యేకించి దళిత ఓటర్లకు ఆటంకం కలిగించే ఘటనలు చోటుచేసుకుంటే ఆ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తిస్తారు. అలాంటి వాటిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటారు. పటిష్ఠ బందోబస్తు, ఇతర చర్యలతో స్వేచ్ఛగా, ప్రశాంతంగా ఓటర్లు పోలింగ్‌లో పాల్గొనేలా యంత్రాంగం చేయాలి. ఇందులో పోలీసు పాత్ర అత్యంత కీలకం. అయితే ప్రస్తుత పరిస్థితులు.. యంత్రాంగం, అధికారపార్టీ తీరుపై టీడీపీ అభ్యర్థుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



ఇద్దరు సీఐలపై ఏకంగా కోర్టులో కేసు

ఇటీవల గిద్దలూరు మండలంలో మునయ్య అనే టీడీపీ కార్యకర్త హత్య ఉదంతం సంచలనం కలిగించింది. మునయ్యపై దాడి విషయంలో పోలీసుల తీరుపై గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ అభ్యర్థి అశోక్‌రెడ్డి మండిపడ్డారు. ఆ కేసు విషయంలో ఎన్నికల కమిషన్ కూడా సీరియస్ అయ్యింది. ఎస్పీ పరమేశ్వరరెడ్డి స్వయంగా ఎస్ఈసీ ఎదుట హాజరై వివరణ ఇవ్వాల్సి వచ్చింది. మరోవైపు ఒంగోలులో ఇద్దరు సీఐలపై టీడీపీ అభ్యర్థి దామచర్ల జనార్దన్ ఏకంగా కోర్టులో కేసు వేశారు. కొండపి నియోజకవర్గంలో వైసీపీ నుంచి పోటీచేస్తున్న మంత్రి సురేష్ తనకు అనుకూలురుగా ఉండే పోలీస్ అధికారులకు పోస్టింగ్ వేయించుకున్నారని గతంలోనే ఎమ్మెల్యే స్వామి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఇతరచోట్ల కూడా ఇలాంటి అరాచకాలు ఉండగా గత ఏడాది కాలంలో ఆయా ప్రాంతాల్లో ప్రత్యక్షంగా రాజకీయాలకు సంబంధం ఉన్న, అలాగే సంబంధం లేకుండా కూడా ఇతరత్రా 25కుపైగా మేజర్ ఘటనలు జరిగినట్లు సమాచారం. అందులో కొండపి, వైపాలెం సెగ్మెంట్లలో అధికంగా ఉన్నాయి.



జిల్లా యంత్రాంగానికి సవాలే

జిల్లాలో మూడొంతులకుపైగా పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైనవి. దీంతో ఈసారి ఎన్నికలు శాంతియుతంగా జరగడం ఏమేరకు అన్న అనుమానం అటు ప్రజల్లో, ఇటు టీడీపీ వర్గీయుల్లో వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితుల్లో జిల్లాలో ఎన్నికల నిర్వహణ యంత్రాంగం మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం కనిపిస్తోంది. సాధారణ బందోబస్తు కాకుండా అదనపు బలగాల నియామకం, ముందస్తుగా నిఘా పెంపు, సమస్యాత్మకంగా లేదా వివాదాలు పెంచే వారిగా గుర్తింపు ఉండే వ్యక్తుల కదలికల నియంత్రణ, పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్ల నియామకం, వీడియోగ్రఫీ, వెబ్‌కాస్టింగ్ వంటి చర్యలు తీసుకోవాలి. వాటికి విస్తృత ప్రచారం కల్పించి ఓటర్లకు భరోసా కలిగించాల్సిన అవసరం ఉంది.

వైసీపీ నేతలకు జీ హుజూర్

రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని ప్రత్యర్థి పార్టీలు, ప్రశ్నించే వ్యక్తులపై తీవ్ర నిర్బంధాన్ని కొనసాగించింది. ఈ విషయంలో పోలీసు శాఖ తీవ్ర విమర్శల పాలవుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకోకుండా అధికార వైసీపీ నేతలకు జీహుజూర్ అంటూ పనిచేస్తున్నారు. రాష్ట్రంలో అనేక సంఘటనలు అందుకు దర్పణం పట్టగా జిల్లాలోనూ అలాంటి పరిస్థితే ఉంది. వైపాలెంలో స్థిరాస్తి వ్యాపారి ఆదినారాయణ హత్య, ఒంగోలులో సుబ్బారావుగుప్తాపై వైసీపీ నేతల దాడి, దోర్నాల మండలంలోని సర్పంచ్ భర్త హత్య, తర్లుపాడు మండలంలో అక్రమ గ్రావెల్ తవ్వకాలపై ప్రశ్నించిన యువకుడిపై దాడి, ఎస్.ఎన్‌పాడు మండల కార్యాలయంలోనే తహసీల్దార్‌పై వైసీపీ నేత వీరంగం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. వీటితోపాటు సీఎస్‌పురం మండలంలో ఉపాధి పథకంలో అక్రమాలపై నిలదీసిన పాస్టర్‌ను అంతమొందించారు. బేస్తవారపేట మండలంలో పారిశుధ్య సమస్యపై నిలదీసిన జనసేన కార్యకర్త బలవన్మరణంతోపాటు అనేకచోట్ల అక్రమ కేసులు నమోదయ్యాయి. ఇక కొండపి నియోజకవర్గంలో వైసీపీ నేతలు బరితెగించి టీడీపీ ఎమ్మెల్యే డాక్టర్ స్వామిపై దాడులకు సైతం ప్రయత్నించారు. ఈ కేసులన్నింటిలోనూ పోలీసు శాఖ వైసీపీ వారికి కొమ్ము కాసిందన్న విమర్శలు వినిపించాయి.



డొంక స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన షెడ్డు

డొంక భూమి హాంఫట్!

- వైసీపీ కార్పొరేటర్, ఆక్రమణదారుడు కుమ్మక్కు
- రూ.కోటి విలువైన స్థలంలో దర్జాగా పాగా
- కన్నెత్తిచూడని అధికారులు
- ఆ సర్వే నెంబరులో 2006 నుంచి నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు

ఒంగోలు (కార్పొరేషన్), ఏప్రిల్ 5 : నగరంలోని 16వ డివిజన్‌లో ఉన్న బత్తులవారి కుంటలో అధికారపార్టీ కార్పొరేటర్ అండదండలతో కొందరు ఆక్రమణలకు తెరలేపారు. అన్నవరప్పాడు సర్వే నెం.20/1లో రెవెన్యూ డొంక భూమికి నకిలీ పత్రాలతో ఇటీవల రిజిస్ట్రేషన్ చేసి 40 గదులను ఇతరులకు అమ్మేశారు. దాని విలువ కోటి వరకూ ఉంది. ఆ స్థలాన్ని కొనుగోలు చేసిన వ్యక్తి అందులో షెడ్డు నిర్మించాడు. దాని పక్కన ఉన్న డొంక స్థలాన్ని మరో 60 గదులు ఆక్రమించేశాడు. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ రంగంలోకి దిగాడు. అక్కడ ఆక్రమించాలంటే తనకు వాటాగా 15 గదులు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు తెలిసింది. లేకుంటే అడ్డుకుంటానని హెచ్చరించినట్లు సమాచారం. ఈ విషయమై ఆక్రమణదారుడుకి, కార్పొరేటర్ మధ్య కొద్దిరోజులు వివాదం కూడా నడిచింది. అయితే చివరకు ఇద్దరూ ఒక ఒప్పందానికి వచ్చారు. కార్పొరేటర్‌కు భారీగా ముడుపులు చెల్లించడంతో లైన్ క్లియరైంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల డొంక భూమి 60 గదులను ఆక్రమించిన వ్యక్తి దాన్ని చదును చేశాడు. తాను కొనుగోలు చేసినట్లు చెప్తున్న 40 గదుల స్థలంతోపాటు ఆక్రమించినదానిలో మరో 20 గదులు కలిపి షెడ్డును నిర్మించాడు. ఇదిలా ఉంచితే ఇటీవల కాలంలో ఎన్.అగ్రహారం, మల్లేశ్వరపురంలో జగనన్న ఇళ్లస్థలాలు ఇవ్వడంతో ఆవైపు రాకపోకలన్నీ ఈ రోడ్డు నుంచే వెళ్లాల్సి ఉంది. అందుకు అనుగుణంగా డబుల్ రోడ్డుగా మార్చనున్నారు. దీంతో ఆవైపు ఉన్న భూములకు భారీ డిమాండ్ ఏర్పడింది. దీంతో ఆక్రమణదారులు ఇష్టారాజ్యంగా పర్మినెంట్ షెడ్డులు నిర్మించినా అధికారులు ఆవైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. దీనిని బట్టి అటు స్థానిక కార్పొరేటర్‌కు, ఇటు అధికారులకు భారీగానే ముడుపులు ముట్టాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

2006లోనే నిలిచిపోయిన రిజిస్ట్రేషన్‌లు

ఒంగోలు తహసీల్దారు కార్యాలయంలో 2000 సంవత్సరానికి ముందు పనిచేసిన ఓ వీఆర్వో సర్వే నెం. 20/1లో మూడు ఎకరాలను తన స్వాధీనంలో ఉంచుకుని ప్లాట్లుగా విక్రయించినట్లు సమాచారం. డొంక భూమికి అప్పట్లో డీకేలుగా రిజిస్ట్రేషన్ చేశారు. దీంతో ఆ భూములకు విలువ పెరిగింది. తదనంతరం 2006లో ఒంగోలు తహసీల్దారుగా వచ్చిన భాస్కర్‌రెడ్డి ఆ భూముల రిజిస్ట్రేషన్‌లు చెల్లవని, ఆ సర్వే నెంబరును బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని కార్పొరేషన్ అధికారులకు తెలిపారు. దీంతో 2006 నుంచి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నిలిచిపోయింది. తాజాగా ఆక్రమణదారుడు ఆ స్థలాన్ని తాను కొనుగోలు చేశానని, తన పేరుతో రిజిస్ట్రేషన్ అయ్యిందంటూ రంగంలోకి దిగాడు. అయితే 40 గదులు మాత్రమే కొనుగోలు చేసినట్లు చెప్తున్న ఆయన డొంకభూమిని కూడా ఆక్రమించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఒకవైపు అధికారులు ఎన్నికల విధుల్లో బిజీబిజీగా ఉండగా, మరోవైపు ఆక్రమణదారుడు గుట్టుచప్పుడు కాకుండా పనులు ముగించేస్తున్నాడు. అయితే మొదటి నుంచి ఆక్రమణలను అడ్డుకుని, అధికారులకు ఫిర్యాదు చేసిన సదరు వైసీపీ కార్పొరేటర్ ఇప్పుడు మౌనం దాల్చారు. అధికారులను కూడా ఆ వైపు రాకుండా నిలిపివేయడం వెనుక భారీగా ముడుపులు ముట్టడమే కారణమన్న ప్రచారం నడుస్తోంది. ఇదే సర్వే నెంబరులో సుమారు మరో 15 ప్లాట్ల వరకు ఆక్రమణలు జరగ్గా, ఒకే ప్లాటుకు రెండు, మూడు పట్టాలు పుట్టించడంతో వారి మధ్య ఇటీవల వివాదాలు జరిగినట్లు సమాచారం.



బాబోయ్ ఎండలు

- మండుతున్న పశ్చిమప్రాంతం
- 43డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు
- గరిష్ఠంగా తిప్పాయపాలెంలో 43.51 డిగ్రీలు నమోదు

ఒంగోలు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఎండలు మండిపోతున్నాయి. వారంరోజులుగా తీవ్రత పెరుగుతోంది. ప్రత్యేకించి పశ్చిమప్రాంతంలో మరింత దారుణంగా ఉంది. జిల్లాలో అత్యధిక ప్రాంతాలలో శుక్రవారం 41 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మధ్యాహ్నం 12 నుంచి మూడు గంటల మధ్య చాలాచోట్ల 42 డిగ్రీలకుపైగా ఉన్నాయి. ఈ సమయంలో గరిష్ఠంగా తిప్పాయపాలెంలో 43.51డిగ్రీలు నమోదు కాగా వై.చెర్లోపల్లిలో 43.48, వెలిగండ్లలో 43.44, పొన్నలూరు మండలం చెర్వుకొమ్ముపాలెంలో 43.18, బొట్లగూడూరులో 43.13, పునుగోడులో 43.09, పెద్దబొమ్మలాపురంలో 43.05, అమనిగుడిపాడులో 43.04 డిగ్రీలు నమోదైంది. అలాగే పెద్దారవీడు, తర్లుపాడు, అర్థవీడు, గిద్దలూరు, కనిగిరి, పుల్లలచెరువు, కొనకనమిట్ల, దొనకొండ, కురిచేడు, పొదిలి, దర్శి చీమకుర్తి తదితర మండలాల్లో 42డిగ్రీలకుపైగా ఎండ కాచింది. కాగా ఈ ఏడాది వర్షాలు తక్కువ కావడంతో భూమి చాలాప్రాంతాల్లో వేడెక్కింది. దీంతో నమోదైన ఉష్ణోగ్రతల కన్నా ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. ఈ పరిస్థితులతో జనం బెంబేలెత్తిపోతున్నారు. చాలాచోట్ల ఇంకా పంటలు పొలాల్లోనే ఉన్నాయి. దీంతో వ్యవసాయ పనులు చేసుకునేవారు, పశుపోషకులు ఇబ్బందిపడుతున్నారు. ఇదే పరిస్థితి ఈ ఏడాది వేసవి అంతా ఉండవచ్చన్న వాతావరణశాఖ సంకేతంతో ప్రజానీకం ఆందోళన చెందుతోంది.



సమావేశంలో మాట్లాడుతున్న దామచర్ల, పక్కన మాగుంట, వేదికపై టీడీపీ కూటమి నాయకులు

అవినీతి వైసీపీని ఓడించాలి

- క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్‌చార్జులతో ఉమ్మడి నేతల సమావేశం
- టీడీపీ కూటమి గెలుపుపై దామచర్ల, మాగుంట దిశానిర్దేశం

ఒంగోలు (కార్పొరేషన్), ఏప్రిల్ 5 : అవినీతి వైసీపీని ఓడించడమే అందరి ఏకైక లక్ష్యమని టీడీపీ కూటమి అభ్యర్థులు పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని ఆస్త్రోనా హోటల్‌లో క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్‌చార్జుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా టీడీపీ కూటమి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్దన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాగుంట మాట్లాడుతూ టీడీపీ గతంలో తనను ఆదరించిందన్నారు. అదేవిధంగా ఈఎన్నికల్లో కూడా గెలిపించాలని కోరారు. అన్నివేళలా అందరికీ అండగా ఉంటానని, పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు రెండు ఓట్లు టీడీపీకే వేసేవిధంగా చూడాలని కోరారు. ఒంగోలు పార్లమెంట్ పరిధిలో 2లక్షల మెజారిటీయే లక్ష్యమన్నారు. దామచర్ల మాట్లాడుతూ బూత్‌స్థాయి నుంచి కార్యకర్తలు కష్టపడి పనిచేయాలన్నారు. వైసీపీని ఓడించడమే లక్ష్యంగా ఈ 50 రోజులు పనిచేయాలన్నారు. ఎన్డీయే కూటమి బలపరిచిన తనను, మాగుంటను గెలిపించాలని కోరారు. ఇప్పటికే ప్రజలు టీడీపీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అయితే ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిన వైసీపీ తమ పార్టీపై దుష్ప్రచారం చేస్తుందన్నారు. ఒంగోలు అసెంబ్లీ పరిధిలో 40వేల మెజారిటీ వచ్చేవిధంగా కష్టపడి పనిచేయాలని కోరారు. అంతకుముందు బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సమావేశంలో జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, టీడీపీ నాయకులు మాగుంట రాఘవరెడ్డి, మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరరావు, కామేపల్లి శ్రీనివాసరావు, పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి, బీజేపీ నాయకులు రాయపాటి అజయ్‌కుమార్, మాకినేని అమరసింహం, బొద్దులూరి ఆంజనేయులు, యోగయ్యయాదవ్, సీతారామయ్య జనసేన నాయకులు మలగా రమేష్, చనపతి రాంబాబు, రాజేష్ పాల్గొన్నారు.



మరో 84 ఆవాసాలకు ట్యాంకర్లతో నీరు

- అనుమతించిన ప్రభుత్వం
- ఇప్పటికే 58 చోట్ల సరఫరా
- 8న సాగర్ జలాలు విడుదల

ఒంగోలు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : తాగునీటి కోసం అల్లాడుతున్న ప్రజానీకానికి కాస్తంత ఊరట లభించనుంది. సమస్య తీవ్రంగా ఉన్న పశ్చిమప్రాంతంలోని 84 ఆవాసాలకు ట్యాంకర్లతో నీటి సరఫరాకు ప్రభుత్వం అనుమతిచ్చింది. అలాగే ఎండిపోతున్న చెరువులను నింపేందుకు సాగర్ డ్యాం నుంచి ఈనెల 8న నీరు విడుదల చేయనున్నారు. పశ్చిమప్రాంతంలో నీటి సరఫరాలో స్థానిక వైసీపీ నేతలు అక్రమాలకు పాల్పడటంతో గతనెల తొలివారంలో ట్యాంకర్లతో నీటి సరఫరా నిలిపివేసిన విషయం విదితదే. దీంతో ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందిపడ్డారు. ఆ పరిస్థితుల్లో సమస్య తీవ్రతను కలెక్టర్ దినేష్‌కుమార్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా గత నెల మూడో వారంలో 58 ఆవాసాలలో కేవలం తాగునీటికి రోజుకు ఒక్కొక్కరికి 15 లీటర్ల వంతున సరఫరాకు అనుమతి ఇచ్చారు. దానిపై తీవ్ర విమర్శలు రావడంతో అందులో 39చోట్ల రోజుకు 40లీటర్లు వంతున సరఫరా పెంచేలా ఉత్తర్వులు ఇచ్చారు. అయినప్పటికీ చాలా చోట్ల నీటిఎద్దడి కొనసాగుతోంది. దీంతో మరో 84 ఆవాసాలకు ట్యాంకర్లతో నీటి సరఫరా అవసరంగా మార్చి 25న కలెక్టర్ ప్రభుత్వానికి లేఖ రాశారు. అందుకు అనుమతిస్తూ గురువారం రాత్రి ఉత్తర్వులు ఇచ్చింది. అందులో మార్కాపురం మండలంలో 19, తర్లుపాడులో 13, దోర్నాలలో 9, పెద్దారవీడులో 9, కేకేమిట్లలో 16 పొదిలిలో 16, పుల్లలచెరువులో 2, ఎర్రగొండపాలెంలో మండలంలో ఒకటి ఉంది. తక్షణం ఆయా ప్రాంతాల్లో ట్యాంకర్లతో నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మర్దన్‌ఆలీ తెలిపారు.

రామతీర్థానికి ఒక టీఎంసీ ఇవ్వాలి

సాగర్ నీటి ఆధారంగా జిల్లాలో ఉన్న ఎస్ఎస్ ట్యాంకులు, చెరువులు, రామతీర్థం రిజర్వాయర్ అడుగంటిపోయాయి. ఈనేపథ్యంలో ఆ ప్రాంతాల్లోని వారి దాహార్తిని తీర్చేందుకు ఈనెల 8న సాగర్ డ్యాం నుంచి నీటిని విడుదల చేయనున్నారు. సాగర్ కుడికాలువ పరిధిలోని గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు ఐదు టీఎంసీల నీటిని విడుదల చేసేందుకు కేఆర్ఎంబీ అనుమతి ఇచ్చింది. ఈనెల 8న డ్యాం నుంచి ఆ నీటిని విడుదల చేయనుండగా జిల్లా సరిహద్దుకు 12వ తేదీకి చేరే అవకాశం ఉంది. రామతీర్థం రిజర్వాయర్‌కు కనీసం ఒక టీఎంసీ నీరు వచ్చేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

లోపలి పేజీల్లో..



నల్లమల అటవీ మార్గం నుంచి కాలినడకన శ్రీశైలం వెళ్తున్న భక్తులు

శ్రీశైలానికి పోటెత్తుతున్న కన్నడ భక్తులు

- ఈనెల 6 నుంచి 10వ తేదీ వరకు ఉగాది మహోత్సవాలు



గిద్దలూరులో టీడీపీ అభ్యర్థి అశోక్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన కాపులు

గిద్దలూరులో వైసీపీకి దెబ్బమీద దెబ్బ

- 400 కాపు కుటుంబాలు టీడీపీలో చేరిక
- కండువాలు వేసి ఆహ్వానించిన ముత్తుముల



పోతులతో భేటీ అయిన సత్య

పోతులతో సత్య భేటీ

● కొండపిలో స్వామి విజయానికి సహకరించాలని విజ్ఞప్తి

టంగుటూరు, ఏప్రిల్ 5 : కందుకూరు మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావుతో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య శుక్రవారం భేటీ అయ్యారు. స్థానిక పోతుల గృహంలో వీరిద్దరూ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. టీడీపీ కూటమి కొండపి అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి విజయాన్ని తన భుజస్కందాలపై వేసుకున్న సత్య టంగుటూరు వచ్చి పోతులను కలవడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా వారి మధ్య వివిధ అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. రానున్న ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల విజయం కోసం సహకరించాలని, నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించాలని పోతులను సత్య కోరినట్లు సమాచారం. సానుకూలంగా స్పందించిన పోతుల.. ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ స్వామి విజయం కోసం తన వంతు కృషి చేస్తానని చెప్పినట్లు తెలిసింది.

వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో 9న ఉగాది వేడుకలు

● పాల్గొననున్న సినీ గాయకులు

ఒంగోలు (కల్చరల్),ఏప్రిల్ 5:వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి 205 ఏ, రీజియన్ 4 ఆధ్వర్యంలో అనుబంధ సంస్థల సహకారంతో ఈ నెల 9వ తేదీన భారీస్థాయిలో ఉగాది వేడుకలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ ఐఈటీ అధికారి అధికారి కనమర్లపూడి హరిప్రసాద్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ప్రయివేటు అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను ఇతర క్లబ్ కార్యవర్గంతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం హరిప్రసాద్ మాట్లాడుతూ తమ క్లబ్ ఆధ్వర్యంలో తెలుగు పండుగలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా తెలుగు సంవత్సరాది అయిన ఉగాది పండుగ వేడుకలను ఒంగోలు సౌత్ బైపాస్‌లోని డీ 6 ఎక్సోటికాలో నిర్వహించటానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ గాయకులు శ్రీకృష్ణ, గీతామాధురి తదితరులచే పాట కచేరి, జబర్దస్త్ హైపర్ ఆది టీమ్ హాస్య కార్యక్రమం, భరతనాట్యం ఉంటాయన్నారు. అదేవిధంగా పాసుల జారీ కోసం నలుగురు సభ్యులతో టీంను ఏర్పాటుచేసినట్లు మువ్వల నాగరాజు అన్నారు. తెలుగు సంవత్సరాది వేడుకలలో జిల్లా వ్యాప్తంగా ఉన్న వాసవి క్లబ్స్ సభ్యులందరూ కుటుంబసభ్యులతో పాల్గొని విజయవంతం చేయాలని వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు కనమర్లపూడి వాసవి ప్రియదర్శిని అన్నారు. పాసుల జారీ వివరాల కోసం 9949912120, 9885522479 నెంబర్లలో సంప్రదించాలని వారు కోరారు. విలేకరుల సమావేశంలో నల్లమల్లి బదరీ నారాయణ, తంగుటూరి రంగస్వామి, చీదెళ్ల పవన్‌కుమార్, చలువాది కవితా రాణి, ఏల్చూరి నగేష్ గుప్తా, బియ్యపు సంపత్‌కుమార్, అమరా సత్యనారాయణ, కంకిమళ్ల శ్రీనివాస రావు, దర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



చలివేంద్రాని ప్రారంభిస్తున్న కలెక్టర్

ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 5 : ఎండల తీవ్రత వల్ల శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోవాలని కలెక్టర్ దినేష్‌కుమర్ కోరారు. అందుకోసం మంచినీరు అధికంగా తాగాలని సూచించారు. కలెక్టరేట్ యంత్రాంగం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థలు, స్థానిక సంస్థలు సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా చలివేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డీఆర్వో శ్రీలత, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు ఉన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మురళీకృష్ణ

వేసవిలో చలివేంద్రాలను ఉపయోగించుకోవాలి

ఒంగోలు (కల్చరల్),ఏప్రిల్ 5: ఎండ తీవ్రత నుంచి కాపాడుకోవటానికి వేసవికాలంలో ఏర్పాటయ్యే చలివేంద్రాలను ప్రజలు ఉపయోగించుకోవాలని ప్రముఖ పారిశ్రామిక వేత్త మండవ మురళీకృష్ణ అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక గుంటూరు రోడ్డులో తాటిపర్తి దివ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇటువంటి చలివేంద్రం ఏర్పాటుచేయటం హర్షణీయమని అన్నారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు మాట్లాడుతూ నగర పాలక సంస్థ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో వేసవిలో విరివిగా మజ్జిగ, మంచినీరు చలివేంద్రాల ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బల్లార్ పూర్ ఇండస్ట్రీస్ సీనియర్ మేనేజర్ జీవీడీ ప్రసాద్, శివం ఫౌండేషన్ అధ్యక్షుడు గొల్లపూడి శ్రీహరి, రెడ్‌క్రాస్ మహిళా నాయకురాలు కోసూరి శ్రీదేవి, చిక్కాల కిరణ్‌కుమార్, నాగేశ్వరమ్మ, చౌదరి పాల్గొన్నారు.

16 నుంచి మెయిన్‌రోడ్డులో దుకాణాలు బంద్

కొండపి, ఏప్రిల్ 5 : అసెంబ్లీ ఎన్నికల నామినేషన్‌ల ప్రక్రియ ఈనెల 18 నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో 16వ తేదీనుంచి ఈనెలాఖరు వరకు కొండపిలోని మెయిన్‌రోడ్డులోని వ్యాపార దుకాణాలను మూసివేస్తున్నట్లు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎ.కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయానికి 200 మీటర్ల దూరం వరకు దుకాణాలు ఉదయం 5 నుంచి సాయంత్రం 7 గంటల వరకు మూసివేయాలని తెలిపారు. ఇప్పటికే 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఇద్దరు, ముగ్గురుకు మించి జనం గుమికూడటం నిషేధమన్నారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

టీడీపీ అధికారంలోకి రాగానే రూ. 4వేల పింఛన్

- 27 డివిజన్‌లో దామచర్ల ఇంటింటి ప్రచారం

ఒంగోలు (కార్పొరేషన్), ఏప్రిల్ 5 : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి ఒక్కరికి రూ. 4వేలు పెన్షన్ ఇంటివద్దకే అందిస్తామని టీడీపీ కూటమి అభ్యర్థి దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. జనం కోసం జనార్దన్ కార్యక్రమం శుక్రవారం నగరంలోని 27వ డివిజన్ శ్రీగిరి వద్ద నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్ళి ప్రజలతో మాట్లాడిన ఆయన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి ఒక్కరికి రూ. 4వేలు పెన్షన్ ఇంటివద్దకే చేరుస్తామని, వలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని వెల్లడించారు. తెలుగుదేశం పార్టీపై వైసీపీ చేస్తున్న విష ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని దామచర్ల అన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నపుడు ఒంగోలు నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశానని అన్నారు. గడిచిన ఐదేళ్ళలో అన్నింటిపైనా పన్నులు పెంచి ప్రజలపై ఆర్థిక భారాలు మోపి, కంరెట్ చార్జీలు, ఆర్టీసీతో పాటు ఇసుక ధర ఇష్టారాజ్యంగా పెంచేయడంతో సామాన్య ప్రజలకు ఉపాధి దూరం చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఓర్వలేని వైసీపీ ప్రభుత్వం కావాలనే పేదలపై కక్ష కట్టి పింఛన్ నిధులు బ్యాంకుల్లో వేయకుండా ఆలస్యం చేసి. ఇబ్బందులకు గురి చేసిందన్నారు. ఇప్పటి వరకు వలంటీర్లుగా ఉన్న కొందరు వైసీపీ కార్యకర్తలుగా పనిచేశారన్నారు.

ప్రతి ఇంటి డేటా వలంటీర్లు చేతిలో పెట్టుకుని టీడీపీకి ఓటు వేస్తే పథకాలన్నీ పోతాయని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని అన్నారు. వలంటీరు వ్యవస్థ పటిష్ఠం చేసి, సంక్షేమ పథకాలను మరింత విస్తృత చేస్తామని తెలిపారు. గడిచిన ఐదేళ్ళలో అర్హత ఉండీ పథకాలు కోల్పోయిన వారికి పథకాలు అందిస్తామని, ఇప్పటికే ఉన్న పథకాలను కొనసాగిస్తామని తెలిపారు. అలాగే అర్హులైన పేదలకు 2 సెంట్లు భూమి ఇస్తామన్నారు. వైసీపీ పాలనలో నిర్లక్ష్యానికి గురైన టిడ్కో ఇళ్ల పూర్తి చేసి అందజేస్తామని దామచర్ల తెలిపారు. కార్యక్రమంలో జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్, పార్టీ నాయకులు కొఠారి నాగేశ్వరరావు, మంత్రి శ్రీనివాసరావు, బండారు మదన్, పాలూరి వెంకటేశ్వర రెడ్డి, స్థానిక డివిజన్ నాయకులు పప్పు శ్రీనివాస రావు, తూము సుబ్బారావు, రాజేష్, వాకాటి వెంకటేష్, గండికోట శివ, లక్ష్మణ్, ధనిశెట్టి రాము, నక్కా ప్రసాద్, న్యాయవాది శ్రీకాంత్ పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని పార్టీ శ్రేణులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



27వ డివిజన్ ప్రచారంలో దామచర్లకు దిష్టితీస్తున్న మహిళలు



ముస్లింల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న దామచర్ల, మాగుంట, గొట్టిపాటి, జనసేన నేత రియాజ్

ముస్లింల సంక్షేమానికి టీడీపీ పెద్దపీట

ఆత్మీయసమావేశంలో దామచర్ల, మాగుంట, గొట్టిపాటి

ఒంగోలు (కార్పొరేషన్), ఏప్రిల్ 5 : ముస్లింల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, వారికి అభివృద్ధికి కోసం మరింత పెద్దపీట వేస్తామని టీడీపీ కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్దన్, ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. రంజాన్ మాసం చివరి శుక్రవారం పురస్కరించుకుని స్థానిక 4వ డివిజన్‌లోని మక్కా మసీద్ వద్ద ముస్లింల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దామచర్ల, మాగుంటలు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు ఎంతో ప్రతిష్ఠాత్మకం అన్నారు. మొదటి నుంచి ముస్లింల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిన తెలుగుదేశం పార్టీకి అందరు అండగా ఉండాలని అన్నారు. అదేవిధంగా షాదీఖానా నిర్మాణం, కబరస్తాన్‌లు, మసీదులు, ఈద్గాల అభివద్ధి తెలుగుదేశం పార్టీలోనే జరిగాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్, మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర మాజి డైరెక్టర్ షేక్ కపిల్ బాషా, జిల్లా నాయకులు పఠాన్ హనీఫ్‌ఖాన్, కరిముల్లా, షేక్ కరిముల్లా, అల్లాభక్షు, మహ్మద్‌ఖాన్, షేక్ అన్వర్, పఠాన్ నాయబ్ రసూల్, షేక్ మౌలాలి, షేక్ మస్తాన్ బాబా, షేక్ కాలేషా, షేక్ ముల్లా, షేక్ సిలార్, పలువురు ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

బీఎన్ విజయమే లక్ష్యంగా పనిచేయాలి

నాగులుప్పలపాడు, ఏప్రిల్ 5: జనసైనికులు బీఎన్ విజయ్‌కుమార్ విజయమే లక్ష్యంగా పనిచేయాలని జనసేన మండల పార్టీ ఉపాధ్యక్షులు కొంజేటి ధనుష్ సూచించారు. నాగులుప్పలపాడులోని జనసేన పార్టీ కార్యాలయంలో నిడమానూరు, పోతవరం, కండ్లగుంట, కొత్తకోట, హనుమాపురం గ్రామాల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ల పరిధిలోని నాయకులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బీఎన్ విజయ్‌కుమార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించేలా జనసైనికులు పనిచేయాలన్నారు. గ్రామ స్థాయి నుంచి జనసేన నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. విజయ్‌కుమార్ గెలుపు కోసం అనుసరించాల్సిన విధానాలను సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో సాయి, శివ, అయ్యప్ప, మోజేష్, సాయి చరణ్, గుంటుపల్లి శివ, షేక్ అల్లాబాషా, తదితరులు పాల్గొన్నారు.



సమావేశం లో మాట్లాడుతున్న ధనుష్

పోల్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన పొందాలి

పీవోలు, ఏపీవోల సమావేశంలో కలెక్టర్

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 5 : పోల్ మేనేజ్‌మెంట్, ఈవీఎం మేనేజ్‌మెంట్‌పై ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ దినేష్‌కుమార్ అన్నారు. స్థానిక కేంద్రియ విద్యాలయంలో శుక్రవారం పీవోలు, ఏపీవోలకు నిర్వహించిన శిక్షణ తరగతుల్లో కలెక్టర్ మాట్లాడారు. 423 మందిని పది గ్రూపులుగా చేసి వేర్వేరుగా తరగతులలో మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీవోలు, ఏపీవోలకు రెండు విడతలలో శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. మొదటి విడతలో భాగంగా ఈనెల 5నుంచి 7వ తేదీ వరకు, రెండో విడత ఈనెల 12నుంచి 15వతేదీ వరకు శిక్షణ ఇస్తామన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఎవరిని అనుమతించాలి, ఈవీఎంను ఏ విధంగా అనుసంధానం చేయాలి, ఈవీఎంలలో ఏదైనా సాంకేతిక సమస్య ఎదురైతే వాటిని మార్చడానికి అనుసరించాల్సిన విధానం, మాక్‌పోల్ నిర్వహణ, ఎన్నికలు ముగిశాక ఏఏ వివరాలు నమోదు చేసుకోవాలి, పీవోడైరీ, అనుబంధ పత్రాలను పూర్తి చేయడం తదితర అంశాలపై శిక్షణ ఇస్తామని తెలిపారు . ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్ బుక్‌లో కూడా ఈ వివరాలు ఉన్నాయన్నారు. పీవోలు, ఏపీవోలు తమ హ్యాండ్ బుక్‌ను క్షుణ్ణంగా చదివి ఆయా అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఎన్నికలకుముందు రోజు పోలింగ్ కేంద్రానికి చేరినప్పుడే ఆప్రాంగణంతో పాటు కమ్యూనికేషన్ వ్యవస్థ, మొబైల్ నెట్‌వర్క్‌ను పరిశీలించుకోవాలన్నారు. పోలింగ్ ముగిశాక ఎన్నికలకు సంబంధించిన మెటీరియల్‌ను సంబంధిత రిసెప్షన్ కేంద్రానికి అప్పగించేంత వరకు సహాయకారులుగా ఏపీవోలు కూడా తమతో ఉండేలా చూడాలని పీవోలు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ ఈదిశగా ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఓపీవోలకు కూడా మండల స్థాయిలో ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. ఎన్నికలు ముగిశాక ఈవీఎంలు ఒంగోలుకు కాకుండా ఎన్నికలు ముగిసిన గంటలోపే చేరేలా మైపాలెం, గిద్దలూరు, కనిగిరి, దర్శి నియోజకవర్గాలకు మధ్యంతర రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గ ఆర్వో జీవీ సుబ్బారెడ్డి, పోస్టల్ బ్యాలెట్ల నోడల్ అధికారి,మాస్టర్ ట్రైనర్ విశ్వేశ్వరరావు, ఒంగోలు మునిసిపల్ కమిషనర్ జశ్వంతరావు, ఒంగోలు తహసీల్దార్ సుజన్‌కుమార్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

ఒంగోలు నగరం, ఏప్రిల్ 5: భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 117వ జయంతిని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఆశయాలను నెరవేర్చే దిశగా యువత అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. స్థానిక నెల్లూరు బస్టాండ్ సెంటర్, హోటల్ కోలాస్ వద్ద ఉన్న వద్ద ఉన్న బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు శుక్రవారం ఉదయం కలెక్టర్ దినేష్‌కుమార్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మానాయక్, జిల్లా గి రిజన సంక్షేమశాఖాధికారి జగన్నాథరావు, వెనకబడిన తరగతుల సంక్షేమశాఖాధికారి అంజల, డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ కె.సుశీల, మెప్మా పీడీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ, దళిత సంఘాల నాయకులు నీలం నాగేంద్రరావు, డీహెచ్‌పీఎస్ నాయకులు కరవది సుబ్బారావు, కేవీపీఎస్ నాయకులు రఘురామ్, బిళ్ళా చెన్నయ్య, దారా అంజయ్య, ఆనంద్‌మాదిగ, కోటి మాదిగ పాల్గొన్నారు.

ఒంగోలు(కలెక్టరేట్): కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టరేట్ వద్ద ఉన్న జగ్జీవన్‌రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు అట్లూరి రాఘవులు, కరవది సుబ్బారావు, బి. రఘురాం, మోజేష్ తదితరులు ఉన్నారు.

ఒంగోలు మండలం ఉలిచి మాదిగపల్లెలోని తుఫాన్ సెంటర్‌లో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుబ్బారావు పాల్గొని మాట్లాడారు.



జగ్జీవన్‌రామ్‌కు పూలమాలవేసి నివాళి అర్పిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, దళిత సంఘాల నేతలు



నివాళి అర్పిస్తున్న ఎస్పీ సుమిత్ సునీల్

ఎస్పీ ఘన నివాళి

ఒంగోలు(క్రైం) : సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని పోరాటం చేసిన నిత్యకృషీవలుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని ఎస్పీ జి.సుమిత్ సునీల్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పోలీసు కార్యాలయంలో జరిగిన జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం సామాజిక న్యాయం అనే అంశాన్ని రాజ్యాంగంలో పొందు పరచడానికి జగ్జీవన్‌రామ్ కృషి చేశారని కొనియాడారు. తొలుత జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఎస్పీ నివాళి అర్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు కె.నాగేశ్వరరావు , ఎస్వీ శ్రీధర్‌రావు, అశోక్‌బాబు, డీఎస్పీలు రామరాజు, అశోక్‌వర్ధన్, చంద్రశేఖర్, సీఐలు,ఎస్సైలు పాల్గొన్నారు.

సంతనూతలపాడులో..

సంతనూతలపాడు : సంతనూతలపాడులోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఉపప్రధాని బాబూజగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉమ్మడి టీడీపీ అభ్యర్థి బీఎన్‌విజయ్‌కుమార్ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, నాయకులు తన్నీరు శ్రీను, ఆర్.అంకారావు, రామారావు, శంకర్, రంగనాయకమ్మ, నరసింహారావు, కోటేశ్వరరావు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎన్‌పాడులో నివాళి అర్పిస్తున్న విజయ్‌కుమార్

నాగులుప్పలపాడులో..

నాగులుప్పలపాడు : ఉప్పుగుండూరు గ్రామంలోని స్టేషన్ రోడ్‌లోని అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల వద్ద స్థానిక జగ్జీవన్‌రామ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్ఐ కొలకలూరి గాంధీ, స్కూల్ కరస్పాండెంట్ శిఖా సంధ్యా సుందర్ పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు ఆయా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొలకలూరి సురేష్, కొలకలూరి విజయ్, బత్తిన వంశి, తమ్మలూరి చిట్టిబాబు, కోటేశ్వరరావు, ప్రవిణ్ పాల్గొన్నారు.

చీమకుర్తిలో

చీమకుర్తి : టీడీపీ ఆధ్వర్యంలో చీమకుర్తి పట్టణంలోని జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసిన నాయకులు ఘననివాళులు అర్పించారు. నాయకులు కందిమళ్ల గంగాధరరావు,అవనిగడ్డ శేషయ్య, ఉన్నం సుబ్బారావు, వైపీ వీర య్య, ఇతర సంఘాల నేతలు పాల్గొని జగజ్జీవన్‌రాంకు నివాళులు అర్పించారు.

అవీ..ఇవీ..

కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ



ఒంగోలు(క్రైం),ఏప్రిల్ 5: కలెక్టర్ దినేష్‌కుమార్‌ను ఎస్పీగా బాధ్యతలు తీసుకున్న జి.సుమిత్ సునీల్ శుక్రవారం స్థానిక ప్రకాశం భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా ఎస్పీకి కలెక్టర్ శుభాకాంక్షలు అందజేసారు. ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాంతియుతంగా ఎన్నికలు జరిగేందుకు సమష్టి కృషి అవసరమని తెలిపారు. ఎన్నికలు సజావంగా జరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. జిల్లాలోని పలువురు పోలీసు అధికారులు ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన జి.సుమిత్ సునీల్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

వైభవంగా అచలానంద స్వామి ఆరాధన

ఒంగోలు (కల్చరల్),ఏప్రిల్ 5: స్థానిక మంగమూరు రోడ్డు అచలానంద ఆశ్రమంలో శుక్రవారం అచలానంద స్వామి ఆరాధన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆశ్రమ నిర్వాహకులు స్వామి పరిపూర్ణ సిద్ధానంద ఆధ్వర్యంలో అచలానంద స్వామి పాదుకలకు ముందుగా పంచామృతాభిషేకం, ప్రత్యేక అష్టోత్తర శతనామ పూజలు జరిగాయి. అనంతరం భక్తులు పారాయణ, పరిపూర్ణ సిద్ధానంద సత్సంగం మొదలైన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నప్రసాద వితరణ లో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఇక శుక్రవారం సాయంత్రం జరిగిన కోలాట ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది.



పూజను నిర్వహిస్తున్న పరిపూర్ణ సిద్ధానంద స్వామి

నూతన కార్యవర్గం ఎన్నిక



ఫార్మసి ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గసభ్యులు

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 5 : ఫార్మసి ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ఎన్‌జీవో భవన్‌లో శుక్రవారం జరిగిన నూతన కార్యవర్గ ఎన్నికకు ఎన్నికల పరిశీలకులుగా వి. విజయలక్ష్మి, మహీధర్‌లు వ్యవహరించారు. అనంతనం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జే రవికుమార్, కార్యదర్శిగా కే రత్నాకర్‌బాబు, కోశాధికారిగా కే వెంకట్రావులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేసింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎం. శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్రమాజీ అధ్యక్షుడు ఎం. రత్నకుమార్‌లు పాల్గొన్నారు.

సీఎంకు జరిమానా విధించాలి

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 5 : పర్యావరణాన్ని దెబ్బతీసే విధంగా చెట్లు నరికినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి జరిమానా విధించాలని హేతువాద సంఘం అధ్యక్షుడు నార్నె వెంకట సుబ్బయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పర్యావరణాన్ని హరిస్తూ చెట్లు నరుకుతుంటే పర్యావరణ పరిరక్షణ సంస్థ ఏమి చేస్తుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో చెట్లు నరికివేస్తున్న ముఖ్యమంత్రికి ఎంత జరిమానా వేయాలో లెక్కకట్టి విధించాలని ఆయన డిమాండ్ చేశారు.

రిలీఫ్, ఉద్యోగాలు ఇవ్వాలి

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 5 :ఎస్సీఎస్టీ అత్యాచార, హత్యకేసుల్లో రిలీఫ్‌తో పాటు ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలని దళిత సంఘాల నాయకులు కోరారు. శుక్రవారం స్థానిక జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద కలెక్టర్ దినేష్‌కుమార్‌ను కలిసి ఈమేరకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు నీలం నాగేంద్రరావు, బ్రహ్మ య్య మాదిగ, దారా అంజయ్య, జంద్రాజుపల్లి ఆంజనేయులు, బిళ్ళా చెన్నయ్య తదితరులు ఉన్నారు.

జాతీయ కవి సమ్మేళనంలో ఒంగోలు కవులు

ఒంగోలు (కల్చరల్),ఏప్రిల్ 5: కేంద్ర ప్రభుత్వ ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం భారతీయ భాషా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ ఉగాది కవి సమ్మేళనంలో ఒంగోలుకు చెందిన పలువురు కవులు పాల్గొని వారి కవితలతో అలరించారు. శుక్రవారం ఉదయం నెల్లూరు జిల్లా వెంకటాచలంలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన క్రోధి నామ సంవత్సర కవిసమ్మేళనంలో ఒంగోలు నగరానికి చెందిన ఎర్రన సాహిత్య పరిషత్ అధ్యక్షుడు ఫైనంపాటి సాయికుమార్, రాము శర్మ, నెమ్మాని సీతారామమూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారిని సంస్థ సంచాలకులు శైలేంద్ర మోహన్, నెల్లూరు అధ్యయన కేంద్ర సంచాలకులు మాడభూషి సంపత్ కుమార్ తదితరులు ఘనంగా సత్కరించారు.



కవులను సన్మానిస్తున్న నిర్వాహకులు

బీఎన్‌కు ఎమ్మార్పీఎస్ అనుబంధసంఘాల మద్దతు

సంతనూతలపాడు, ఏప్రిల్ 5: ఎన్డీఏ కూటమిలో భాగంగా టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బీఎన్ విజయ్‌కుమార్‌కు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధసంఘాల మద్దతు తెలియజేస్తున్నట్లు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు తొరటి ఆనంద్ మాదిగ అన్నారు. ఒంగోలులోని బీఎన్ కార్యాలయంలో విజయ్‌కుమార్ సమక్షంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో జరగనున్న ఎన్నికల సందర్భంగా మాదిగల గెలుపు - టీడీపీ గెలుపు అనే నినాదంతో ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు గ్రామగ్రామాల ప్రచారంలో పాల్గొని బీఎన్ గెలుపునకు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్‌మాదిగ, పి.బాబూరావు మాదిగ, టి.వెంకటేశ్వర్లు, ఎమ్.చిట్టిమాదిగ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు



ఈవీఎంలను పరిశీలిస్తున్న ఎన్నికల అధికారులు

ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

చీమకుర్తి, ఏప్రిల్ 5 : రాబోయే సాధారణ ఎన్నికలను పోలింగ్ సిబ్బంది అప్రమత్తంగా,పకడ్బందీగా నిర్వహించాలని జాయింట్ కలెకర్, ఎస్ఎన్ పాడు రిటర్నింగ్ అధికారి ఆర్ .గోపాలకృష్ణ కోరారు. నియోజకవర్గ పరిధిలోని ఎన్నికల డ్యూటీ పడిన పీవో,ఏపీవోలకు చీమకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం శిక్షణ నిర్వహించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తప్పకుండా పాటించాలని కోరారు. ఆవరణలో అర్హత కల్గిన ప్రతి ఓటరు ఓటు హక్కు వినియోగించుకొనే విధంగా ఏర్పాటు చేసిన శిబిరం వద్ద జేసీ గోపాలకృష్ణ సెల్ఫీ దిగి ప్రేరణ కల్గించారు. అదే చోట శిక్షణార్థులు కూడా ఉత్సాహంగా సెల్ఫీ దిగారు.



తెల్లబాడు ప్రచారంలో సూపర్‌సిక్స్ కరపత్రాలు అందజేస్తున్న బీఎన్ విజయ్‌కుమార్

నవ్యాంధ్రకు దశ,దిశ చూపే నాయకుడు చంద్రబాబు

మరికొద్దిరోజుల్లో ప్రజల ఆశలు నెరవేరే ప్రభుత్వం వస్తుంది

సంతనూతలపాడు(మద్దిపాడు), ఏప్రిల్ 5: నవ్యాంధ్రకు దశ, దిశ చూపే నాయకుడు టీడీపీ అధినేత చంద్రబాబు అని నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బీఎన్ విజయ్‌కుమార్ అన్నారు. మద్దిపాడు మండలంలోని తెల్లబాడు గ్రామంలో శుక్రవారం జరిగిన బాబూషూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ప్రచారంలో పాల్గొని ప్రజలకు సూపర్‌సిక్స్ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి అంటే టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తోందని, వైసీపీ మాత్రం మాటలతో అభివృద్ధి మంత్రం జపిస్తోందని ఆయన అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటేనే రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ ఇతర కులాలకు సమన్యాయంగా సంక్షేమపథకాలు ఉంటాయని తెలిపారు. రాష్ట్ర ప్రజల్లో ఉన్న ఆశలు మరికొద్దిరోజుల్లో చిగురించనున్నాయని, వైసీపీకి ప్రజలు శాశ్వతంగా సమాధి కట్టనున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో వైసీపీ పాలనలో దౌర్జన్యాలు, దాడులు, ఆక్రమణలు, దోచుకోవడాలు ఇవి మాత్రమే ప్రజల కళ్లకు కనిపించాయని, వైసీపీ నాయకులను రాష్ట్రంలో నమ్మే పరిస్థితులు లేవన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మండవజయంత్‌బాబు, రాష్ట్రపార్టీ సెక్రటరి అడకాస్వాములు, రామాంజి, కొండపల్లిపవన్, దేవబత్తినప్రసాద్, బాలక్రిష్ణ, నాగార్జున, రవీంద్ర, అజయ్ పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 5 : ఎండల తీవ్రత వల్ల శరీరం డిహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోవాలని కలెక్టర్ దినేష్‌కుమర్ కోరారు. అందుకోసం మంచి నీరు అధికంగా తాగాలని సూచించారు. కలెక్టరేట్ యంత్రాంగం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థలు, స్థానిక సంస్థలు సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా చలివేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డీఆర్వో శ్రీలత, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు ఉన్నారు.

25 ఎకరాలలో జామాయిల్ తోటలు దగ్ధం

అద్దంకి, ఏప్రిల్ 5: జామాయిల్ తోటలకు నిప్పంటుకొని సుమారు రూ.30 లక్షల నష్టం వాటిల్లింది. స్థానికుల కథనం మేరకు.. మండలంలోని ఉప్పలపాడులో శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో జామాయిల్ తోటలకు నిప్పు అంటుకుంది. సాయంత్రం 4 గంటల సమయంలో గ్రామస్థులు మంటలను గమనించి వెళ్ళి సుమారు 2 గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తేచ్చేసరికి సాయం త్రం 6 గంటలు అయింది. దివికోలు రాధాకృష్ణమూర్తితో పాటు మరో పది మందికి చెందిన 25 ఎకరాలలో జామాయిల్‌తో పాటు నీటి పైప్‌లైన్ సామగ్రి దగ్ధమయ్యాయి. మంటలు ఎలా అంటుకున్నాయన్న విషయమై స్పష్టత లేదు. సుమారు రూ.30 లక్షల ఆస్తి నష్టం వాటిల్లటంతో రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు.

టీడీపీ హయాంలోనే ముస్లింల అభ్యున్నతి

ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే స్వామి

పొత్తు వలన ఎలాంటి నష్టం ఉండదు

సింగరాయకొండలో ముస్లింలకు ఇఫ్తార్ విందు

పాల్గొన్న సత్య, రియాజ్

సింగరాయకొండ, ఏప్రిల్ 5 : రాష్ట్రంలో ముస్లింల అభ్యున్నతికి కృషి చేసిన పార్టీ టీడీపీనేనని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. టీడీపీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ఇఫ్తార్ విందులో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాగుంట మాట్లాడుతూ తమ కుటుంబానికి సింగరాయకొండతో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా అండగా ఉంటూ వచ్చామన్నారు.. స్థానికంగా ఫ్యాక్టరీని నెలకొల్పి ఈప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. చంద్రబాబు ఆదేశాల మేరకు కూటమి తరపున ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న తనను, కొండపి నుంచి ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న స్వామిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ ముస్లింలను దగా చేసిన మోసకారి జగన్‌రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ ప్రభుత్వంలో పేద ముస్లిం యవతుల వివాహ ఖర్చులకు దుల్హాన్ పథకం కింద రూ.50 వేలు ఇచ్చామని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక మూడున్నరేళ్ల ఆపథకాన్ని నిలిపివేసి తరువాత కొర్రీలు పెట్టి నిర్వీర్యం చేసిందని ధ్వజమెత్తారు. పేద ముస్లింలకు ఇచ్చిన రంజాన్ తోఫాను రద్దుచేసి వారి నోట్లో మన్ను కొట్టిందని ధ్వజమెత్తారు. గత టీడీపీ ప్రభుత్వంలో హజ్‌యాత్రకు వెళ్లడానికి ఆర్థిక సహాయం అందజేశామని గుర్తు చేశారు. అలాగే రాష్ట్రంలో హజ్ భవనాలను చంద్రబాబు నిర్మించారని తెలిపారు. టీడీపీ ప్రభుత్వంలో స్థానిక షాదీఖానా పైఅంతస్తు నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు చేయిస్తే వైసీపీ ప్రభుత్వంలో ఆ పనులను బుట్టదాఖలు చేశారన్నారు. రూ.10లక్షలతో పాకల రోడ్డులో ముస్లిం శ్మశానవాటికను అభివృద్ధి చేశామని తెలిపారు. ఈద్గామిట్టలో దాదాపు రూ.3 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం, రూ.25 లక్షలతో తాగునీటి పైపులైన్‌ను, రూ.20 లక్షలతో ఈద్గా చుట్టూ ప్రహరీని నిర్మించామన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు పెట్టుకున్నాయని తెలిపారు. బీజేపీతో పొత్తు వలన ముస్లింలకు నష్టం జరుగుతుందని వైసీపీ అసత్య ప్రచారం చేస్తున్నదని, 2014-19లో బీజేపీతో పొత్తులో ఉన్నప్పుడే ముస్లింల అభివృద్ధి, సంక్షేమానికి టీడీపీ కృషిచేసిందన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య మాట్లాడుతూ రాజకీయాల్లో దామచర్ల, మాగుంట కుటుంబాలది ప్రత్యేక స్థానమన్నారు. ఎమ్మెల్యేగా స్వామిని, ఎంపీగా మాగుంటను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ మాట్లాడుతూ నా ముస్లింలంటూ జగన్‌రెడ్డి అధఃపాతాళానికి తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ముస్లింలపై ఎన్నడూ లేనివిధంగా దాడులు, దౌర్జన్యాలు జరిగాయన్నారు. జగన్ చేసిన మోసాలకు గుర్తుపెట్టుకొని రాబోయే ఎన్నికల్లో వైసీపీకి తగిన బుద్ధిచెప్పాలని పిలుపిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, ఆపార్టీ నాయకులు షేక్ సంధానీ బాషా, చీమకుర్తి కృష్ణ, బెల్లం సత్యం, సన్నెబోయిన శ్రీనివాసులు, అజీం, యస్దాని, అబ్దుల్ సుభాన్, సనావుల్లా, గౌస్, మాబాషా, షాజీద్, జనసేన నాయకులు కనపర్తి మనోజ్‌కుమార్, రాజేష్ పాల్గొన్నారు.



ముస్లింల సమావేశంలో పాల్గొన్న మాగుంట, స్వామి, సత్య, రియాజ్

ఇఫ్తార్ విందుకు భారీగా తరలివెళ్లిన ముస్లింలు

కొండపి: టీడీపీ ఆధ్వర్యంలో సింగరాయకొండలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ఇఫ్తార్ విందుకు కొండపి నుంచి భారీగా ముస్లింలు తరలివెళ్లారు. తెలుగు యువత మండల అధ్యక్షుడు షేక్ ఖాజాషా ఆధ్వర్యంలో వారంతా వెళ్లి విందులో పాల్గొన్నారు.

ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి

నివాళులర్పించిన టీడీపీ కూటమి నేతలు

టంగుటూరు, ఏప్రిల్ 5 : మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతిని టంగుటూరులో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు తొలుత స్థానిక అరుంధతీనగర్ వద్ద ఉన్న జగ్జీవన్‌రామ్, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారంతా బస్టాండ్ కూడలికి చేరుకున్నారు. అక్కడున్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు కామని విజయకుమార్, బీజేపీ మండల అధ్యక్షుడు బెల్లం కోటేశ్వరరావు, ఆ పార్టీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి బాలకోటయ్య, టీడీపీ సీనియర్ నాయకుడు బెజవాడ వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బ్రహ్మానందం, మండల కార్యదర్శి రవీంద్ర, తెలుగుయువత మండల అధ్యక్షుడు అబ్బూరి అభిషేక్, పట్టణ అధ్యక్షుడు కామని నాగశ్రీను, కసుకుర్తి భాస్కర్, జక్కుల శ్రీను, మద్దిరాల వెంకట్రావు, పెరికల దయానందం, దాసరి సుబ్బారావు, జనసేన నాయకులు పాల్గొన్నారు.



టంగుటూరు అరుంధతీనగర్‌లోఉన్న జగజ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ కూటమి నాయకులు

నవభారత నిర్మాణ సారథి జగ్జీవన్‌రామ్

నవభారత నిర్మాణ సారథి డాక్టర్ బాబూజగ్జీవన్‌రామ్ అని రాష్ట్ర పురపాలక శాఖామంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. హరిత విప్లవానికి పితామహుడని కొనియాడారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో నిర్వహించిన జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

పొన్నలూరులో..

పొన్నలూరు (కొండపి) : బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని పొన్నలూరులోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి టీడీపీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండవ ప్రసాద్, టీడీపీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు చుండి సింగయ్య, కార్యదర్శి ఎండ్లూరి ఆదాము, గంధం నరసయ్య, చుండి రాజేష్, జడ పరిశుద్ధరావు తదితరులు పాల్గొన్నారు.



పీవోలు, ఏపీవోల శిక్షణను పర్యవేక్షిస్తున్న ఆర్‌వో కుమార్, ప్రత్యేక అధికారి ఝాన్సీ తదితరులు

ఈవీఎంల నిర్వహణపై శిక్షణ

కొండపి, ఏప్రిల్ 5 : ఈవీఎంల నిర్వహణపై కొండపిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పీవోలు, ఏపీవోలకు శిక్షణ ఇచ్చారు. స్పెషల్ కలెక్టర్, ప్రత్యేకాధికారి ఝాన్సీరాణి, ఆర్వో ఎ.కుమార్, ఈఆర్వో బి.కిరణ్‌కుమార్, నియోజకవర్గంలోని ఆరు మండలాల తహసీల్దార్లు, 29 మంది సెక్టార్ అధికారులు పర్యవేక్షించారు. పీవోలకు హ్యాండ్‌బుక్, ఇతర పత్రాలను అందించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈవీఎంల నిర్వహణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా ట్రైనింగ్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి సామా సుబ్బారావు, ఒంగోలు డిప్యూటీ డీఈవో అనితా రోజ్‌రాణి, ఎంఈవో పచ్చవ రామారావు తదితరులు పాల్గొన్నారు.

రూ.1.20 లక్షల నగదు స్వాధీనం

చినగంజాం, ఏప్రిల్ 5: చినగంజాం, ఉప్పుగుండూరు గ్రామాల మధ్య టోల్‌ప్లాజా సమీపంలో ఏర్పాటుచేసిన చెక్‌పోస్టు వద్ద పోలీసులు నిర్వహించిన వాహనాల తనిఖీల్లో శుక్రవారం రూ.1.20 లక్షల నగదు పట్టుబడింది. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద చీరాల రూరల్ సీఐ ఎన్.సత్యనారాయణ, చినగంజాం ఎస్ఐ ఎం.శ్రీనివాసరావు, పోలీసు సిబ్బంది వాహనాలు తనిఖీ చేశారు. ఈక్రమంలో ఒంగోలు వైపు నుంచి చీరాల వైపునకు వెళ్తున్న హోండా కారులోని డ్యాష్ బోర్డులో నగదు ఉన్నట్లు గుర్తించారు. ఒంగోలులోని మంగమూరు రోడ్డుకు చెందిన గౌరాబత్తిన కరుణాకర్‌రావు, అతని భార్య కారులో వేటపాలెం మండలం రామన్నపేట గ్రామానికి వెళ్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కరుణాకరరావు ఒంగోలు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో ఉద్యోగం చేస్తున్నారని, ప్రస్తుతం సెలవులో ఉన్నట్లు తెలిపారు. రామన్నపేట గ్రామంలోని తన అత్తయ్య ఉమ్మిటి వెంకటరత్నం ఇంటి నిర్మాణం జరుగుతుందని, ఇంటి పనులు చేస్తున్న కూలీలకు డబ్బులు ఇచ్చే నిమిత్తం రూ.లక్షా 20 వేలు నగదు తీసుకొని వెళ్తున్నట్లు తెలిపారు. పట్టుపడిన నగదుకు సంబంధించి ఎటువంటి రసీదులు లేనందున, తదపరి చర్యలు నిమిత్తం రూ.1.20 లక్షల నగదుని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. సీజ్ చేసిన నగదుని జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీశైలానికి పోటెత్తుతున్న కన్నడ భక్తులు

నేటి నుంచి 10 వరకు ఉగాది మహోత్సవాలు

పెద్ద దోర్నాల, ఏప్రిల్ 5: దక్షిణాది పుణ్యక్షేత్రాల్లో ప్రముఖమైన శ్రీశైలంలో శ్రీభ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి ఉగాది మహోత్సవాలు ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో కన్నడ భక్తులు అమ్మవారి దర్శనానికి పెద్దసంఖ్యల్లో శ్రీశైలం తరలివెళ్తున్నారు. శ్రీ భ్రమరాంబికాదేవి తమ ఇంటి ఆడపడుచుగా భావిస్తూ చీరసారెలు సమర్పించేందుకు వేలాదిగా తరలివస్తున్నారు. మహాశివరాత్రి నాడు గౌరీశంకరులకు కల్యాణ వేడుకలు జరిగాయని, తమ ఆడబిడ్డ పార్వతీదేవీకి చీరసారెలు అందిస్తే సకల సౌఖ్యాలు కలుగుతాయని వారి విశ్వాసం. ఈ నేపథ్యంలో అధికశాతం మంది భక్తులు నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం వెంకటాపురం నుంచి నల్లమల అటవీప్రాంతం ద్వారా 36 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి తమ మొక్కులు తీర్చుకుంటారు. అసలే ఎండలు మండుతున్నాయి. కాలికి చెప్పులు లేకుండా రాత్రి పగలు తేడా లేకుండా 'ఓం నమఃశివాయ' అంటూ శ్రీశైలం చేరుకుంటున్నారు. మరికొందరు భక్తులు దోర్నాల మీదుగా శ్రీశైలం వెళ్తున్న క్రమంలో రద్దీ ఏర్పడింది.

24 గంటలు అనుమతులు

వన్యప్రాణుల స్వేచ్ఛాయుత జీవనానికి విఘాతం కలుగకుండా రాత్రి 9గంటల సమయం దాటితే శ్రీశైలానికి అనుమతులు నిషిద్ధం. ఉగాది ఉత్సవాలను పురస్కరించుకుని నల్లమల అటవీ ప్రాంతంలో కొలువైన శ్రీ భ్రమరాంబికామల్లికార్జున స్వామి వార్ల దర్శనార్థం అటవీ శాఖాధికారులు ఈ నెల 6వ తేదీ నుంచి 10వతేదీ వరకు 24గంటలు వాహనాల రాకపోకలకు అనుమతులిచ్చినట్లు ఎఫ్ఆర్‌వో విశ్వేశ్వరరావు తెలిపారు. యాత్రికులు ప్రయాణించే సమయంలో అడవికి ముప్పు వాటిల్లే ప్లాస్టిక్ వంటి వ్యర్థాలు, బీడి, సిగరెట్టు వంటివి తాగి పడేయరాదని ఆయన కోరారు.

వైసీపీ పాలనలో బీసీలకు రక్షణ కరువు

- టీడీపీ అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే వృద్ధులకు పింఛన్ రూ.నాలుగు వేలు అందిస్తాం
- ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

బల్లికురవ, ఏప్రిల్ 5: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తెలుగు దేశం పార్టీ పుట్టిందని, వారిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లిన ఘనత చంద్రబాబుది అని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని కొణిదెన గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ వైసీపీ పాలనలో బీసీలు, ఎస్సీలు, మైనారిటీలపై దాడులు పెరిగాయన్నారు. వారికి రక్షణ లేకుండా పోయిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పేదలు, పెత్తందారులు అంటూ గొప్పలు చెప్పటం తప్ప, పేదల గురించి పట్టించుకోవటం లేదన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బీసీని చేసిన విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. వైసీపీ పేదలకు పది రూపాయలు పంచుతూ వంద రూపాయలు గుంజుతుందన్నారు. ఆ పార్టీకి ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. లేకుంటే రాబోయే రోజుల్లో ప్రజల రక్తాన్ని కూడా వారు అమ్ము కొంటారన్నారు.

ఎంతో అనుభవశాలి, సంపద సృష్టించే సత్తా ఉన్న చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకొంటే రాజధాని నిర్మాణం పూర్తి చేయటంతో పాటు పోలవరంను కూడా పూర్తిచేసి రైతులకు ఏడాది మొత్త నీటిని అందిస్తామని రవికుమార్ పేర్కొన్నారు. అధికారం చేపట్టిన మొదటి నెలలోనే వృద్ధులకు నెలకి నాలుగు వేల వంతున పింఛన్ అందిస్తామన్నారు గతంలో రంజాన్ పండుగ వచ్చిందంటే ముస్లింలకు రంజాన్ తోఫా అందించి మసీదుల మరమ్మతులకు నిధులు ఇచ్చామన్నారు. గత అయిదేళ్ల నుంచి ముస్లింల గురించి వైసీపీ పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. తిరిగి పార్టీ అధికారంలోకి రాగానే గతంలో అందించిన సంక్షేమ పథకాలను మరలా అన్నివర్గాల ప్రజలకు అందిస్తామని చెప్పారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలో గతం లో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయానికి ప్రజలందరూ కృషి చేయాలని ఇంటింటికి తిరిగి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల నేతలు కొండేటి ఇజ్రాయల్, మలినేని గోవింద రావు, గొట్టిపాటి శంకర్, చెరుకూరి అంజనేయులు, గుంజి సుబ్బారావు, ఆర్వపల్లి అంజనేయులు, తస్నీరు ఏడకొండలు, కోటేశ్వరరావు, యిన్నమూరి ఉమామహేశ్వరరావు, దద్దాల అంజయ్య పాల్గొన్నారు.

టీడీపీ చేరిన మల్లాయపాలెం కాలనీవాసులు

బల్లికురవ, ఏప్రిల్ 5: మండలంలోని మల్లాయపాలెం ఎస్సీ కాలనీకి చెందిన 15 కుటుంబాలు శుక్రవారం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే గృహానికి వెళ్లిన వారికి అయన టీడీపీ కండువాలు వేసి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరినవారిలో పల్లెపోగు గంగాధర్, వెంకటేశ్వర్లు, జంద్రాజుపల్లి నాగమల్లి, యర్రబాబు, కోటేశ్వరరావు, సూరిబాబు తదితరులు ఉన్నారు.

ఉపాధిలేక యువత వలస

సంతమాగులూరు, ఏప్రిల్ 5: గడిచిన నాలుగు న్నరేళ్ళగా రాష్ట్రంలో నూతన పరిశ్రమలు రాక నిరుద్యోగులకు ఉపాధిలేక యువత ఇతర రాష్ట్రాలకు వలస పోతుందని టీడీపీ యువనాయకుడు గొట్టిపాటి హర్షవర్ధన్ అన్నారు.



కొణిదెనలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నఎమ్మెల్యే రవికుమార్

సంతమాగులూరు మండలం గురిజేపల్లిలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ గెలుపును ఆకాంక్షిస్తూ ఆయన తనయుడు హర్షవర్ధన్, జనసేన, బీజేపీ నాయకులు ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కలిగించారు. రాష్ట్ర భవిష్యత్తు, యువత బవిష్యత్తు కోసం కూటమిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గాడిపర్తి వెంకట్రావు, కార్యదర్శి దూపాటి ఏసోబు, తేలప్రోలు రమేష్, అట్లా పెద వెంకటరెడ్డి, నాగబోతు సుజాత, కోణికి గోవిందమ్మ, జనసేన మండల అధ్యక్షుడు జి. రామాంజి, చల్లా కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరులో వైసీపీకి దెబ్బమీద దెబ్బ

400 కాపు కుటుంబాలు టీడీపీలో చేరిక

కండువాలు వేసి ఆహ్వానించిన ముత్తుముల

గిద్దలూరు టౌన్, ఏప్రిల్ 5 : రోజురోజుకు వలసల పరంపర కొనసాగుతుండడంతో వైసీపీలో గుబులు మొదలైంది. ప్రతి మండలంలోనూ తండోపతండాలుగా వైసీపీ శ్రేణులు ఆపార్టీకి రాజీనామా చేసి టీడీపీలో చేరుతున్నాయి. శుక్రవారం అర్ధవీడు మండలం మాజీ ఎంపీపీ పాలుగుళ్ల పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో వైస్ సర్పంచ్ శిరివెళ్ల బాలయ్య, వార్డుసభ్యుడు మద్దెర్ల గాలెమ్మతోపాటు 100 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వీరందరికీ గిద్దలూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు

కాపు నేతల చేరిక

గిద్దలూరు పట్టణంతో పాటు పలు గ్రామాలకు చెందిన కాపు సంఘం నేతలు, వారి అనుచరులు సుమారు 400 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వీరందరికీ గిద్దలూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి కుమారుడు మాగుంట రాఘవరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శుక్రవారం రాత్రి గిద్దలూరు పట్టణంలోని 'మిస్టర్ చాయ్' ఎదురుగా ఉన్న గంగాభవాని కాంప్లెక్స్‌లో కార్యక్రమం నిర్వహించారు. కాపు సంఘం మాజీ అధ్యక్షులు యల్లా శ్రీనివాసులు, కాపు సంఘం ప్రధాన కార్య దర్శి పసుపులేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని కాపు సంఘం ముఖ్యనాయకులు 400 కుటుంబాలతో సహా వైఎస్ఆర్‌సీపీని వీడి టీడీపీలో చేరారు. మాగుంట రాఘవరెడ్డి మాట్లాడుతూ టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుం దన్నారు. ప్రతి ఒక్కరూ ఇది గుర్తించాలని ఆయన అన్నారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడా కానరాలేదని, జగన్ మోహన్‌రెడ్డి ప్రజాద్రోహి అని అన్నారు. పార్టీలో చేరిన వారిలో కాపు నాయకులు రాస బాలుడు, సూరె కొండయ్య, సీఐ కొండయ్య, గోనుగుంట్ల బాలనరసయ్య, యల్లా శివప్రసాద్, యల్లా కోటయ్య, యల్లా క్రిష్ణ, యల్లా సుబ్బరాయుడు, యల్లా శివరంగస్వామి, , తదితరులు చేరగా కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బెల్లంకొండ సాయిబాబా, రాచర్ల మండలపార్టీ అధ్యక్షులు కటికె యోగానంద్, కుప్పా రంగనాయకులు, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన అర్ధవీడు మండల నేతలు

35 బీసీ కుటుంబాలు చేరిక

మండలంలోని కొంగళవీడు పంచాయతీలోని చంద్రారెడ్డిపల్లె గ్రామానికి చెందిన 35 బీసీ కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వీరందరికీ ముత్తుముల అశోక్‌రెడ్డి, మాగుంట రాఘవరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

వ్యాపారి ఆత్మహత్య

సంతమాగులూరు, ఏప్రిల్ 5: మండలంలోని పుట్టావారిపాలెం అడ్డరోడ్డులోని ప్రమీళాసీడ్స్ యజమాని చిరుమామిళ్ళ సురేంద్ర గురువారం తెల్లవారుజామున ఆత్మహత్యకు పాల్పడ్డారు. షాపులో పనిచేసే గుమస్తా ఉదయం వచ్చేసరికి పురుగు మందు సేవించి అపస్మారక స్థితిలో పడిఉన్నాడు. గమనించిన గుమస్తా కుటుంబ సభ్యులకు సమాచారం అందించి నర్సరావుపేట వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు సురేంద్ర స్వగ్రామం సంతమాగులూరు మండలంలోని మిన్నెకల్లు గ్రామం. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సురేంద్ర మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు.

ఆదరించి గెలిపించండి, అభివృద్ధి చేస్తా

- ఎర్రగొండపాలెం టీడీపీ అభ్యర్థి గుడూరి ఎరిక్షన్‌బాబు
- వైపాలెంలో ఎన్నికల ప్రచార రథం ప్రారంభం



ఎన్నికల ప్రచారరథాన్ని ప్రారంభిస్తున్న ఎరిక్షన్‌బాబు, మన్నె రవీంద్ర

పుల్లలచెరువు,ఏప్రిల్ 5: ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో గడప గడపలో సమస్యలు తనకు తెలుసని వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని ఎర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గుడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. శుక్రవారం స్థానిక ఎర్రగొండపాలెం పట్టణంలోని టీడీపీ కార్యాలయం వద్ద సర్వమత ప్రార్థనలతో ఎన్నికల ప్రచార రథాన్ని డాక్టరు మన్నె రవీంద్రతో కలిసి ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని సాయిబాబానగర్ మీదుగా పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఇంటింటికి ప్రచారం చేశారు. బాబు సూపర్ సిక్స్ కరపత్రాలు పంపిణీ చేశారు. పట్టణంలోని వివిధ వర్గాలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రచారంలో భాగంగా బడ్డీకొట్టులో పకోడీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి తప్ప ఎక్కడ అభివృద్ధి కనిపించలేదని అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఎడాదికి మూడు గ్యాసు సిలిండర్లు, నెలకు 18 నుంచి 60 ఏళ్ళ లోపు మహిళకు 1500 ఆర్థిక సహాయం, రైతులకు ఏడాదికి రూ.20 వేల సాయం, నిరుద్యోగులకు నెలకు 3 వేల భృతి అందజేస్తామన్నారు. వైసీపీ చేసిన అక్రమలపై టీడీపీ అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా వైసీపీకి చెల్లిస్తామన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో మంత్రి వున్న నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా వున్నాయని టీడీపీ అధికారంలో వున్నప్పుడు వేసిన రోడ్లు తప్ప ఎక్కడా కొత్త రోడ్లు లేవని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అనంతరం బాబు జగజ్జీవన్‌రాం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు డాక్టరు మన్నె రవీంద్ర టీడీపీ మండలాధ్యక్షుడు చేకూరి సుబ్బయ్య, మేకల వలరాజు, మెట్టు గోవిందురెడ్డి పయ్యావుల ప్రసాద్, మల్లికార్జునరెడ్డి టీడీపీ నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు, రెంటపల్లి సుబ్బారెడ్డి. శనగా నారాయణరెడ్డి, కాకర్ల కోటయ్య, ఇమ్మడిశెట్టి సత్యాలు కొత్త భాస్కర్, బాలకోటయ్య, వెంగళరెడ్డి, ఏగినాటి శ్రీనివాస్, ఆదిరెడ్డి, దేవినేని చలమయ్య, రవి, ఎరిక్షన్‌బాబు కుమార్తె డాక్టరు చెల్సియా , కుమారుడు అజిత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుల్లలచెరువు : ఎర్రగొండపాలెంలోని టీడీపీ కార్యాలయంలో త్రిపురాంతకం మండలంలోని సోమేపల్లి నుంచి పలు కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలోకి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామాలను గాలికి వదిలేశారన్నారు. వైసీపీ పాలనలో దాచుకోవడం దోచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ కార్యకర్తలు సొనికుల్లా పని చేసి పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షులు మేకల వలరాజు, టీడీపీ నాయకులు మోటుకట్ల శ్రీనివాసరెడ్డి, నాసర్‌రెడ్డి పాల్గొన్నారు.



సోమేపల్లిలో కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎరిక్షన్‌బాబు, రవీంద్ర



ఎర్రగొండపాలెంలో పకోడీలు వేస్తున్న ఎరిక్షన్‌బాబు

మహిళపై గడ్డపారతో దాడి నిందితునికి ఏడాది పాటు జైలు

గిద్దలూరు టౌన్, ఏప్రిల్ 5 : ప్రహరీగోడ నిర్మించే వివాదంలో మహిళపై గడ్డపారతో దాడిచేసిన వ్యక్తికి న్యాయస్థానం ఏడాది పాటు జైలు శిక్ష, రూ.200 జరిమానా విధించింది. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. 2020 డిసెంబరు 12వ తేదీన గిద్దలూరు మండలం అంబవరం గ్రామంలో నివాసం ఉంటున్న పంకు నరేంద్ర తన స్థలంలో ప్రహరీగోడ ఏర్పాటు చేసుకొంటోంది. అదే గ్రామానికి చెందిన పంకు వెంకటసుబ్బయ్య గోడ పెట్టకూడదంటూ ఘర్షణపడ్డాడు. ఘర్షణలో అక్కడే ఉన్న గడ్డపారతో నరేంద్రపై దాడి చేశాడు. దీంతో పక్కనే ఉన్న నరేంద్ర భార్య పంకు రమణమ్మ తలను గడ్డపార తాకింది. దీంతో ఆమె తలకు తీవ్రగాయం అయింది. ఆమెను వెంటనే గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై భర్త నరేంద్ర గిద్దలూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. హెడ్‌కానిస్టేబుల్ అంబటి శివారెడ్డి కేసు నమోదు చేయగా అప్పటి ఎస్సై రవీంద్రరెడ్డి చార్జిషీటు దాఖలు చేశారు. విచారణ అనంతరం అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి బి.మేరీ సారాదానమ్మ నిందితునికి సంవత్సరం జైలు శిక్ష, 200 రూపాయల జరిమానా విధించారు.

రైస్ మిల్లులో సబ్ కలెక్టర్ తనిఖీలు

- 39 టిక్కీల రేషన్ బియ్యం అక్రమ నిల్వం స్వాధీనం



మిల్లులో తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్ మీనా

త్రిపురాంతకం, ఏప్రిల్ 5: రేషన్ బియ్యం అక్రమ వ్యాపారుల ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. మండలంలోని రాజుపాలెం సుబ్రహ్మణ్యేశ్వర రైస్‌మిల్లులో మార్కాపురం సబ్‌కలెక్టర్ రాహుల్ మీనా గురువారం రాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో 39 టిక్కీల రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించారు. ఎన్‌ఫోర్స్‌మ్మెట్ అధికారులు బియ్యాన్ని పరిశీలించి, ఎర్రగొండపాలెం గోడౌన్‌లకు తరలించారు. మిల్లు యజమాని శ్రీనివాస్‌పై 6ఏ కేసు నమోదు చేశారు. ఈ దాడులలో తహసీల్దారు రామకృష్ణ శివప్రసాద్, ఎస్సై బి.సాంబశివయ్య, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు జితేంద్ర, అనిల్, గోడౌన్ డీటీ తిరుపతిరెడ్డి, వీఆర్వో కాశింబాషా తదితరులు పాల్గొన్నారు. కాగా గత నెల 24న కూడా ఇదే మిల్లులో అధికారులు దాడులు నిర్వహించి 756 టిక్కీల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పది రోజుల వ్యవధిలోనే రేషన్ బియ్యం అదే మిల్లులో మళ్లీ దొరకడంతో సంబంధిత అధికారులు, పలువురు రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్ల వ్యవహార శైలిపై కూడా విమర్శలు వస్తున్నాయి.

బెల్టు షాపులను అరికట్టాలి



సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

మార్కాపురం వన్ టౌన్, ఏప్రిల్ 5: మార్కాపురం సబ్ డివిజన్ పరిధిలో విచ్చలవిడిగా ఏర్పాటు చేసిన బెల్టు షాపుల ద్వారా చేస్తున్న మద్యం అమ్మకాలను అరికట్టాలను సీపీఎం నాయకులు సబ్ కలెక్టర్ రాహుల్ మీనాకు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో సబ్ కలెక్టర్‌ను కలిసిన సీపీఎం నాయకులు ప్రభుత్వం మద్యం దుకాణాలు, బార్ షాపుల నుంచి ఒక్కో క్వార్టర్ బాటిల్‌పై ఎమ్మార్పీకంటే అందనంగా రూ.10 ఎక్కువ తీసుకుని అమ్మకాలు చేస్తున్నారని తెలిపారు. ఒక్కో గ్రామంలో పోటీలు పడి ముగ్గురు, నలుగురు బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని, నివారించాల్సిన అధికారులు బెల్టు షాపుల నిర్వాహకుల నుంచి నెలవారి మామ్ముళ్ల మత్తులో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు డి.సోమయ్య, డీకేఎం రఫి, రాజు, కొండయ్య, నాగరాజు, ఏనుగుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

మార్కాపురం వన్‌టౌన్, ఏప్రిల్ 5: ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని సబ్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా పీవోలకు మొదటి శిక్షణ కార్యక్రమం శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ మీనా మాట్లాడుతూ.. ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ కృషి చేయాలన్నారు. 72గంటల పాటు పీవోలు ఎన్నికల ప్రక్రియలో ఉంటారన్నారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

పారదర్శకంగా వ్యవహరించాలి

- నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నాగజ్యోతి

గిద్దలూరు, ఏప్రిల్ 5 : ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు తప్పనిసరిగా అమలు చేస్తూ పోలింగ్ రోజున పారదర్శకంగా వ్యవహరించాలని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి డి.నాగజ్యోతి సిబ్బందిని కోరారు. స్థానిక జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో నియోజకవర్గంలోని పోలింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లుగా నియమితులైన ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు చేయవలసిన విధులు, ఈవీఎంల వినియోగంపై పూర్తిస్థాయిలో శిక్షణ ఏర్పాటు చేశారు. రిటర్నింగ్ అధికారి డి.నాగజ్యోతి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిబంధనలకు లోబడి ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. పారదర్శకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు, వివిధ మండలాల తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలల పనివేళలు మార్చాలి

మార్కాపురం వన్‌టౌన్, ఏప్రిల్ 5: వేసవి దృష్ట్యా పాఠశాలల పని వేళలు మార్చాలని పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు సంపత్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం.రవిచంద్రకుమార్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రోజురోజుకు మండుతున్న ఎండలు, వడగాల్పులు తీవ్రతరమవుతున్న నేపథ్యంలో పాఠశాలలకు వచ్చి తిరిగి వెళ్లే సమయంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ముఖ్యంగా ఇతర గ్రామాలకు వెళ్లే పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. పాఠశాలలను ఉదయం 8 గంటల నుంచి 11:30గంటల వరకు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ సంచాలకులు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్‌కు వారు విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల్లో టీడీపీ ప్రభంజనం ఖాయం

టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి



టీడీపీలో చేరిన వారితో కలిసి అభివాదం చేస్తున్న కందుల

కొనకనమిట్ల, ఏప్రిల్ 5 : రానున్న ఎన్నికల్లో టీడీపీ ప్రభంజనం తథ్యమని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రేగుమానిపల్లి పంచాయితీలోని మర్రిపాలెం, గుర్రాలమడుగు గ్రామాలలో శుక్రవారం వైసీపీని వీడి మార్కాపురం ఉమ్మడి పార్టీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సమక్షంలో టీడీపీలో 20 కుటుంబాలు చేరాయి. 'ఇంటింటికి మన కందుల' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీకి చెందిన 20 కుటుంబాలు టీడీపీలో చేరాయి. ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ జరిగే ఎన్నికలలో రానున్నది ఉమ్మడి కూటమి ప్రభుత్వమని రాష్ట్రాభివృద్ధికి కలసికట్టుగా పనిచేస్తామన్నారు. పార్టీలో చేరిన పిన్నబోయిన బాలయ్య, మువ్వబాలు, బువ్వా పిచ్చయ్య, మువ్వా వెంకటసుబ్బయ్య, మువ్వా పెదకాశయ్య, చినకాశయ్య, మువ్వా రాధ, మువ్వా పార్వతమ్మ, మువ్వ తిరుపతయ్య, బోణం కేశవులు, బోణం గోపి, తాతనబోయిన బాలకృష్ణ, కర్నా చినకొండయ్య తదితర 20 వైసీపీ కుటుంబాల వారు జనసేన, బీజేపీ, టీడీపీ ఉమ్మడిపార్టీ అభ్యర్థి కందుల సమక్షంలో పార్టీలో చేరినట్లు చేరారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సూపర్‌సిక్స్ పథకాలు కరపత్రం అందజేస్తున్న రోహిత్‌రెడ్డి

బలహీనవర్గాల పార్టీ టీడీపీ

తర్లుపాడు, ఏప్రిల్ 5: బడుగు బలహీన వర్గాల పార్టీ టీడీపీ అని యువ నాయకుడు కందుల రోహిత్‌రెడ్డి అన్నారు. తర్లుపాడులోని నాయుడుపల్లె కాలనీ, బీసీ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ సూపర్‌సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డి మాట్లాడు తూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీని అధికా రంలోకి తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ శాయ శక్తుల కృషి చేయాలని కోరారు. టీడీపీతోనే బడుగు, బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి వారి అభ్యున్నతికి పాటు పడింద న్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కందుల నారాయణరెడ్డి, ఎంపీగా మాగుంట శ్రీనివాసుల రెడ్డి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పి.ఏసు దాసు, మండల అధ్యక్షుడు ఉడు ముల చిన్నపురెడ్డి, పి.గోపినాథ్ చౌదరి, టీడీపీ నాయకు లు జి.సుబ్బయ్య, ఈర్ల వెంకటయ్య, కాళంగి శ్రీనివాసులు, ఖైరా, జి.వెంకటేశ్వర్లు, ఈర్ల పెద్ద కాశయ్య పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కోటకు బీటలు



చంద్రారెడ్డిపల్లెకు టీడీపీలో చేరిన బీసీ కుటుంబాలు

గిద్దలూరు టౌన్, ఏప్రిల్ 5 : రోజురోజుకు వలసల పరంపర కొనసాగుతుండడంతో వైసీపీలో గుబులు మొదలైంది. ప్రతి మండలంలోనూ తండోపతండాలుగా వైసీపీ శ్రేణులు ఆపార్టీకి రాజీనామా చేసి టీడీపీలో చేరుతున్నాయి. శుక్రవారం అర్ధవీడు మండలం మాజీ ఎంపీపీ పాలుగుళ్ల పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో వైస్ సర్పంచ్ శిరివెళ్ల బాలయ్య, వార్డుసభ్యుడు మద్దెర్ల గాలెమ్మతోపాటు 100 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వీరందరికీ గిద్దలూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడు తూ వైసీపీ అరాచక పాలన నుండి రాష్ట్రానికి విముక్తి కలుగుతుందని, ఇక రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగా తనకు పార్లమెంటు అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులురెడ్డికి ఓటు వేసి, వేయించి గెలిపిం చాలని అభ్యర్థించారు. పార్టీలో చేరిన వారిలో మద్దెర్ల చిన్నసుబ్బరాయుడు, వర్రా రాములు, షేక్. వలి, కీర్తి వెంకటేశ్వర్లు, చిన్న సుబ్బారాయుడు, ఓర్సు రమణ, దూదేకుల ఖాశింపీరా, రేగలగడ్డ గోపి, చిన్నన్న పార్టీలో చేరారు.

కాపు నేతల చేరిక

గిద్దలూరు పట్టణంతో పాటు పలు గ్రామాలకు చెందిన కాపు సంఘం నేతలు, వారి అనుచరులు సుమారు 400 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వీరందరికీ గిద్దలూరు నియోజకవర్గ టీడీ పీ అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి కుమారుడు మాగుంట రాఘవరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శుక్రవారం రాత్రి గిద్దలూరు పట్టణంలోని 'మిస్టర్ చాయ్' ఎదురుగా ఉన్న గంగాభవాన్ని కాంప్లెక్స్‌లో కార్యక్రమం నిర్వహించారు. కాపు సంఘం మాజీ అధ్యక్షులు యల్లా శ్రీనివాసులు, కాపు సంఘం ప్రధాన కార్యదర్శి పసుపులేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని కాపు సంఘం ముఖ్యనాయకులు 400 కుటుంబాలతో సహా వైఎస్‌ఆర్‌సీపీని వీడి టీడీపీలో చేరారు. మాగుంట రాఘవరెడ్డి మాట్లా డుతూ టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇది గుర్తించాలని ఆయ న అన్నారు.



టీడీపీలో చేరిన అర్ధవీడు మండల నేతలు

కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడా కానరాలేదని, జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాద్రోహి అని అన్నారు. పార్టీలో చేరిన వారిలో కాపు నాయకులు రాస బాలుడు, సూరె కొండ య్య, సీఐ కొండయ్య, గోనుగుంట్ల బాలనరసయ్య, యల్లా శివప్రసాద్, యల్లా కోటయ్య, యల్లా క్రిష్ణ, యల్లా సుబ్బరాయుడు, యల్లా శివరంగస్వామి, , తదితరులు చేరగా కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బెల్లంకొండ సాయిబాబా, రాచర్ల మండలపార్టీ అధ్యక్షులు కటికె యోగానంద్, కుప్పా రంగనాయకులు, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

35 బీసీ కుటుంబాలు చేరిక

మండలంలోని కొంగళవీడు పంచాయతీలోని చంద్రారెడ్డిపల్లె గ్రామానికి చెందిన 35 బీసీ కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వీరందరికీ ముత్తుముల అశోక్‌రెడ్డి, మాగుంట రాఘవరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యుడు బిల్లా రవి, చల్లా ఓబయ్య బిల్లా రంగయ్య చాబోలు కాశన్న, శ్రీరాములు, రమణ, నారాయణరెడ్డి, నాగేశ్వరరావు, కమల్, కుసుమమ్మ, గంగాదేవి, చల్లా రాజా, నరసింహులు, లక్ష్మీదేవి, సుబ్బులు, సరస్వతి, కాశమ్మ, రమణమ్మ, పద్మ, జయమ్మ, రాజమ్మ, తోట శ్రీను, తదితరులు ఉన్నారు.

శ్రీశైలానికి పోటెత్తుతున్న కన్నడ భక్తులు

- ఈ నెల 6వ తేదీ నుంచి 10 వరకు ఉగాది ఉత్సవాలు

పెద్ద దోర్నాల, ఏప్రిల్ 5: దక్షిణాది పుణ్యక్షేత్రాల్లో ప్రఖ్యాతిగాంచిన శ్రీశైలంలో శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి ఉగాది ఉత్సవాలు ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో కన్నడిగులు అమ్మవారి దర్శనానికి పెద్ద సంఖ్యల్లో శ్రీశైలం తరలివెళ్తున్నారు. శ్రీ భ్రమరాంబికాదేవి తమ ఇంటి ఆడపడుచుగా భావిస్తూ చీరసారెలు సమర్పించేందుకు ఆసక్తి కనబరుస్తారు. మహాశివరాత్రి నాడు గౌరీశంకరులకు కళ్యాణ వేడుకలు జరిగాయని, తమ ఇంటి ఆడబిడ్డ పార్వతీ దేవికి చీరసారెలు అందిస్తే సకలసౌఖ్యాలు కలుగుతాయని వారి విశ్వాసం. ఈ నేపథ్యంలో అధికశాతం మంది భక్తులు నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం వెంకటాపురం నుంచి నల్లమల అటవీ ప్రాంతం నుంచి సుమారు 36 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి తమ మొక్కులు తీర్చుకుంటారు. అసలే ఎండలు మండుతున్నాయి. కాలికి చెప్పులు లేకండా రాత్రి పగలు తేడా లేకుండా 'ఓం నమః శివాయ' అంటూ శివ నామస్మరణలతో శ్రీశైలం చేరుకుంటారు. మరి కొందరు శివ భక్తులు దోర్నాల మీదుగా శ్రీశైలం వెళ్తున్న క్రమంలో రద్దీ ఏర్పడింది.

24 గంటలు అనుమతులు

వన్యప్రాణుల స్వేచ్ఛాయుత జీవనానికి విఘాతం కలుగకుండా రాత్రి 9 గంటల సమయం దాటితే శ్రీశైలానికి అనుమతులు నిషిద్ధం. ఉగాది ఉత్సవాలను పురష్కరించుకుని నల్లమల అటవీ ప్రాంతంలో కొలువైన శ్రీ భ్రమరాంబి కామల్లికార్జున స్వామి వార్ల దర్శనార్థం అటవీ శాఖాధికారులు ఈ నెల 6వ తేదీ నుండి10వ తేదీ వరకు 24 గంటలు వాహనాల రాకపోకలకు అనుమతులిచ్చినట్లు ఎఫ్‌ఆర్‌వో విశ్వేశ్వరరావు తెలిపారు. యాత్రికులు ప్రయాణించే సమయంలో అడవికి ముప్పు వాటిల్లే ప్లాస్టిక్ వంటివ్యర్థాలు, బీడీ, సిగరెట్టు వంటివి తాగి పడేయరాదని ఆయన కోరారు.

ఘనంగా బాబు జగ్జీవన్‌రాం జయంతి



జగజ్జీవన్‌రాంకు నివాళి అర్పిస్తున్న నేతలు

కంబం, ఏప్రిల్ 5 : భారతదేశపు ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్‌రామ్ 117వ జయంతి వేడుక లను కంబం పట్టణం కందులాపురం సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని నిర్వహించిన ఎంఆర్‌పీఎస్ జిల్లా కార్యదర్శి జయరాజ్ మాట్లాడుతూ జగజ్జీవన్‌రామ్ సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయ కులు బూదాల ఆనంద్, నాగయ్య, భాస్కర్, టీడీపీ, జనసేన, వైసీపీ నాయకులు సిరివెల్ల రవి, సగిలి ప్రభాకర్, చింటు బుజ్జి, పట్టణ నాయకులు కరుణాకర్, బాలచంద్రుడు పాల్గొన్నారు.

పొదిలి : స్థానిక ఏబీఎం స్కూల్ ఆవరణలో ఉన్న బాబుజగజ్జీవన్‌రం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాదిగల ఎదుగుదలకు ఎంతో కృషి చేసిన వ్యక్తి బాబు జగజ్జీవన్‌రావ్ అని కొనియాడారు. అదేవిధంగా నగరపంచాయతీ కార్యాలయంలో కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బాల వేంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండలపరిషత్ కార్యాలయం ఆవరణలోని బాబుజగజ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమాన హక్కుల కోసం, సమసమాజ స్థాపనకోసం పోరాడిన యోధుడన్నారు. ఆనాడు ఎన్నో పోరాటలతో సాధించుకున్న చట్టాలను నేటి పాలకులు కాలరాస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు షేక్ అబ్దుల్‌హై, మండల అధ్యక్షులు ఎం.సత్యనారాయణ, ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షులు వేల్పుల సురేష్, ఆదిమూలపు రవి, నాగులు, అశోక్ పాల్గొన్నారు.

మార్కాపురం వన్‌టౌన్ : భారత ఉప ప్రధాని, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రాం జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ డా. సీహెచ్.రాజాబాబు, డీన్ డా.మస్తానయ్యలు జగ్జీవన్‌రాం చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. ఎస్టీయూ కార్యాలయంలో ఎస్టీయూ నాయకులు జగ్జీవన్‌రాం చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు ఎర్రయ్య, హనుమంతాచారి, యూసఫ్ షరీఫ్, రమణ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అవీ..ఇవీ..

భర్త గెలుపు కోసం భార్య ముమ్మర ప్రచారం

- బ్రహ్మరథం పడుతున్న ప్రజలు
- ఆప్యాయంగా పలుకరిస్తూ ముందుకు పోతున్న పుష్పలీల



కోటగడ్డ వీధిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న పుష్పలీల

గిద్దలూరు టౌన్, ఏప్రిల్ 5 : టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి గెలుపుతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని, ఆ దిశగా మీరంతా ఆశీర్వదించి ఆదరించాలని గిద్దలూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి భార్య ముత్తుముల పుష్పలీల వారం రోజులుగా పట్టణంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆమె ప్రచారానికి విశేష స్పందన లభిస్తోంది. శుక్రవారం 9, 10 వార్డులలో ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రతి ఒక్కరిని ఆమె ఆప్యాయంగా పలుకరిస్తూ స్థానిక పరిస్థితులను వారికి వివరిస్తున్నారు. తన భర్త ముత్తుముల అశోక్‌రెడ్డి శాసనసభ్యునిగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో ఆయన చేసిన అభివృద్ధిని ఆమె వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రతి ఇంటి వద్దకు పుష్పలీల వెళ్లే సరికి ఇంటిలోని వారంతా వచ్చి ఆమెకు పూలమాలలు, శాలువలు హారతులు ఇస్తున్నారు. 'స్థానికుడికే తమ మద్దతు ఉంటుందని, మీరు ధైర్యంగా ఉండండి' అని స్థానికులు ఆమెకు భరోసా ఇస్తున్నారు. టీడీపీ పాలనకు, వైసీపీ పాలనకు బేరీజు వేసుకోవాలన్నారు. ప్రచారంలో పట్టణ పార్టీ అధ్యక్షులు షాన్షావలి, కౌన్సిలర్లు పాలుగుళ్ల శ్రీదేవి, గడ్డం భాస్కర్‌రెడ్డి, టీడీపీ నాయకులు పెద్దభాషా, పాముల వెంకటరమణయాదవ్, పందీటి రజనీబాబు, మండ్ల శ్రీనివాసుఉలు, పసుపులేటి ఖాదర్‌వలి, రఫి, తదితరులు ఉన్నారు.

దీక్ష విరమించిన ఉద్యోగులు



మాట్లాడుతున్న కొండల్‌రావు

పొదిలి, ఏప్రిల్ 5 : నాలుగు రోజులుగా ఆర్టీసీ కార్మికుల సమస్యలపై రిలే నిరాహారదీక్షలు చేస్తున్న విషయం తెలసిందే. ఆర్టీసీ డిపోలో నెలకొన్న పలు సమస్య లపై ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గేట్‌మీటింగ్‌లు, రిలేనిరాహారదీక్షలపై స్పందించిన ఉన్నతాధికారులు యూనియన్ నాయకులతో చర్చలు జరిపారు. అనంతరం సమస్యలపై సానుకూలంగా ఉన్నట్లు రాష్ట్ర నాయకులు పి.కొండలరావ్ తెలిపారు. గురువారం నుంచి డీపీటీలో రీజినల్ కమిటీతో జరిపిన చర్చల్లో సమస్యల పరిష్కారానికి అంగీకరించారన్నారు. ఏదైనా సమస్యలను చర్చల ద్వారానే పరిష్కరించుకునేందుకు వేదిక చేసుకోవాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎవరైనా మొండిగా వెళ్లకుండా సానుకూలంగా పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం దీక్షను విరమించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పి కొండలరావ్, జోనల్ ప్రెసిడెంట్ వాకా రమేష్, రీజినల్ సెక్రెటరి పిడుగు వెంకటేశ్వరరెడ్డి, డిపో కార్యదర్శి పి.ఓబులేస్, అధ్యక్షుడు ఎండీఏ బాజీ, అసిస్టెంట్ సెక్రెటరీ ఎస్‌కె భాష, ట్రెజరరీ జిలాని షరీఫ్ తదితర ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఎన్‌డీఏలో ఐక్య కార్యచరణతోనే వెళ్తున్నాం



అభివాదం చేస్తున్న నేతలు

మార్కాపురం వన్ టౌన్, ఏప్రిల్ 5: ఎన్డీఏ కూటమి ఐక్యంగా లేదని ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణల్లో అర్థం లేదని టీడీపీ, జనసేన బీజేపీ నేతలు పేర్కొన్నారు. ఉమ్మడి గా ఐక్య కార్యచరణతోనే తా ము ముందుకు వెళ్తున్నామన్నారు. స్థానిక టీడీపీ కార్యా లయంలో శుక్రవారం ఎన్‌డీఏ కూటమి ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇమ్మడి కాశీనాథ్, బీజేపీ ఇన్‌చార్జ్ పీవీ కృష్ణారావులు మా ట్లాడారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో అరాచకం రాజ్యమేలిందన్నారు. మార్కా పురం జిల్లా ఏర్పాటు విషయంలో వైసీపీ నాయకులు ఈ ప్రాంత ప్రజలను మోసం చేశారన్నారు. ఎన్‌డీఏ కూటమి వలంటీర్ వ్యవస్థకు వ్యతిరేకంకాదన్నా రు. అధికారంలోకి రాగానే వ్యవస్థను మరింత పటిష్ఠం చేస్తామ న్నారు. ప్రజలకు సేవలు అందేలా చూస్తామన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి తాగు, సాగు నీరు అందిస్తామన్నారు. ఉమ్మడి కార్యచరణలతో పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డిలను గెలిపిస్తామన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్, సహాయ కార్యదర్శి సురేష్, బీజేపీ నాయకులు పి.రామచంద్ర, బి.పుల్లారావు, టీడీపీ నాయకులు రమణ, టి.సత్యనారాయణ, వి.మల్లికార్జునరావులు పాల్గొన్నారు.

పార్టీ సీనియర్లకు సన్మానం

టీడపీలోని సీనియర్ నాయకులకు శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సన్మానం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీనియర్లు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేయడం తమ అదృష్టం అన్నారు. అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ ఆవిర్భావంతోనే బడుగు బలహీన వర్గంలకు న్యాయం జరిగిందన్నారు.

వైసీపీకి గుణపాఠం నేర్పాలి



మేనిఫెస్టో ప్రతులు అందజేస్తున్న వసంతలక్ష్మి

మార్కాపురం వన్‌టౌన్ : ఐదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అధోగతి పాలుచేసిన వైసీపీ ప్రభుత్వా నికి బుద్ధి చెప్పి ఎన్నికలలో ఓడించాలని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంతలక్ష్మీ అన్నారు. స్థానిక 20వ వార్డులో ఇంటింటికి కందుల శుక్రవారం ఇంటిం టికి మన కందుల కార్యక్రమం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ కందుల రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి తిరిగి పథకాలు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున్, గులాబ్ ఖాన్, నాలి కొండయ్య, పెదబాబు, జనసేన నాయకులు సురేష్, సాదిక్, బీజేపీ నాయకలు కృష్ణారావు, పుల్లారావు, మాజీ కౌన్సిలర్ ఝాన్సీ రాణి, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

'ఇంటింటికి మన కందుల' ప్రారంభం

పొదిలి : ఇంటింటికి మన కందుల కార్యక్ర మం శుక్రవారం మండలంలోని అన్నవరం గ్రా మంలో కందుల నారాయణరెడ్డి తనయుడు విఘ్నేష్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. జనసేన, బీజేపీ పార్టీలు బలపరిచిన మార్కాపురం ఉమ్మడి టీడీపీ అభ్యర్థిగా కందుల నారాయణరెడ్డి పోటీ చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ కందుల నారాయణరెడ్డిని ఎన్నికల్లో గెలిపించాలని అభ్యర్థించారు. ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులరెడ్డిని గెలిపించాలన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి, మార్కాపురం జిల్లా ఏర్పాటు టీడీపీతోనే సాధ్యమన్నారు. ఉమ్మడి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డిని, మార్కాపురం నియో జకవర్గ టీడీపీ అభ్యర్థిగా కందుల నారాయణ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల, గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబుది దూరదృష్టి, జగన్‌ది దుష్టబుద్ధి

కనిగిరి నియోజకవర్గ కూటమి అభ్యర్థి ఉగ్ర

వైసీపీని వీడిన పామూరులోని వివిధ సామాజిక వర్గాలు

టీడీపీలో చేరిన 100 కుటుంబాల వారు

మద్దతు ప్రకటించిన ఎంఆర్‌పీఎస్ నాయకులు

పామూరు, ఏప్రిల్ 5 : రాష్ట్ర భవిష్యత్తు కోసం దూరదృష్టితో ఆలోచించి పరిపాలన చేసిన నాయకుడు చంద్రబాబు అయితే, దుష్టబుద్ధితో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సర్వనాశనం చేసిన వ్యక్తి జగన్‌రెడ్డి అని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముక్కు ఉగ్రనరసింహారెడ్డి విమర్శించారు. పామూరు గ్రామ పంచాయతీ 7వ వార్డు మెంబర్ పిడుగు శ్రీనివాసులు, ఆకుల వీధికి చెందిన వాయినేని రాఘవల ఆధ్వర్యంలో పలువురు కాపు సంఘానికి 76 కుటుంబాల వారు శుక్రవారం వైసీపీని వీడి ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరారు. పామూరులోని అనిల్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో మాజీ సర్పంచ్ డీవీ మనోహర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారందరికీ పార్టీ కండువాలతో ఉగ్ర స్వాగతం పలికారు. పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డు మెంబర్ బొమ్మిశెట్టి నాగరాజు, అడ్వకేట్ రామసుబ్బారెడ్డి, పగడాల మాలి, వల్లంశెట్టి సుధాకర్, గద్దె రమేష్, వాయునేని మల్లికార్జున, షేక్ చాంద్‌బాషా, గాజులపల్లి సుబ్బయ్య ఉన్నారు. కాగా పామూరు ట్యాక్సీ డ్రైవర్ అసోసియేషన్ తరఫున 18 కుటుంబాలు, బుక్కాపురం గ్రామానికి చెందిన 6 కుటుంబాలు, ఇనిమెర్ల గ్రామ పంచాయతి 10వ వార్డు మెంబర్ డి.మల్లికార్జున ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరారు. అనంతరం ఉగ్రను కలిసిన ఎంఆర్‌పీఎస్ నాయకులు బేషరతుగా మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యుడు బొల్లా నరసింహారావు, యువ పారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసులు, టీడీపీ రాష్ట్ర కమిటీ నాయకులు ఎం గంగరాజు యాదవ్, ఏ ప్రభాకర్‌చౌదరి, సయ్యద్ అమీర్‌బాబు, వై ప్రసాద్‌రెడ్డి, షేక్ ఖాజారహంతుల్లా, ముబీనామౌలాలి, జాజం వెంకటేశ్వర్లు, పోతురాజు వెంకట్రావు, గుంటుపల్లి శ్రీనివాసులు, పులి నాయభ, ఇర్రి కోటిరెడ్డి, పందిటి హరీష్, పత్తు మస్తాన్, మాచర్ల రహిమాన్, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు కోటయ్యమాదిగ, జేపీ రాజు, గంగవరపు రోజేస్, ఆర్ ప్రకాశం, బద్దిపూడి మార్కు, శేషం మోషే, రాజు ఉన్నారు.



ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరిన కాపు యువకులు

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

పామూరు(సీఎస్‌పురం), ఏప్రిల్ 5 : ఒక్కచాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి రాష్ట్ర భవిష్యత్తును సర్వనాశనం చేశాడని టీడీపీ మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య విమర్శించారు. ఉగ్ర ఆదేశాల మేరకు మండలంలోని కోవిలంపాడు, మిట్టపాలెం, శీలంవారిపల్లి గ్రామాల్లో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటి కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ తోడేటి అల్లూరయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ మహబూబ్‌బాష, ఎం నరసింహరాజు, క్లస్టర్ ఇన్‌చార్జి ఎస్‌సీ మాలకొండయ్య, నన్నెసాని ఏయాద్రి, బత్తుల వెంకటాద్రి, వెంకటకొండయ్య, తోట చిన్న బాబు, షేక్ అబ్దుల్లా, నారాయణరావు, కాశిరెడ్డి పాల్గొన్నారు.

జగన్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు

జనసేన నేత నాగరాజు



మాట్లాడుతున్న జనసేన నాయకులు వరికూటి నాగరాజు

కనిగిరి, ఏప్రిల్ 5 : గడచిన ఐదేళ్లలో జగన్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని జనసేన నాయకులు వరికూటి నాగరాజు విమర్శించారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో శుక్రవారం నియోజకవర్గ జనసేన సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం బాగు కోసం జనసేనాని ఎంతటి త్యాగానికైనా సిద్ధమని చెప్పారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని జనసైనికులు కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కూటమి అభ్యర్థి డాక్టర ఉగ్ర మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధిలో అథోపాతాళానికి పడిపోయిందన్నారు. సమావేశంలో జనసేన నాయకులు బాలనాగేంద్ర, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, జిల్లా కార్యదర్శి రహీముల్లా, మాదసి రమేష్, రామిశెట్టి సునీల్‌కుమార్, దర్శి ఏడుకొండలు, బండారు రాజు పాల్గొన్నారు.

సేవాతత్పరుడు ఉగ్రతోనే కనిగిరి ప్రాంతాభివృద్ధి సాధ్యం

కనిగిరి పట్టణంలో, హెచ్‌ఎంపాడు మండలాల్లో

టీడీపీ పథకాలపై ప్రచారం

కనిగిరి, ఏప్రిల్ 5 : కనిగిరి నియోజకవర్గం అన్నివిధాల అభివృద్ధి చెందాలంటే సేవాతత్పరుడు డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి గెలుపుతోనే సాధ్యమని టీడీపీ మండలపార్టీ కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసులురెడ్డి చెప్పారు. మున్సిపాల్టీ పరిధిలోని 12వ వార్డులో, హనుమంతునిపాడు మండలంలోని దాసరిపల్లిలో శుక్రవారం రాత్రి సూపర్‌సిక్స్ పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. హనుమంతునిపాడు మండలంలోని దాసరిపల్లి గ్రామంలో మండలపార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సూపర్‌సిక్స్ ప్రచార పత్రాలను ప్రజలకు అందచేస్తూ ఆయా పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గాయం తిరుపతిరెడ్డి, గాయం రామిరెడ్డి, ఉడుముల సుబ్బారెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, జనసేన నాయకులు ఆకుపాటి వెంకట్రావ్, గ్రామ పార్టీ నాయకులు జట్టుబోయిన గంగరాజుయాదవ్ పాల్గొన్నారు.



కనిగిరిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు

వలంటీర్లకు టీడీపీ వ్యతిరేకం కాదు



మాట్లాడుతున్న లక్ష్మి, పక్కన పాపారావు

దర్శి, ఏప్రిల్ 5 : వలంటీర్లకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదని, వారు చేసే రాజకీయాలను మాత్రమే టీడీపీ వ్యతిరేకిస్తోందని నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చెప్పారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పింఛన్లు పంచేందుకు అవసరమైన డబ్బులు విడుదల చేయకుండా రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటింటికీ పింఛన్లు పంపిణీ చేసే అవకాశం ఉన్నా రాజకీయ దురుద్దేశంతో టీడీపీపై అభాండాలు వేయాలన్న లక్ష్యంతో పింఛన్‌దారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలుత అన్న ఎన్టీఆర్ రూ.35లతో పింఛను పథకాన్ని ప్రవేశ పెట్టగా టీడీపీ అధినేత చంద్రబాబు రూ.2 వేలకు పెంచిన విషయాన్ని వైసీపీ నేతలు మరువొద్దని చెప్పారు. వచ్చే ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఏర్పడ్డాక 4 వేల రూపాయల చొప్పున పింఛన్ ఇంటికి వెళ్లి అందించనున్నట్లు తెలిపారు. వైసీపీ చేస్తున్న కుట్రలను కుతంత్రాలను ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికలలో వారికి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

ర్యాలీ, బహిరంగ సభ విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు

టీడీపీ కూటమి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ర్యాలీ, బహిరంగ సభను విజయవంతం చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులకు గొట్టిపాటి లక్ష్మి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి వేలాది మంది తరలి రావడం కూటమి పట్ల పెరుగుతున్న ఆదరణకు నిదర్శనమన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, జనసేన పార్టీ ఇన్‌చార్జి రమేష్‌బాబు, నియోజక వర్గ బీజేపీ ఇన్‌చార్జి మాదపాకుల శ్రీనివాసులు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు తిండి నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగాల కల్పనే టీడీపీ లక్ష్యం

నాన్నను గెలిపించాలంటూ ఉగ్ర తనయుడు ప్రచారం



కరపత్రాలను పంపిణీ చేస్తున్న జయసింహారెడ్డి

పీసీపల్లి, ఏప్రిల్ 5 : నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యమని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనసింహారెడ్డి తనయుడు జయసింహారెడ్డి చెప్పారు. మండలంలోని మురుగుమ్మి గ్రామంలో తండ్రికి మద్దతుగా టీడీపీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గడ్డం బాలసుబ్బయ్య, కసిరెడ్డి ఓబుల్‌రెడ్డి, వెంగళాయపల్లి, నేరేడుపల్లి సర్పంచ్‌లు కరణం తిరుపతయ్య, పల్లా మల్లికార్జున్, టీడీపీ యూత్‌నాయకుడు వడ్డెంపూడి వెంకట్, పెద్దిరెడ్డి క్రిష్ణారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు బలరాంరెడ్డి, ఎస్సీసెల్ నాయకుడు బద్దిపూడి ఎబినేజరు, గడ్డం విష్ణు, ఏనుగంటి నాగేంద్రబాబు, చినబ్రహ్మయ్య, బుజ్జిరెడ్డి, మాల్యాద్రి, హనుమారెడ్డి, గుడే నాగేశ్వరరావు, గోపిరెడ్డి నరసింహారెడ్డి, కొండపనాయుడు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

ఆర్డీవో జాన్‌ఇర్విన్

కనిగిరి, ఏప్రిల్ 5 : రానున్న ఎన్నికల్లో సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని, పీవో, ఏపీవోలుగా నియమితులైన వారు పూర్తిస్థాయిలో శిక్షణ పొందాలని కనిగిరి ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి పాలపర్తి జాన్‌ఇర్విన్ చెప్పారు. స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో శుక్రవారం నియోజకవర్గ స్థాయి పీవో, ఏపీవోల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమావళిని తుచ తప్పకుండా ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాధురి, ఆరుమండలాల తహసీల్దార్లు, మాస్టర్ రిసోర్స్ పర్సన్‌లు, శిక్షణ నోడల్ అధికారి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థినికి ప్రోత్సాహకం

పామూరు ఏప్రిల్ 5 : స్థానిక శ్రీ చైతన్య స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న వ్యాపారవేత్త కాకొల్లు వెంకటరత్నం(కేవీఆర్) గత ఏడాది 10వ పరీక్షల్లో 594 మార్కులతో రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంక్ సాధించిన పోకా జాహ్నవికి ప్రోత్సాహక నగదుగా రూ. 11,116 అందజేశారు. ప్రిన్సిపాల్, షేక్ జిలానిబాష. డీన్ నాగిశెట్టి కిశోర్ పాల్గొన్నారు.

ముద్దపాడులో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

పీసీపల్లి, ఏప్రిల్ 5 : మండలంలో మే నెలకు ముందే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఏప్రిల్ మొదటి వారంలోనే నిప్పులు కక్కుతున్నాడు. ఈనెల ఆరంభంలో రాష్ట్ర స్థాయిలోనే అత్యధికంగా పీసీపల్లిలో 42డిగ్రీల ఉష్ణోగ్రత నమోదై రికార్డు సృష్టించింది. గురువారం 43డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, శుక్రవారం ఏకంగా 45డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఇక మండలంలోని ముద్దపాడులో అత్యధికంగా 46డిగ్రీల ఉష్ణోగ్రత నమోదై రికార్డు సృష్టించింది.

దొనకొండ మండల వైసీపీకి మరో షాక్

దొనకొండ, ఏప్రిల్ 5 : దొనకొండ మండల వైసీపీకి ఊహించని మరో షాక్ తగిలింది. మొన్న వైసీపీ మండల కన్వీనర్ కందుల నారపురెడ్డి, మండల వైస్ ఎంపీపీ-1 వడ్లమూడి వెంకటేశ్వర్లు ఒంగోలులో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి తనయుడు రాఘవరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. నిన్న ప్రస్తుత వైసీపీ జడ్పీటీసీ సభ్యుడు మురికిపూడి సుధాకర్, పోలేపల్లి ఎంపీటీసీ సభ్యుడు జాన్‌మార్క్‌లు మాగుంట శ్రీనివాసులరెడ్డి, గొట్టిపాటి లక్ష్మీల సమక్షంలో దర్శిలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. రానున్న రెండు రోజుల్లో వైసీపీకి చెంది వివిధ పదవుల్లో ఉన్న మరికొందరు దొనకొండలో కూటమి అభ్యర్థి డాక్టర్ లక్ష్మీ సమక్షంలో టీడీపీలో చేరనున్నట్లు మండలంలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది.

లక్ష్మీపురంలో టీడీపీ అభ్యర్థి లక్ష్మీకి ఘనస్వాగతం

దొనకొండ, ఏప్రిల్ 5 : మండలంలోని లక్ష్మీపురంలో గ్రామ పెద్దల నేతృత్వంలో రామాలయ ప్రతిష్ఠ వేడుకలలో దర్శి టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ లక్ష్మీ శుక్రవారం పాల్గొన్నారు. తొలుత ఆమెకు గ్రామ సర్పంచ్ వల్లపునేని ఆదినారాయణ నేతృత్వంలో ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత మహిళలందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో తనకు సహకరించి గెలిపిస్తే అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు వీరపనేని వెంకన్న చౌద రి, పత్తి వెంకటేశ్వర్లు, పిరికిటి రమణయ్య, వల్లపునేని శ్రీను, పత్తి సుబ్బారావు, వల్లపునేని లక్ష్మీనారాయణ, కామేపల్లి నారాయణమ్మ, తాండ్ర వెంకటేశ్వర్లు, దుగ్గెంపూడి కోటేశ్వరరావు, వీరాంజనేయలు పాల్గొన్నారు.



గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో దర్శికి చెందిన వైసీపీ కుటుంబాల వారు



లక్ష్మీపురంలో టీడీపీ అభ్యర్థి లక్ష్మికి స్వాగతం పలుకుతున్న ప్రజలు

ఘన సన్మానం : నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ లక్ష్మీ మొట్టమొదటిసారిగా దొనకొండకు రావడంతో స్థానిక కార్యాలయంలో మండలపార్టీ అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు నేతృత్వంలో సన్మానించారు. టీడీపీ నాయకులు మేడి వెంకటేశ్వర్లు పత్తి వెంకటేశ్వర్లు, మన్నెం గాలెయ్య, కొత్తం రఘునాథరెడ్డి, విప్పర్ల లక్ష్మీరావ్, కొమ్మతోటి సుబ్బారావు, దుగ్గెంపూడి చెంచయ్య, పరుచూరి రామలింగయ్య, యరగొర్ల బసవయ్య, షేక్ తోహిత్, కుందుర్తి లక్ష్మణ్ పాల్గొన్నారు.

పలువురు వైసీపీ వర్గీయులు టీడీపీలో చేరిక

దర్శి, ఏప్రిల్ 5 : నియోజకవర్గంలో పలు చోట్ల వైసీపీ వర్గీయులు టీడీపీలో చేరుతున్నారు. తాజాగా ముండ్లమూరు మండలం రావిపాడు ఎస్సీ కాలనీకి చెందిన 15 కుటుంబాల వారు టీడీపీఉమ్మడి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆమె భర్త డాక్టర్ లలిత్‌సాగర్ ఆధ్వర్యంలో శుక్రవారం టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ఆరాచక పాలన పట్ల విసుగుచెంది టీడీపీలో చేరుతున్నామన్నారు.

దర్శి టీడీపీలో పెరిగిన జోష్

కూటమి ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి రాకతో విజయంపై ధీమా

దర్శి, ఏప్రిల్ 5 : దర్శి టీడీపీలో జోష్ పెరిగింది. టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గురువారం భారీ ర్యాలీ, భారీ బహిరంగ సభ దర్శిలో నిర్వహించి అట్టహాసంగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన విషయం తెలిసిందే. బహిరంగ సభ, ర్యాలీలో ఊహించని విధంగా వేలాది మంది టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అదే జోష్‌తో శుక్రవారం పలు ప్రాంతాలలో ముమ్మరంగా పర్యటించారు. దొనకొండ మండలం పడమర లక్ష్మీపురంలోని సీతారామస్వామి ఆలయ ధ్వజ స్తంభం ప్రతిష్ఠలో పాల్గొన్నారు. అక్కడ ప్రజలు వారికి బ్రహ్మరథం పట్టారు. అనంతరం దర్శిలోని పార్టీ కార్యాలయంలో అనేక గ్రామాల నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ముండ్లమూరు మండలం రావిపాడు ఎస్సీ కాలనీకి చెందిన 15 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. అంతకు ముందు దొనకొండ మండలలో జడ్పీటీసీ సభ్యులు మరికొంతమంది ముఖ్య నాయకులు టీడీపీలో చేరిన విషయం తెలిసిందే. టీడీపీలోకి వలసలు జోరుగా పెరుగుతుండడంతో క్యాడర్ మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాలు కూటమిలోని మూడు పార్టీలు సమష్టిగా నిర్వహిస్తూ ముందుకు సాగుతుండటంతో విజయంపై ధీమా వ్యక్తం చేస్తున్నారు.



దర్శి సభకు హాజరైన అశేష జనవాహిని(ఫైల్)

దళిత వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి, ఏప్రిల్ 5: దళిత వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్ అని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి చెప్పారు. జగ్జీవన్‌రావ్ 116వ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక సీఐ కార్యాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుల్లాబాలబాబు, మురహరి నరసయ్య, తమ్మినేని వెంకటరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఫిరోజ్, కాసుల శ్రీరాంయాదవ్, పెన్నా చిననాగయ్యయాదవ్, గండికోట రమేష్, చిలకపాటి లక్ష్మయ్య, షేక్ నజిముద్దీన్, తిరుపాలు, కేవీఎస్ గౌడ్, దశరథ, తెలుగు మహిళలు మాజీ కౌన్సిలర్ షేక్ వాజిదాబేగం, దొరసాని, స్వప్న, తులసి, అమ్ములమ్మ, ఫాతిమా, సమీరా, నారాయణమ్మ, వెంకటలక్ష్మమ్మ, ధనలక్ష్మీ పాల్గొన్నారు.

బహుజనులకు మార్గదర్శి జగ్జీవన్‌రామ్

పామూరు ఏప్రిల్ 5 : భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ బహుజనులకు మార్గదర్శిగా నిలిచారని టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు చెప్పారు. జగ్జీవన్‌రావు 116వ జయంతి వేడుకలను టీడీపీ, సీపీఐ, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సయ్యద్ మౌలాలి, ప్రభాకర్, సుబ్బారావు, షేక్ సత్తార్ పాల్గొన్నారు. ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు ప్రకాశంమోషే, యడ్ల ప్రభాకర్ పాల్గొన్నారు.



దొనకొండలో జగ్జీవన్‌రావ్‌కు నివాళి అర్పిస్తున్న టీడీపీ నేతలు

దర్శిలో...

దర్శి, ఏప్రిల్ 5 : దివంగంత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రావ్ జయంతి వేడుకలను దర్శిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి దర్శి టీడీపీ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆమె భర్త డాక్టర్ లలిత్ సాగర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మండలపు వెంకటరావు, వీరపునేని రంగా, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కురిచేడులో...

కురిచేడు, ఏప్రిల్ 5 : బాబు జగ్జీవన్‌రావ్ జయంతి వేడుకలు మండల టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలు కొనియాడారు.

వైసీపీ ఆధ్వర్యంలో..

దర్శి మాజీ ఎమ్మెల్యే వైసీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి వైసీపీ పార్టీ కార్యాయంలో జగజ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన అడుగు జాడల్లో అందరూ నడవాలని ఆయన చేసిన సేవలను గుర్తించాలని కోరారు.







సిద్ధం చేస్తున్న హెలిప్యాడ్

నేడే ప్రజాగళం

- క్రోసూరు, సత్తెనపల్లిలో సభలు
- చంద్రబాబు పర్యటనకు భారీ ఏర్పాట్లు
- నేడు టీడీపీలో చేరనున్న ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

నరసరావుపేట, క్రోసూరు, ఏప్రిల్ 5: ఎన్నికల శంఖారావం పూరించేందుకు శనివారం టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పల్నాడులో అడుగుపెట్టనున్నారు. పెదకూరపాడు, సత్తెనపల్లి నియోజకవర్గాలో జరిగే ప్రజాగళం సభలు, రోడ్‌షోల్లో టీడీపీ అధినేత పాల్గొననున్నారు. ఈ క్రమంలో టీడీపీ నాయకులు చంద్రబాబు పర్యటనకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. పసుపు తోరణాలు, బ్యానర్లు, ఫ్లెక్సీలతో చంద్రబాబు పర్యటన ప్రాంతాలను టీడీపీ నాయకులు అలంకరించారు. క్రోసూరు, సత్తెనపల్లిలో ప్రజాగళం బహిరంగ సభలకు ఏర్పాట్లు చేశారు. క్రోసూరు ఎన్టీఆర్ సెంటర్‌లో జరిగే సభ ఏర్పాట్లను పెదకూరపాడు అభ్యర్థి భాష్యం ప్రవీణ్ పర్యవేక్షిస్తున్నారు. క్రోసూరులోని పశువుల ఆస్పత్రి వెనుక ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుంచి ప్రధాన రహదారి వరకు చంద్రబాబు ప్రయాణించే వాహనం రావడానికి వీలుగా ప్రత్యేకంగా రోడ్డును నిర్మించారు. క్రోసూరులో సభ అనంతరం ఎర్రబాలెం, పీసపాడు, రెంటపాళ్ల వరకు మోటారు బైక్‌లతో ర్యాలీ ఉంటుందని భాష్యం ప్రవీణ్ తెలిపారు. సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల నుంచి చంద్రబాబుకు ఘనంగా స్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణులు సిద్ధమయ్యాయి. సత్తెనపల్లిలోని ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో జరిగే ప్రజాగళం సభ ఏర్పాట్లను టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ పర్యవేక్షిస్తున్నారు. ప్రజాగళం విజయవంతంపై విస్తృత ప్రచారం చేశారు. సత్తెనపల్లిలోని 11, 12వ వార్డుల్లో తెలుగు మహిళలు ఇంటింటికీ వెళ్లి బొట్టుపెట్టి మహిళలను ఆహ్వానించారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి తన అనుచరులతో కలిసి సత్తెనపల్లిలో జరిగే సభలో చంద్రబాబు సమక్షంలో టీడీపీ కండువా కప్పుకోనున్నారు. ఆయన గురజాల నుంచి భారీ ర్యాలీగా సత్తెనపల్లికి వచ్చేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఆయా సభలకు ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, పార్టీ అభ్యర్థులు కన్నా లక్ష్మీనారాయణ, భాష్యం ప్రవీణ్, యరపతినేని శ్రీనివాసరావు, జీవీ ఆంజనేయులు, ప్రత్తిపాటి పుల్లారావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, డాక్టర్ చదలవాడ అరవిందబాబులతో పాటు కోడెల శివరాం, జనసేన, బీజేపీ, టీడీపీ ముఖ్య నేతలు హాజరు కానున్నారు.



సభకు రావాలని మహిళలకు బొట్టు పెట్టి ఆహ్వానిస్తున్న తెలుగు మహిళలు

ప్రజాగళం షెడ్యూల్..

చంద్రబాబు శుక్రవారం మధ్యాహ్నం పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నుంచి హెలికాప్టర్‌లో 2.55 గంటలకు క్రోసూరుకు చేరుకుంటారు. పశువుల ఆస్పత్రి సెంటర్‌లోని హెలిప్యాడ్ నుంచి 3.10 గంటలకు సభా ప్రాంగణానికి చేరుకుంటారు. సభలో చంద్రబాబు ప్రసంగిస్తారు. 5.15 గంటలకు వేదిక నుంచి కారులో సత్తెనపల్లిలోని ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌కు 6 గంటలకు చేరుకుంటారు. అక్కడ సభలో ప్రసంగిస్తారు. అనంతరం రాత్రి బస కోసం వెంకటేశ్వర గ్రాండ్ కల్యాణ మండపానికి చేరుకుంటారు. ఈ సందర్భంగా అభ్యర్థులతో నియోజకవర్గాల వారీగా ఎన్నికల తీరుపై చంద్రబాబు సమీక్షించనున్నారు.



ఫైర్..డే

- భానుడి భగభగ
- 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- సాధారణం కన్నా 10 డిగ్రీలు అధికం
- ఉమ్మడి జిల్లా అంతటా సూర్య ప్రతాపం

ఉష్ణోగ్రత డిగ్రీలలో..

రెంటచింతల	45
మాచర్ల	45
వినుకొండ	45
గురజాల	45
దాచేపల్లి	45
నరసరావుపేట	44
పిడుగురాళ్ళ	44
వినుకొండ	43
సత్తెనపల్లి	43
చిలకలూరిపేట	43



నిర్మానుష్యంగా నరసరావుపేటలోని పల్నాడు రోడ్డు

నరసరావుపేట, రెంటచింతల, ఏప్రిల్ 5: భానుడు భగభగలతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఏప్రిల్ నెల ఆరంభంలోనే 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మే నెలను తలపించే రీతిలో ఎండలు ఉన్నాయి. 9 గంటల నుంచి వేడి తీవ్రత కనిపిస్తోంది. రానున్న వారం రోజులు ఇదే స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఇప్పుడే ఎండ తీవ్రత ఈ స్థాయిలో ఉంటే మేలో పరిస్థితి ఎలా ఉంటుందోనన్న భయాందోళనల్లో ప్రజలున్నారు. ఎండ వేడిమి, ఉక్కపోతలతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇళ్లలో నుంచి బయటకు వచ్చే సాహసం చేయడంలేదు. అత్యవసర పనులకు మాత్రమే బయటకు వస్తున్నారు. గత ఏడాది ఇదే రోజున 35 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. సాధారణం కన్నా 10 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రత నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. రెంటచింతల, నరసరావుపేట ప్రాంతాల్లో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక ఎండకు పేరుగాంచిన రెంటచింతలలో శుక్రవారం అత్యధిక పగటి ఉష్ణోగ్రత 43.5 డిగ్రీలుగా నమోదైనట్లు జంగమహేశ్వరపురం వాతావరణ కేంద్రం పీటీవో భానుప్రసాద్ చెప్పారు. ఈ ఏడాది ఇప్పటి వరకు ఇదే ఎక్కువన్నారు. గాలిలో తేమ శాతం తగ్గిపోవడంతో ఎండ తీవ్రత ఎక్కువైంది. నిత్యం వందల మందితో కోలాహలంగా కనిపించే ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని పలు ప్రధాన రహదారులు ఉదయం పదిగంటలకే నిర్మానుష్యంగా మారాయి.

జాగ్రత్తలు అవసరం..

పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ఇంటి నుంచి బయటకు వచ్చే సమయంలో కనీస జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. ఎండలో బయటకు వెళ్లే వారు రక్షణగా గొడుగు వాడితే మంచిదంటున్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల్లోపు సాధ్యమైనంత వరకు ఇంటి నుంచి బయటకు రాకూడదని హెచ్చరిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే ముక్కు, చెవులకు వస్త్రం చుట్టుకోవడం మంచిది. చిన్నారులు, వృద్ధులు అత్యవసర మైతే తప్ప బయటకు రావద్దని, క్షేత్రస్థాయిలో పనిచేసే వారు తగిన జాగ్రత్త పాటించాలని చెబుతున్నారు. నీటిని ఎక్కువగా తాగాలని, మజ్జిగ కొబ్బరి నీళ్ల పండ్ల రసాలు తీసు కోవాలని సూచిస్తున్నారు. ద్విచక్రవాహనంపై ఎక్కువ దూరం ప్రయాణించడం అంత మంచిది కాదని హెచ్చరిస్తున్నారు.



నిర్మానుష్యంగా రెంటచింతల ప్రధాన రహదారి

ఉపాధ్యాయ సంఘాల..

నేతలకు ఎర!



- ఓట్ల కోసం అధికార పార్టీ ఉపాధ్యాయులకు ఆత్మీయ గాలం
- ఆత్మీయ సమావేశాల పేరుతో భారీ నజరానాలు
- పల్నాడులో ఓ సంఘానికి 10 సెంట్ల స్థలం కేటాయింపు
- భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే, జిల్లా అత్యున్నత అధికారి
- గుంటూరు జిల్లాలో ఓ ఎమ్మెల్యే రూ. 5లక్షలు నిధులు
- సంఘం ముసుగులో ఎన్నికల్లో పాల్గొనే ఉపాధ్యాయుల జాబితా సేకరణ
- ఉపాధ్యాయుల సమాచారం అధికార పార్టీ గుప్పిట్లోకి..

గుంటూరు(విద్య), ఏప్రిల్5: ఇప్పటి వరకు ఉపాధ్యాయుల్ని పూచిక పుల్లతో సమానంగా చూసిన అధికార పార్టీ నేతలు ఓట్ల కోసం కొత్త నాటకం ప్రారంభించారు. రహస్యంగా ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేస్తూ నజరానాలు, నోట్లతో ఎరవేస్తున్నారు. సంఘాలకు చెందిన ప్రధాన నాయకులకు ఇప్పటికే భారీమొత్తంలో ముట్టచెప్పినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో రోజు ఏదో ఒక చోట ఉపాధ్యాయులు, సంఘాల నేతలతో ద్వితీయ, తృతీయ శ్రేణి నేతలు ఆత్మీయ సమావేశాలు పెడుతున్నారు. మరోవైపు ఎన్నికల ముందే రహస్యంగా ఓ సంఘానికి 10 సెంట్ల స్థలం కేటాయించడం దీని భూమి పూజ కోసం జిల్లా అత్యున్నత అధికారి, ఎమ్మెల్యే రావడం, ఆ సంఘం ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయుల జాబితాను అధికారపార్టీ నేతల చేతుల్లో పెట్టడం వంటి ఘటనలు ఉమ్మడి జిల్లాలో కలకలం సృష్టిస్తున్నాయి.

ఉమ్మడి జిల్లాలో దాదాపు ప్రభుత్వ, జడ్పీ, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు 16వేల మందికిపైగా ఉన్నారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల్లో ఉపాధ్యాయులకు ప్రభుత్వం చేసింది ఏమీ లేకపోగా యాప్‌ల పేరుతో నిత్యం వేధింపులకు గురిచేసింది. ఇప్పటికే సంఘాల నాయకులపై అనేక కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. దీనికితోడు ముఖ్య కార్యదర్శి హోదాలో పాఠశాలల్లో ప్రవీణ్‌ప్రకాశ్ చేసిన హడావిడి, ఉపాధ్యాయులతో ఇష్టారాజ్యంగా వ్యవహరించిన తీరు తెలిసిందే. దీంతో ఉపాధ్యాయుల్లో దాదాపు 90శాతంపైగా ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈనేపథ్యంలో వారిని మంచి చేసుకునేందుకు పార్టీ నాయకులు రంగంలోకి దిగారు.

ఎన్నికల కోడ్ నేపథ్యంలో సంఘాలకు చెందిన ప్రధాన నాయకులను ఎమ్మెల్యేలు కలవకుండా ద్వితీయ శ్రేణి నేతలతో రహస్యంగా ఫోన్‌లోనే టచ్‌లోకి వస్తున్నారు. ప్రభుత్వంపై ఉన్న కోపం స్థానికంగా మా మీద చూపవద్దని ఈసారి తమకే ఓట్లు వేయాలని ఎమ్మెల్యేల చేత సంఘాల నాయకులకు ఫోన్ చేయిస్తున్నారు. జిల్లాలో ఓ సంఘానికి ఓ ఎమ్మెల్యే అభ్యర్థి రూ. 5లక్షల వరకు నిధులు సమకూర్చారు. ఈ సంఘానికి చెందిన రాష్ట్రస్థాయి మాజీ నేతకు ఈ మొత్తం అందినట్లు ప్రచారం సాగుతోంది. దీంతో గతంలో ప్రభుత్వంపై బహిరంగానే విరుచుకుపడే ఈ నేత ఇప్పుడు పెద్దగా స్పందించడం లేదు. ఈ సంఘం నాయకులు ఉమ్మడి జిల్లాలో ప్రతి నియోజకవర్గం ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులతో టచ్‌లో ఉంటూ లక్షల్లో సంఘానికి నిధులు సమకూర్చేపనిలో ఉన్నారు. పల్నాడు జిల్లాలో ఎన్నికల నోటిఫికేషన్ జారీకి ముందు ప్రభుత్వానికి చెందిన రూ.లక్షల విలువైన 10సెంట్ల స్థలాన్ని ఎటువంటి ఉత్తర్వులు లేకుండా ఓ సంఘానికి కట్టబెట్టారు. పల్నాడులో విద్యాశాఖకు చెందిన ఉన్నత అధికారి ఒకరు ఎన్నికల సెల్ పేరుతో కార్యాలయంలో అనధికారికంగా ఓ విభాగం ప్రారంభించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయుల జాబితాలు ఎప్పటికప్పుడు పార్టీ నాయకులకు చేరవేసే పనిలో ఆయన నిమగ్నమై ఉన్నట్లు సమాచారం.

ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయుల జాబితాను కొన్ని సంఘాలు రహస్యంగా సేకరించినట్లు సమాచారం. దీనిని అధికార పార్టీ నేతలకు చేరవేసి భారీ స్థాయిలో లబ్ధి పొందుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. బాపట్ల జిల్లాలో సైతం ఓ రెండు సంఘాలు అనధికారికంగా అధికార పార్టీ సేవలో తరిస్తున్నాయి.



బాబుజగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా అధికారులతో కలిసి ఆయన చిత్ర పటానికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా పుష్పాంజలి ఘటించారు. ఎస్సీల సంక్షేమం, కార్మికుల అభ్యున్నతికి బాబుజగ్జీవన్‌రాం విశేష కృషి చేశారని కీర్తించారు.

కాడిపడేస్తోన్న ఇన్‌చార్జిలు



- తాడేపల్లి పెద్దల వద్ద కొందరి పంచాయితీ
- ఈసీ చర్యలతో అధికార దుర్వినియోగంపైనా ఆశలు గల్లంతు
- వైసీపీ నుంచి టీడీపీలోకి పెద్ద ఎత్తున చేరికలు

బాపట్ల, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): పాలకపార్టీ పరిస్థితి జిల్లాలో రోజురోజుకూ దిగజారుతోంది. అధికార దుర్వినియోగంపైనే ఆశలు పెట్టుకున్న వైసీపీకి ఎన్నికల కమిషన్ ఇచ్చే షాకులతో తలబొప్పికడుతోంది. మరోవైపు వైసీపీ ద్వితీయశ్రేణి నేతలతో పాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున టీడీపీలోకి చేరుతున్నారు. ఈ చేరికలను ఆపడానికి వైసీపీ నేతలు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడంలేదు. ఇక పలు నియోజకవర్గాల్లో ఇన్‌చార్జిలకు మాజీల నుంచి సహకారం అందడంలేదు. దీంతో గెలుపుపై ఉన్న దింపుడు కళ్లం ఆశలు ఆవిరైపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో కొందరు ఇన్‌చార్జిలు కాడి పడేయడానికి సిద్ధమైనట్లు సమాచారం. అంతేగాక తాము బరిలోనే ఉండమని అధిష్ఠానానికే తేల్చిచెప్పిట్లు సమాచారం. ప్రజాభిప్రాయంతో సంబంధం లేకుండా కేవలం వ్యవస్థల దుర్వినియోగంతో ఎన్నికల గండం గట్టెక్కుతామనే ధీమా నిన్నమొన్నటి వరకు వైసీపీ నేతల్లో ఉంది. అయితే ఎన్నికల కమిషన్ కొరడా ఝుళిపిస్తుండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. అధికారపార్టీ నేతల సేవలో తరించిన అధికారులు కూడా చేతులెత్తేశారు. పార్టీ పదవుల్లో ఉన్న వారితో పాటు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిదులు కూడా టీడీపీ బాట పడుతున్నారు. మార్టూరుకు చెందిన వైసీపీ నేతలు టీడీపీలో చేరే క్రమంలో వారిని ఆపడానికి ఇన్‌చార్జి చేసిన ప్రయత్నాలు పాలక పార్టీ దీనావస్థకు అద్దం పడుతున్నాయి. గడచిన నెల రోజుల వ్యవధిలో వైసీపీలో కీలకంగా వ్యవహరించే ద్వితీయశ్రేణి నేతలు దాదాపు 250 మంది టీడీపీలో చేరారు. జిల్లాలోని ఓ నియోజకవర్గ వైసీపీ నూతన ఇన్‌చార్జి తాజాగా జిల్లా రీజినల్ కో ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డిని తాడేపల్లిలో కలిసి తాను పోటీ చేయలేనని తేల్చిచెప్పినట్లు తెలుస్తోంది. ఈ మాటలతో కంగుతిన్న కో ఆర్డినేటర్ సదరు నేతకు సర్దిచెప్పి నియోజకవర్గానికి పంపించినట్లు సమాచారం. మరో నేత వెళ్లి మాజీ ఇన్‌చార్జి నుంచి తనకు సహకారం అందడం లేదని, ఇన్‌చార్జి బాధ్యతల నుంచి తప్పుకుంటానని తాడేపల్లి పెద్దల ముందు వాపోయారు. మాజీ ఇన్‌చార్జిని పిలిపించి ఇద్దరి మధ్య సయోధ్య కుదిర్చి పంపించినట్లు తెలుస్తోంది. ఇలాంటి పంచాయితీయే గతంలోనూ జరగ్గా అధిష్ఠానం ముందు సరేనన డం, నియోజకవర్గంలో మాత్రం అసమ్మతి బావుటా ఎగురవేయడం జరుగుతూ వస్తోంది.

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (సాయంత్రం) 6.26(శనివారం)

సహారీ (ఉదయం) 4.42 (ఆదివారం)

నేతలతో సమావేశంతో సరి..

తాజాగా వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి జిల్లా పర్యటనకు వచ్చారు. ముందే నిర్ణయించుకున్న షెడ్యూల్ ప్రకారం రేపల్లె, బాపట్ల, వేమూరులో ద్వితీయ శ్రేణినేతలతో ఆయన సమీక్ష చేయాలి. అయితే వారి నుంచి నిరసనలు ఎదురవుతాయనే భయంతో ఎంపిక చేసిన కొంతమంది నాయకులతో మొక్కుబడిగా సమావేశంతో సరిపెట్టారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ కో ఆర్డినేటర్ తమ నియోజకవర్గానికి వచ్చి కలవకుండా వెళ్లడంపై నాయకులు మండి పడుతున్నారు.

పర్చూరు.. ప్రత్యేకం

- రాజకీయ చైతన్యానికి ప్రతీక
- ఉద్దండులు పోటీ చేసిన నేలగా ప్రసిద్ధి

రాజకీయ చైతన్యానికి ప్రతీక.. ఉత్కంఠ పోరుకు కేంద్రం.. ఉద్దండులు పోటీ చేసిన ప్రాంతం.. ఇలా ఎన్నో ప్రత్యేకతలను పర్చూరు నియోజకవర్గానికి ఉన్నాయి. రాష్ట్రస్థాయిలో విశిష్టతను సంతరించు కున్న పర్చూరు నియోజకవర్గం నూతనంగా ఏర్పాటైన బాపట్ల జిల్లాలో ఒకటిగా ఉంది. ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలో గతంలో ఉన్న ఈ నియోజకవర్గం 1955లో ఏర్పాటైంది. పర్చూరులో ఇప్పటికి పది హేను సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా కాంగ్రెస్ ఏడు సార్లు, టీడీపీ ఆరు సార్లు, సీపీఎం ఒకసారి, స్వతంత్ర అభ్యర్థి ఒకసారి ఎన్నికయ్యారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇక్కడి నుంచి టీడీపీ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, వైసీపీ తరపున యడం బాలాజీ బరిలో ఉన్నారు.

మొత్తం ఓటర్లు : 2,25,770

పురుషులు: 1,10,256

స్త్రీలు : 1,15,508

ఇతరులు : 6

పర్చూరు, ఏప్రిల్ 5: పర్చూరు నియోజకవర్గం ఆది నుంచి కమ్యూనిస్టుల కోటగా ఉండేది. అయితే తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత కమ్యూనిస్టుల ప్రాభవం తగ్గిపోయింది. తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలు నెగ్గుతూ వచ్చాయి. ఇక్కడ నెగ్గి మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. ఆయన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు అల్లుడిగా, నారా చంద్రబాబు నాయుడికి తోడల్లుడిగా రాష్ట్ర రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారు. ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో మార్టూరు, యద్దనపూడి, పర్చూరు, కారంచేడు, ఇంకొల్లు, చిన గంజాం మండలాలు ఉన్నాయి.





నెహ్రూ మెచ్చిన కొల్లా రామయ్య..

పర్చూరు మండల పరిధిలోని నాగులపాలేనికి చెందిన 19 ఏళ్ల ప్రాయంలో కొల్లా రామయ్య భారత జాతీయ కాంగ్రెస్ తరపున పోటీచేసి కమ్యూనిస్టు యోధుడు కొల్లా వెంకయ్యను ఓడించారు. కమ్యూనిస్టు ప్రభావం ఉన్న తరుణంలో అంతటి ఉద్దండుని ఓడించిన కొల్లా దేశ రాజకీయాల్లో సంచలనంగా మారారు. అప్పటి ప్రధానిగా ఉన్న నెహ్రూ కొల్లా రామయ్యను ప్రత్యేకంగా అభినందించారు.

తొలి మహిళా ఎమ్మెల్యే లక్ష్మీపద్మావతి

పర్చూరు నియోజకవర్గంలో 1999 సాధారణ ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు జాగర్లమూడి పద్మావతి టీడీపీ తరపున పోటీచేసి విజయం సాధించారు. దీంతో ఆమె నియోజకవర్గంలో తొలి మహిళా ఎమ్మెల్యేగా గుర్తింపు పొందారు. దీంతో పాటు ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలో తొలి మహిళా మంత్రిగా మరో గుర్తింపు పొంది పర్చూరు ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో చాటారు.

సంవత్సరం	విజేత	పార్టీ	ఓటమి	పార్టీ	మెజార్టీ
1955	కొల్లా రామయ్య	కాంగ్రెస్	కొల్లా వెంకయ్య	సీపీఐ	5,501
1962	ఎన్. వెంకటస్వామి	సీపీఐ	ఎం. నారాయణరావు	కాంగ్రెస్	8,057
1967	గాదె వెంకటరెడ్డి	కాంగ్రెస్	ఎన్ వెంకటస్వామి	సీపీఐ(ఎం)	10,427
1972	ఎం. నారాయణరావు	స్వతంత్రం	గాదె వెంకటరెడ్డి	కాంగ్రెస్	310
1978	ఎం నారాయణరావు	కాంగ్రెస్(ఐ)	గాదె వెంకటరెడ్డి	జనతా	4,937
1983	దగ్గుబాటి చౌదరి	టీడీపీ	గాదె వెంకటరెడ్డి	కాంగ్రెస్	6,614
1985	దగ్గుబాటి వెంకటేశ్వరరావు	టీడీపీ	గాదె వెంకటరెడ్డి	కాంగ్రెస్	1,077
1989	దగ్గుబాటి వెంకటేశ్వరరావు	టీడీపీ	గాదె వెంకటరెడ్డి	స్వతంత్రం	6,828
1991	గాదె వెంకటరెడ్డి	కాంగ్రెస్	దామచర్ల ఆంజనేయులు	టీడీపీ	10,427
1994	గాదె వెంకటరెడ్డి	కాంగ్రెస్	బత్తుల బ్రహ్మారెడ్డి	టీడీపీ	2,202
1999	జాగర్లమూడి లక్ష్మీపద్మావతి	టీడీపీ	గాదె వెంకటరెడ్డి	కాంగ్రెస్	2,209
2004	దగ్గుబాటి వెంకటేశ్వరరావు	కాంగ్రెస్	బాచిన చెంచుగరటయ్య	టీడీపీ	15,546
2009	దగ్గుబాటి వెంకటేశ్వరరావు	కాంగ్రెస్	గొట్టిపాటి నరసింహారావు	టీడీపీ	2,960
2014	ఏలూరి సాంబశివరావు	టీడీపీ	గొట్టిపాటి భరత్ కుమార్	వైసీపీ	10,775
2019	ఏలూరి సాంబశివరావు	టీడీపీ	దగ్గుబాటి వెంకటేశ్వరరావు	వైసీపీ	1,647

నియోజక వర్గంలో సామాజిక వర్గాల ఓట్లు

కమ్మ	50,000
మాల	28,955
మాదిగ	20,537
కాపులు	21000
ముస్లిం	20300
రెడ్డి	18000
యాదవ	11200
వడ్డెర	8470
రజక	6610
వైశ్య	5652
జాలరి	4863
ఎరుకుల	3619
యానాది	3562
కుమ్మరి	2785
పద్మశాలీలు	2175
నాయీబ్రాహ్మణ	1915
గౌడ	1588
విశ్వబ్రాహ్మిణ్	1585
క్షత్రియ	1415
బ్రాహ్మిణ్	1375
నాయిక్	1311
నూర్‌బాషాలు	944
జంగాలు	940
వాల్మీకిబోయ	863
చెంచులు	660
ముదిరాజులు	500
ఇతరులు	4,972


జిల్లాలో ఈసారి జరగనున్న అసెంబ్లీ, పార్ల మెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేనా అన్న అనుమానాలు వివిధ వర్గాల ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. అటు రాష్ట్రంలో అరాచక పాలన, ఇటు జిల్లాలో అధికార పార్టీ వ్యవహరించిన తీరుతో ప్రజలలో ఆందోళన వ్యక్తం అవుతోంది. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో మూడొంతులకు పైగా సమస్యాత్మకమైనవిగా ఇప్పటికే జిల్లా ఎన్నికల నిర్వహణ యంత్రాంగం గుర్తించింది. ఈ నేపథ్యంలో మే 13న జరగనున్న సాధారణ ఎన్నికలు శాంతియుత వాతావరణలో నిర్వహించడం జిల్లా యంత్రాంగానికి కత్తిమీద సాములాగే కనిపిస్తోంది. అటు పోలీసులు, ఇటు అధికార యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తేనే ఈ సమస్యను అధిగమించే అవకాశం ఉంది.

పోలీసుల కవాతు



వైసీపీ నేతలకు జీ హుజూర్

రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని ప్రత్యర్థి పార్టీలు, ప్రశ్నించే వ్యక్తులపై తీవ్ర నిర్బంధాన్ని కొనసాగించింది. ఈ విషయంలో పోలీసు శాఖ తీవ్ర విమర్శలు పాలవుతున్నా ఉన్నతాధికారులు ఏమీ పట్టించుకోకుండా అధికార వైసీపీ నేతలకు జీహుజూర్ అంటూ పనిచేస్తున్నారు. రాష్ట్రంలో అనేక సంఘటలను అందుకు దర్పణం పట్టగా జిల్లాలోను అలాంటి పరిస్థితి ఉంది. వైపాలెంలో స్థిరాస్తి వ్యాపారి ఆదినారాయణ హత్య, ఒంగోలులో సుబ్బారావు గుప్తాపై వైసీపీ నేతల దాడి, దోర్నాల మండలంలోని సర్పంచ్ భర్త హత్య, తర్లుపాడు మండలంలో అక్రమ గ్రావెల్ తవ్వకాలపై ప్రశ్నించిన యువకునిపై దాడి, ఎస్.ఎన్‌పాడు మండల కార్యాలయంలోనే తహసీల్దార్‌పై వైసీపీ నేత వీరంగం, సీఎస్‌పురం మండలంలో ఉపాధి పథకంలో అక్రమాలపై నిలదీసిన పాస్టర్‌ను అంతమొందించడం, బేస్తవారపేట మండలంలో పారిశుధ్య సమస్యపై నిలదీసిన జనసేన కార్యకర్త బలవన్మరణంతో పాటు అనేకచోట్ల అక్రమకేసులు అందుకు నిదర్శనం, ఇక కొండపి నియోజకవర్గంలో వైసీపీ నేతలు బరితెగించి టీడీపీ ఎమ్మెల్యే డాక్టర్ స్వామిపై దాడులకు సైతం ప్రయత్నించారు. ఈ కేసులు అన్నింటిలోను పోలీసు శాఖ వైసీపీ వారికి కొమ్ము కాసిందిన్న విమర్శలు సర్వత్రా వినిపించాయి.



మూడొంతులకుపైగా సమస్యాత్మకమే!

2183 కేంద్రాలలో 1,661 అవే

ప్రశాంత పోలింగ్‌పై ప్రజల్లో అనుమానాలు

వైసీపీ ప్రభుత్వ తీరుపై ఆందోళన

జిల్లా యంత్రాంగానికి సవాల్‌గా ఎన్నికలు

అప్రమత్తతతోనే సాఫీగా ప్రక్రియ



ఒంగోలు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈసారి మూడొంతులకుపైగా పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. దీంతో యంత్రాంగానికి ఎన్నిక నిర్వహణ సవాల్‌గా మారనుంది. ఈ నేపథ్యంలో సాఫీగా ఎన్నికలు ఏ మేరకు అన్న అనుమానం ప్రజల్లో వ్యక్తమవుతోంది. గతంలోను ఎన్నికలకు ముందు, తర్వాత పోలింగ్ రోజున వివిధ ఘటనలు జరిగేవి. కొన్నేళ్ల క్రితం వాటి తీవ్రత అధికంగా ఉన్నా.. గత పది, పదిహేనేళ్లలో తగ్గాయి. చెదురు మదురు ఘటనలు తప్ప పెద్ద ఇబ్బందికరంగా ఏమీ లేవు. 2019 ఎన్నికలు సమయంలో వైపాలెం నియోజకవర్గంలోని ఒక్క కేంద్రంలో తప్ప ఎక్కడ రీపోలింగ్ జరగలేదు. అప్పట్లో జిల్లాపరిధిలో 670 సమస్యాత్మక కేంద్రాలే ఉన్నాయి. కాగా రానున్న ఎన్నికలలో సమస్యాత్మక కేంద్రాలే అధికంగా ఉన్నట్లు అధికారిక సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 18.11 లక్షల మంది ఓటర్లు ఉండగా 2,183 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. కాగా వాటిలో 1,661 కేంద్రాలు (76 శాతంపైగా) క్రిటికల్ (సమస్యాత్మక) కేంద్రాలుగా యంత్రాంగం గుర్తించారు. వాటిలో తీవ్ర సమస్యాత్మకమైనవి నాలుగు వంతు ఉండే అవకాశం ఉంటుంది. సాధారణంగా గతంలో జరిగిన ఎన్నికలలో కొట్లాటలు, హత్యలు జరిగిన ఘటనలు, ఒకే పార్టీ లేదా ఒకే అభ్యర్థికి 75శాతంపైగా ఓట్లు వచ్చినవి, ఒకవర్గం వారిని పోలింగ్‌కు రాకుండా అడ్డుకున్న పరిస్థితులు, ప్రత్యేకించి దళిత ఓటర్లకు ఆటంకం కలిగించే ఘటనలు చోటుచేసుకుంటే ఆ కేంద్రాను క్రిటికల్‌గా గుర్తిస్తారు. అలాంటి వాటిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటారు. పటిష్ఠ బందోబస్తు, ఇతర చర్యలతో స్వేచ్ఛగా, ప్రశాంతంగా ఓటర్లు పోలింగ్‌లో పాల్గొనేలా యంత్రాంగం చేయాలి. ఇందులో పోలీస్ పాత్ర అత్యంత కీలకం. అయితే ప్రస్తుత పరిస్థితులు, యంత్రాంగం, అధికారపార్టీ తీరుపై టీడీపీ అభ్యర్థుల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

సంతనూతలపాడు	204
ఎర్రగొండపాలెం	185
దర్శి	225
ఒంగోలు	207
కొండపి	225
మార్కాపురం	180
గిద్దలూరు	198
కనిగిరి	237

ఇద్దరు సీఐలపై ఏకంగా కోర్టులో కేసు

గిద్దలూరు మండలంలో మునయ్య అనే టీడీపీ కార్యకర్త హత్య ఉదంతం మరింత సంచలనం కలిగించింది. మునయ్యపై దాడి విషయంలో పోలీసుల తీరుపై టీడీపీ అభ్యర్థి అశోక్‌రెడ్డి మండిపడ్డారు. ఆ కేసు విషయంలో ఎన్నికల కమిషన్ కూడా సీరియస్ అయ్యింది. ఎస్పీ పరమేశ్వరరెడ్డి స్వయంగా ఎస్ఈసీ ఎదుట హాజరై వివరణ ఇవ్వాల్సి వచ్చింది. మరోవైపు ఒంగోలులో ఇద్దరు సీఐలపై టీడీపీ అభ్యర్థి జనార్దన్ కోర్టులో కేసు వేశారు. కొండపి నియోజకవర్గంలో వైసీపీ నుంచి పోటీ చేస్తున్న మంత్రి సురేష్ తనకు అనుకూలురుగా ఉండే పోలీస్ అధికారులకు పోస్టింగ్ వేయించుకున్నారని గతంలోనే ఎమ్మెల్యే స్వామి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఇతరచోట్ల కూడా ఇలాంటి ఆరాచకాలు ఉండగా గత ఏడాది కాలంలో ఆయా ప్రాంతాలలో ప్రత్యక్షంగా రాజకీయాలకు సంబంధం ఉన్న, అలాగే సంబంధం లేకుండా కూడా ఇతరత్రా 25కుపైగా మేజర్ సంఘటనలు జరిగినట్లు సమాచారం. అందులో కొండపి, వైపాలెం సెగ్మెంట్లలో అధికంగా ఉన్నాయి.

జిల్లా యంత్రాంగానికి సవాలే

జిల్లాలో మూడొంతులకుపైగా పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైనవి. దీంతో ఈసారి ఎన్నికలు శాంతియుతంగా జరగడం ఏ మేరకు అన్న అనుమానం అటు ప్రజల్లో, ఆందోళన ఇటు టీడీపీ వర్గీయుల నుంచి వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితులలో జిల్లా ఎన్నికల నిర్వహణ యంత్రాంగం మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం అధికంగా కనిపిస్తోంది. సాధారణ బందోబస్తు కాకుండా అదనపు బలగాల నియామకం, ముందస్తుగా నిఘా పెంపు, సమస్యాత్మకంగా లేదా వివాదాలు పెంచే వారిగా గుర్తింపు ఉండే వ్యక్తుల కదలికలు నియంత్రణ, పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్ల నియామకం, వీడియోగ్రఫీ, వెబ్‌కాస్టింగ్ వంటి చర్యలు తీసుకోవడంతోపాటు వాటికి విస్తృత ప్రచారం కల్పించి ఓటర్లకు భరోసా కలిగించాల్సిన అవసరం ఎంతో ఉంది.

బాబోయ్ ఎండలు

మండుతున్న పశ్చిమప్రాంతం

43డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు

గరిష్ఠంగా తిప్పాయపాలెంలో 43.51 డిగ్రీలు

ఒంగోలు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎండలు మండిపోతున్నాయి. వారంరోజులుగా రోజురోజుకు తీవ్రత పెరుగుతోంది. ప్రత్యేకించి పశ్చిమ ప్రాంతంలో మరింత దారుణంగా ఉన్నాయి. జిల్లాలో అత్యధిక ప్రాంతాలలో శుక్రవారం 41 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గరిష్ఠంగా మార్కాపురం మండలం తిప్పాయపాలెంలో ఏకంగా 43.5 డిగ్రీలు నమోదైంది. మధ్యాహ్నం 12గంటల నుంచి మూడు గంటల మధ్య చాలాచోట్ల 42 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ఈ సమయంలో గరిష్ఠంగా తిప్పాయపాలెంలో 43.51డిగ్రీలు నమోదు కాగా వై.చెర్లోపల్లిలో 43.48, వెలిగండ్లలో 43.44, పొన్నలూరు మండలం చెర్వుకొమ్ముపాలెంలో 43.18, బొట్లగుడూరులో 43.13, పునుగోడులో 43.09, పెద్దబొమ్మలాపురంలో 43.05, అమనిగుడిపాడులో 43.04 డిగ్రీలు నమోదైంది. అలాగే పెద్దారవీడు, తర్లుపాడు, అర్ధవీడు, గిద్దలూరు, కనిగిరి, పుల్లలచెరువు, కేకే మిట్ల, దొనకొండ, కురిచేడు, పొదిలి, దర్శి, చీమకుర్తి తదితర మండలాల్లో 42డిగ్రీలకుపైగా నమోదయ్యాయి. కాగా ఈ ఏడాది వర్షాలు తక్కువ కావడంతో భూమి చాలాప్రాంతాల్లో వేడెక్కింది. ఏప్రిల్ ఆరంభంలోనే ఎండలు మండిపోతుండటంతో నమోదైన ఉష్ణోగ్రతల కన్నా ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. ఈ పరిస్థితులతో జనం బెంబేలెత్తిపోతున్నారు. చాలాచోట్ల ఇంకా పంటలు పొలాల్లోనే ఉన్నాయి. దీంతో వ్యవసాయ పనులు చేసుకునే వారు, పశుపోషకులు ఇబ్బందిపడుతున్నారు. ఇదే పరిస్థితి ఈ ఏడాది వేసవి అంతా ఉండవచ్చన్న వాతావరణశాఖ సంకేతంతో ప్రజానీకం ఆందోళన చెందుతున్నారు.



నిర్మానుష్యంగా పీసీపల్లి

మరో 84 ఆవాసాలకు ట్యాంకర్లతో నీరు

అనుమతించిన ప్రభుత్వం.. ఇప్పటికే 58 చోట్ల సరఫరా

- 8న సాగర్ నీటి విడుదల

ఒంగోలు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : తాగునీటి కోసం అల్లాడుతున్న ప్రజానీకానికి కాస్తంత ఊరట లభించనుంది. తీవ్ర అవస్థలు పడుతున్న పశ్చిమప్రాంతంలోని 84 ఆవాసాలకు ట్యాంకర్లతో నీటి సరఫరా చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అలాగే ఎండిపోతున్న చెరువులను నింపేందుకు సాగర్ డ్యామ్ నుంచి ఈనెల 8న నీటి విడుదల చేయనున్నారు. సరైన వర్షాలు లేక భూగర్భజలాలు అడుగంటి బోర్లు వట్టిపోయి ఒకవైపు, చెరువులకు ఎప్పటికప్పుడు అరకొరగానే వస్తున్న సాగర్ నీటితో మరోవైపు జిల్లా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పశ్చిమ ప్రాంతంలో నీటి సరఫరాలో స్థానిక వైసీపీ నేతలు అక్రమాలకు పాల్పడటంతో గతనెల తొలివారంలో ట్యాంకర్లతో నీటి సరఫరా నిలిపివేసిన విషయం తెలిసిందే. దీంతో ఆ ప్రాంత ప్రజలు మరింత ఇబ్బందిపడ్డారు. ఆ పరిస్థితుల్లో సమస్య తీవ్రతను కలెక్టర్ దినేష్‌కుమార్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా గత నెల మూడవవారంలో 58 ఆవాసాలలో కేవలం తాగునీటికి రోజుకు ఒక్కొక్కరికి 15 లీటర్ల వంతున నీటి సరఫరాకు అనుమతి ఇచ్చారు. దానిపై తీవ్ర విమర్శలు రావడంతో అందులో 39చోట్ల రోజుకు 40లీటర్లు వంతున సరఫరా పెంచేలా ఉత్తర్వులు ఇచ్చారు. అయినప్పటికి చాలాచోట్ల నీటిఎద్దడి కొనసాగుతోంది. దీంతో మరో 84 ఆవాసాలలో ట్యాంకర్లతో నీటి సరఫరాకు అవసరంగా మార్చి 25న కలెక్టర్ ప్రభుత్వానికి లేఖ రాయగా అందుకు అనుమతి ఇస్తూ గురువారం రాత్రి ఉత్తర్వులు ఇచ్చింది. అందులో మార్కాపురం మండలంలో 19, తర్లుపాడులో 13, దోర్నాలలో 9, పెద్దారవీడులో 9, కేకేమిట్లలో 16 పొదిలిలో 16, పుల్లలచెరువులో 2, వైపాలెంలో మండలంలో ఒకటి ఉంది. తక్షణం ఆయా ప్రాంతాల్లో ట్యాంకర్లతో నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మర్దన్‌అలీ తెలిపారు.

రామతీర్థానికి ఒక టీఎంసీ ఇవ్వాలి

సాగర్ నీటి ఆధారంగా జిల్లాలో ఉన్న ఎస్ఎస్ ట్యాంకులు, చెరువులు, రామతీర్థం రిజర్వాయర్లు అడుగంటిపోయాయి. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతాల్లోని వారి దాహార్తిని తీర్చేందుకు ఈ నెల 8న సాగర్ డ్యామ్ నుంచి నీటిని విడుదల చేయనున్నారు. సాగర్ కుడికాలువ పరిధిలోని గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు ఐదు టీఎంసీల నీటిని విడుదల చేసేందుకు కేఆర్ఎంబీ అనుమతి ఇచ్చింది. ఈనెల 8న డ్యామ్ నుంచి ఆ నీటిని విడుదల చేయనుండగా జిల్లా సరిహద్దుకు 12వ తేదీకి చేరే అవకాశం ఉంది. దీంతో నీరు వృథా కాకుండా సమన్వయంతో పని చేసి చెరువులు, ఎస్ఎస్ ట్యాంకులు నింపాలని సంబంధిత అధికారులను కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. రామతీర్థం రిజర్వాయర్‌కు కనీసం ఒక టీఎంసీ నీరు వచ్చేలా చూడాలన్నారు.

వలంటీర్లకు టీడీపీ వ్యతిరేకం కాదు



మాట్లాడుతున్న లక్ష్మి, పక్కన పాపారావు

దర్శి, ఏప్రిల్ 5 : వలంటీర్లకు తెలుగు దేశం పార్టీ వ్యతిరేకం కాదని, వారు చేసే రాజకీయాలను మాత్రమే టీడీపీ వ్యతిరేకిస్తోందని నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చెప్పారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పింఛన్లు పంచేందుకు అవసరమైన డబ్బులు విడుదల చేయకుండా రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటింటికీ పింఛన్లు పంపిణీ చేసే అవకాశం ఉన్నా రాజకీయ దురుద్దేశంతో టీడీపీపై అభాండాలు వేయాలన్న లక్ష్యంతో పింఛన్‌దారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలుత అన్న ఎన్టీఆర్ రూ.35లతో పింఛను పథకాన్ని ప్రవేశ పెట్టగా టీడీపీ అధినేత చంద్రబాబు రూ.2 వేలకు పెంచిన విషయాన్ని వైసీపీ నేతలు మరువొద్దని చెప్పారు. వచ్చే ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఏర్పడ్డాక 4 వేల రూపాయల చొప్పున పింఛన్ ఇంటికి వెళ్ళి అందించనున్నట్లు తెలిపారు. వైసీపీ చేస్తున్న కుట్రలను కుతంత్రాలను ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికలలో వారికి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

అవినీతి వైసీపీని ఓడించాలి

క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్‌చార్జులతో కూటమి నేతల సమావేశం

టీడీపీ కూటమి గెలుపుపై దామచర్ల, మాగుంట దిశానిర్దేశం



మాట్లాడుతున్న దామచర్ల, మాగుంట

ఒంగోలు (కార్పొరేషన్), ఏప్రిల్ 5 : అవినీతి వైసీపీని ఓడించడమే అందిర ఏకైక లక్ష్యమని టీడీపీ కూటమి అభ్యర్థులు పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని ఆస్త్రోనా హోటల్‌లో క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్‌చార్జుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టీడీపీ కూటమి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్దన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట మాట్లాడుతూ టీడీపీ గతంలో తనను ఆదరించిందన్నారు. అదేవిధంగా ఈ ఎన్నికల్లో కూడా గెలిపించాలని కోరారు. అన్నివేళలా అందరికీ అండగా ఉంటానని, పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు రెండు ఓట్లు టీడీపీకే వేసే విధంగా చూడాలని కోరారు. ఒంగోలు పార్లమెంట్ పరిధిలో 2లక్షల మెజారిటీయే లక్ష్యమన్నారు. దామచర్ల మాట్లాడుతూ బూత్‌స్థాయి నుంచి కార్యకర్తలు కష్టపడి పనిచేయాలన్నారు. ప్రతిరోజు డివిజన్లలో విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. వైసీపీని ఓడించడమే లక్ష్యంగా ఈ యాభైరోజులు పని చేయాలన్నారు. ఎన్డీయే కూటమి బలపరచిన తనను, మాగుంటను గెలిపించాలని కోరారు. ఇప్పటికే ప్రజలు టీడీపీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అయితే ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిన వైసీపీ తమ పార్టీపై దుష్ప్రచారం చేస్తుందన్నారు. ఒంగోలు అసెంబ్లీ పరిధిలో 40వేల మెజారిటీ వచ్చేవిధంగా కష్టపడి పనిచేయాలని కోరారు. అంతకముందు బాబూ జగజీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమావేశంలో జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్, టీడీపీ నాయకులు మాగుంట రాఘవరెడ్డి, మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరరావు, కామేపల్లి శ్రీనివాసరావు, పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి, బీజేపీ నాయకులు రాయపాటి అజయ్‌కుమార్, మాకినేని అమరసింహం, బొద్దులూరి ఆంజనేయులు, యోగయ్యయాదవ్, సీతారామయ్య, జనసేన నాయకులు మలగా రమేష్, చనపతి రాంబాబు, రాజేష్ పాల్గొన్నారు.

శ్రీశైలానికి పోటెత్తుతున్న కన్నడ భక్తులు

ఈనెల 6వ తేదీ నుంచి 10 వరకు ఉగాది మహోత్సవాలు



నల్లమల అటవీ ప్రాంతం గుండా కాలి నడకన శ్రీశైలం వెళ్తున్న భక్తులు

పెద్ద దోర్నాల, ఏప్రిల్ 5: దక్షిణాది పుణ్యక్షేత్రాల్లో ప్రముఖమైన శ్రీశైలంలో శ్రీభ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి ఉగాది మహోత్సవాలు ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో కన్నడ భక్తులు అమ్మవారి దర్శనానికి పెద్దసంఖ్యల్లో శ్రీశైలం తరలివెళ్తున్నారు. శ్రీ భ్రమరాంబికాదేవి తమ ఇంటి ఆడపడుచుగా భావిస్తూ చీరసారెలు సమర్పించేందుకు వేలాదిగా తరలివస్తున్నారు. మహాశివరాత్రి నాడు గౌరీ శంకరులకు కల్యాణ వేడుకలు జరిగాయని, తమ ఆడబిడ్డ పార్వతీదేవీకి చీరసారెలు అందిస్తే సకల సౌఖ్యాలు కలుగుతాయని వారి విశ్వాసం. ఈ నేపథ్యంలో అధికశాతం మంది భక్తులు నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం వెంకటాపురం నుంచి నల్లమల అటవీప్రాంతం ద్వారా 36 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించి తమ మొక్కులు తీర్చుకుంటారు. అసలే ఎండలు మండుతున్నాయి. కాలికి చెప్పులు లేకండా రాత్రి పగలు తేడా లేకుండా 'ఓం నమఃశివాయ' అంటూ శ్రీశైలం చేరుకుంటున్నారు. మరి కొందరు భక్తులు దోర్నాల మీదుగా శ్రీశైలం వెళ్తున్న క్రమంలో రద్దీ ఏర్పడింది.

24 గంటలు అనుమతులు

వన్యప్రాణుల స్వేచ్ఛాయుత జీవనానికి విఘాతం కలుగకుండా రాత్రి 9గంటల సమయం దాటితే శ్రీశైలానికి అనుమతులు నిషిద్ధం. ఉగాది ఉత్సవాలను పురస్కరించుకుని నల్లమల అటవీ ప్రాంతంలో కొలువైన శ్రీ భ్రమరాంబికామల్లికార్జున స్వామి వార్ల దర్శనార్థం అటవీ శాఖాధికారులు ఈ నెల 6వ తేదీ నుంచి 10వతేదీ వరకు 24గంటలు వాహనాల రాకపోకలకు అనుమతులిచ్చినట్లు ఎఫ్ఆర్‌వో విశ్వేశ్వరరావు తెలిపారు. యాత్రికులు ప్రయాణించే సమయంలో అడవికి ముప్పు వాటిల్లే ప్లాస్టిక్ వంటి వ్యర్థాలు, బీడి, సిగరెట్టు వంటివి తాగి పడేయరాదని ఆయన కోరారు.

బాబు జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

టీడీపీ,జనసేన, బీజేపీ కూటమి ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్



జగ్జీవన్‌రాం పటానికి పుష్పాంజలి ఘటిస్తున్న కృష్ణప్రసాద్

బాపట్ల, ఏప్రిల్ 5 : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త బాబుజగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయమని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. బాపట్ల తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శుక్రవారం జగ్జీవన్‌రాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన పటానికి పార్టీశ్రేణులతో కలిసి కృష్ణప్రసాద్ పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతపార్లమెంట్‌లో 40ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించటమే కాకుండా ఉపప్రధానిగా అనేక సంస్కరణలకు రూపకల్పన చేశారన్నారు. భారతదేశంలో హరితవిప్లవం, వ్యవసాయాన్ని ఆధునీకరించటంలో ఆయన అందించిన సహకారం ఎనలేనిదన్నారు. కేంద్ర వ్యవసాయ మంత్రిగా 1974 కరవు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించటానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వశాఖను నిర్వహించమని కోరినప్పుడు ఆయన అంగీకారం తెలపటం ఎప్పటికి గుర్తుంచుకోవాల్సిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, సీనియర్ న్యాయవాది కళ్ళం హరినాధరెడ్డి, టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తానికొండ దయాబాబు, మందపాటి ఆంద్రేయ, ఎండి మొహిద్దీన్‌బేగ్, పల్లం సరోజినీ, దగ్గుమల్లి రాణి, పరిశా రమేష్‌గౌడ్, దగ్గుమళ్ళ సుభాషణరావు, షాకా, పల్లంజీవన్ పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో బీసీలకు రక్షణ కరువు



చవిటిపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న హర్షవర్ధన్

కొణిదెనలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

- టీడీపీ అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే వృద్ధులకు పింఛన్ రూ.నాలుగు వేలు అందిస్తాం
- ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

బల్లికురవ, ఏప్రిల్ 5: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తెలుగు దేశం పార్టీ పుట్టిందని, వారిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లిన ఘనత చంద్రబాబుది అని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని కొణిదెన గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ వైసీపీ పాలనలో బీసీలు, ఎస్సీలు, మైనారిటీలపై దాడులు పెరిగాయన్నారు. వారికి రక్షణ లేకుండా పోయిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పేదలు, పెత్తందారులు అంటూ గొప్పలు చెప్పటం తప్ప, పేదల గురించి పట్టించుకోవటం లేదన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బీసీని చేసిన విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. వైసీపీ పేదలకు పది రూపాయలు పంచుతూ వంద రూపాయలు గుంజుతుందన్నారు. ఆ పార్టీకి ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. లేకుంటే రాబోయే రోజుల్లో ప్రజల రక్తాన్ని కూడా వారు అమ్ముకొంటారన్నారు.


ఎమ్మెల్యే రవికుమార్ సమక్షంలో టీడీపీలో చేరిన మల్లాయపాలెం కాలనీవాసులు

ఎంతో అనుభవశాలి, సంపద సృష్టించే సత్తా ఉన్న చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకొంటే రాజధాని నిర్మాణం పూర్తి చేయటంతో పాటు పోలవరాను కూడా పూర్తిచేసి రైతులకు ఏడాది మొత్త నీటిని అందిస్తామని రవికుమార్ పేర్కొన్నారు. అధికారం చేపట్టిన మొదటి నెలలోనే వృద్ధులకు నెలకి నాలుగు వేల వంతున పింఛన్ అందిస్తామన్నారు గతంలో రంజాన్ పండుగ వచ్చిందంటే ముస్లింలకు రంజాన్ తోఫా అందించి మసీదుల మరమ్మతులకు నిధులు ఇచ్చామన్నారు. గత అయిదేళ్ల నుంచి ముస్లింల గురించి వైసీపీ పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. తిరిగి పార్టీ అధికారంలోకి రాగానే గతంలో అందించిన సంక్షేమ పథకాలను మరలా అన్నివర్గాల ప్రజలకు అందిస్తామని చెప్పారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలో గతంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయానికి ప్రజలందరూ కృషి చేయాలని ఇంటింటికి తిరిగి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల నేతలు కొండేటి ఇజ్రాయల్, మలినేని గోవిందరావు, గొట్టిపాటి శంకర్, చెరుకూరి అంజనేయులు, గుంజి సుబ్బారావు, ఆర్వపల్లి అంజనేయులు, తన్నీరు ఏడకొండలు, కోటేశ్వరరావు, యిన్నమూరి ఉమామహేశ్వరరావు, దద్దాల అంజయ్య పాల్గొన్నారు.

టీడీపీ చేరిన మల్లాయపాలెం కాలనీవాసులు

బల్లికురవ, ఏప్రిల్ 5: మండలంలోని మల్లాయపాలెం ఎస్సీ కాలనీకి చెందిన 15 కుటుంబాలు శుక్రవారం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే గృహానికి వెళ్లిన వారికి ఆయన టీడీపీ కండువాలు వేసి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరినవారిలో పల్లెపోగు గంగాధర్, వెంకటేశ్వర్లు, జంద్రాజుపల్లి నాగమల్లి, యర్రబాబు, కోటేశ్వరరావు, సూరిబాబు తదితరులు ఉన్నారు.

ఉపాధిలేక యువత వలస

సంతమాగులూరు, ఏప్రిల్ 5: గడిచిన నాలుగున్నరేళ్లగా రాష్ట్రంలో నూతన పరిశ్రమలు రాక నిరుద్యోగులకు ఉపాధిలేక యువత ఇతర రాష్ట్రాలకు వలస పోతుందని టీడీపీ యువనాయకుడు గొట్టిపాటి హర్షవర్ధన్ అన్నారు. సంతమాగులూరు మండలం గురిజేపల్లిలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ గెలుపును ఆకాంక్షిస్తూ ఆయన తనయుడు హర్షవర్ధన్, జనసేన, బీజేపీ నాయకులు ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కలిగించారు. రాష్ట్ర భవిష్యత్తు, యువత బవిష్యత్తు కోసం కూటమిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గాడిపర్తి వెంకట్రావు, కార్యదర్శి దూపాటి ఏసోబు, తేలప్రోలు రమేష్, అట్లా పెద వెంకటరెడ్డి, నాగబోతు సుజాత, కోణికి గోవిందమ్మ, జనసేన మండల అధ్యక్షుడు జి. రామాంజి, చల్లా కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నమ్మకాన్ని కోల్పోయిన జగన్

- వ్యక్తి గత ప్రతిష్ఠ, ఆదాయంపైనే సీఎం ఆరాటం
- మాజీ సొసైటీ అధ్యక్షుడు ఆంజనేయులతో పాటు 30 కుటుంబాలు టీడీపీలో చేరిక
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

మార్టూరు, ఏప్రిల్ 5: ప్రజల నమ్మకాన్ని కోల్పోయిన జగన్ ప్రభుత్వంలో విలువలు, గౌరవం దక్కని, మనోభావాలు దెబ్బతిన్న నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శుక్రవారం మార్టూరు గ్రామంలో మాజీ సొసైటీ అధ్యక్షుడు, సీనియర్ రాజకీయ నాయకుడు వైసీపీకి చెందిన తగెడ్ల అంజనేయులుతో పాటు 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరూ మార్టూరు నుంచి ద్విచక్రవాహనాలతో ర్యాలీగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి రాగా, ఏలూరి పార్టీ కండువాలను మెడలో వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన జగన్ సొంతపార్టీ నేతలను మోసం చేశారన్నారు. వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారన్నారు. జగన్ కోసం కష్టపడి పనిచేసిన నాయకులను అవమానించడంతో వారు రాష్ట్ర అభివృద్ధి కోసం వైసీపీకి గుడ్‌బై చెప్పి తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నారన్నారు. ఎన్నికల్లో ప్రజలకు చేసిన వాగ్దానాలను, హామీలను నెరవేర్చకుండా జగన్ సొంత అజండాతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ ఒక మంచి ఆశయంతో పుట్టిన పార్టీ అని చెప్పారు. వైసీపీ అరాచక పాలన నుంచి బయటపడాలంటే రాష్ట్రానికి సమర్థవంతమైన నాయకత్వం కావాలన్నారు. మరలా రాష్ట్రాన్ని అభివృద్ధిపథం వైపు పయనించగలిగిన సత్తాగలిగిన చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. మార్టూరు గ్రామంలో భారీగా పార్టీలో వైసీపీ నాయకులు చేరడంపై రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వం అనడానికి నిదర్శనమన్నారు. కలిసికట్టుగా పనిచేసి పర్చూరులో అత్యధిక మెజారిటీని సాధించడానికి అందరం సమన్వయంతో పనిచేసి ముందుకు వెళదామన్నారు.


ఏలూరి సాంబశివరావు సమక్షంలో పార్టీలో చేరిన కోనంకి వాసులు

సైనికునిలాగా పార్టీ కోసం పనిచేస్తా..

పర్చూరు నియోజకవర్గంలో మూడోసారి ఏలూరి సాంబశివరావు భారీ మెజారిటీతో గెలిచి చరిత్ర సృష్టిస్తారని పార్టీలో చేరిన మాజీ సొసైటీ అధ్యక్షుడు తగెడ్ల ఆంజనేయులు అన్నారు. కొన్నికారణాలవల్ల టీడీపీని వీడి వెళ్లానని చెప్పారు. అయితే, వైసీపీ అరాచక, అసమర్థ, అవినీతి ప్రభుత్వంలో ఇమడలేకపోయానని అన్నారు. నీతి నిజాయతీ గలిగిన తెలుగుదేశం పార్టీలో ఏలూరి సాంబశివరావు వెంట సైనికునిగా పని చేయాలనే లక్ష్యంతో పార్టీలో చేరినట్టు చెప్పారు. ఆదరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆయనతో పాటు పార్టీలో చేరిన వారిలో పొనపల్లి శ్రీనివాస్, పసుమర్తి శ్యాంకుమార్, గోపనబోయిన చినవెంకటేశ్వర్లు, అట్లూరి రత్నం, నువ్వుల శ్రీనివాసరావు, నువ్వుల నాగేశ్వరరావు, పచ్చవ శ్యామ్, తన్నీరు శ్రీనివాసరావు, సయ్యద్ బాజి సుభాని, పాల్, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో సలగల రాజశేఖర్, కామినేని జనార్దన్, షేక్ రజాక్, తాటి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కోనంకిలో వైసీపీకి షాక్

మార్టూరు, ఏప్రిల్ 5: మండలంలోని కోనంకి గ్రామానికి చెందిన వైసీపీ నేతలు శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. గ్రామంలో ఉప్పలపాటి శ్రీనివాసరావుకు చెందిన నివాస గృహంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు సమక్షంలో వైసీపీ నేతలు పార్టీలో చేరారు. వారందరికీ ఏలూరి పార్టీ కండువాలను మెడలో వేసి సాదరంగా స్వాగతించారు.

పార్టీలో చేరిన వారిలో మందపాటి శ్రీధర్, కొత్రపాటి కిషోర్, కొత్రపాటి కృష్ణ, తదితరులు ఉన్నారు. మాజీ డెయిరీ చైర్మన్, వైసీపీ నేత ఉప్పలపాటి చెంగలయ్య సోదరుడు మోహనరావు కుమారుడు శ్రీనివాసరావు కూడా పార్టీలో చేరారు.

కార్యక్రమంలో టీడీపీ నేతలు కోటపాటి సురేష్, ఉప్పలపాటి చక్రపాణి, కొత్రపాటి కాజారావు, తొండెపు ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.


మాజీ సొసైటీ అధ్యక్షుడు తగెడ్ల ఆంజనేయులును పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సాంబశివరావు

పర్చూరులో విస్తృత ప్రచారం

పర్చూరు, ఏప్రిల్ 5: పర్చూరులో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు గెలుపుకోసం పార్టీ శ్రేణుల ప్రచారానికి అనూహ్య స్పందన లభిస్తుంది. శుక్రవారం పర్చూరులోని పలు ప్రధాన కాలనీలు, గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.

కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు అగ్నిగుండాల వెంకటకృష్ణారావు, మామిడిపాక హరిప్రసాద్, కొల్లా శివరాంప్రసాద్, దీర్ఘాల రమేష్ నాయుడు, తోట మణి, తదితరులు పాల్గొన్నారు.

రూ.1.20 లక్షల నగదు స్వాధీనం

చినగంజాం, ఏప్రిల్ 5: చినగంజాం, ఉప్పుగుండూరు గ్రామాల మధ్య టోల్‌ప్లాజా సమీపంలో ఏర్పాటుచేసిన చెక్‌పోస్టు వద్ద పోలీసుల నిర్వహించిన వాహనాల తనిఖీల్లో శుక్రవారం రూ.1.20 లక్షల నగదు పట్టుబడింది. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన చెక్‌పోస్టు వద్ద చీరాల రూరల్ సీఐ ఎస్.సత్యనారాయణ, చినగంజాం ఎస్‌ఐ ఎం.శ్రీనివాసరావు, పోలీసు సిబ్బంది వాహనాలు తనిఖీ చేశారు. ఈ క్రమంలో ఒంగోలు వైపు నుంచి చీరాల వైపునకు వెళ్తున్న హోండా కారులోని డ్యాష్ బోర్డులో నగదు ఉన్నట్లు గుర్తించారు. ఒంగోలులోని మంగమూరు రోడ్డుకు చెందిన గౌరాబత్తిన కరుణాకర్‌రావు, అతని భార్య కారులో వేటపాలెం మండలం రామన్నపేట గ్రామానికి వెళ్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

కరుణాకరరావు ఒంగోలు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో ఉద్యోగం చేస్తున్నారని, ప్రస్తుతం సెలవులో ఉన్నట్లు తెలిపారు. రామన్నపేట గ్రామంలోని తన అత్తయ్య ఉమ్మిటి వెంకటరత్నం ఇంటి నిర్మాణం జరుగుతుందని, ఇంటి పనులు చేస్తున్న కూలీలకు డబ్బులు ఇచ్చే నిమిత్తం రూ.లక్షా 20 వేలు నగదు తీసుకొని వెళ్తున్నట్లు తెలిపారు. పట్టుపడిన నగదుకు సంబంధించి ఎటువంటి రసీదులు లేనందున, తదుపరి చర్యలు నిమిత్తం రూ.1.20 లక్షల నగదుని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. సీజ్ చేసిన నగదుని జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలు అవసరం

చీరాల, ఏప్రిల్ 5: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమేనని వైసీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు. స్థానిక మరియమ్మపేట సమీపంలోని ఐటీసీ గ్రౌండ్‌లో శుక్రవారం యూత్ ఆధ్వర్యంలో చేపట్టిన రెడ్ క్రికెట్‌బాల్ టోర్నమెంట్‌ను వెంకటేష్, మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో స్నేహపూర్వక పోటీతత్వం అలవడుతుందన్నారు. మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రతి ఓటు కీలకం: కొండయ్య

- 20 మత్స్యకార కుటుంబాలు టీడీపీలో చేరిక

చీరాల, ఏప్రిల్ 5: వచ్చే ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎంఎం కొండయ్య అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావుతో కలసి క్లస్టర్ ఇన్‌చార్జులు, బూత్ కన్వీనర్లతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కొండయ్య మాట్లాడుతూ బూత్‌లవారీ అంశాలపై దిశానిర్దేశం చేశారు. పోలింగ్ పూర్తయ్యేవరకు రేపటి పని ఈ రోజే పూర్తి చేసేవిధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. అందుకనుగుణంగా శ్రేణులను సమన్వయ పరిచే విధి,విధానాలపై అవగాహన కల్పించారు. అనంతరం వేటపాలెం మండలం పందిళ్లపల్లి పోలేరమ్మ అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


బూత్ కమిటీల బాధ్యులతో మాట్లాడుతున్న కొండయ్య


పెద్ద మసీదులో ప్రత్యేక ప్రార్థనల్లో కూటమి అభ్యర్థి కొండయ్య

మత్స్యకారులమంతా మీ వెంటే..

తామంతా మీ వెంటే ఉంటామని పలువురు మత్స్యకారులు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి ఎంఎం కొండయ్యకు చెప్పారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం వాడరేవు గ్రామ టీడీపీ అధ్యక్షుడు బందు గురువయ్య ఆధ్వర్యంలో 20 కుటుంబాలకు చెందిన మత్స్యకారులు పార్టీలో చేరారు. ఈసందర్భంగా కొండయ్య మాట్లాడుతూ మన ఎన్నికల గుర్తు ఏంటని అడగ్గా వారంతా సైకిల్ అని చెప్పారు. ఇదే ఉత్సాహంతో ఎన్నికల వేళ పోలింగ్ పూర్తయ్యేవరకు పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

చీరాల, ఏప్రిల్ 5: ముస్లిం మైనార్టీల సంక్షేమానికి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పెద్దపీట వేస్తుందని అభ్యర్థి కొండయ్య అన్నారు. స్థానిక పెద్ద మసీదులో శుక్రవారం జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు నాతాని ఉమామహేశ్వరరావు, కొండయ్య కుమారులు గౌరీ అమర్‌నాథ్, మహేంద్రనాథ్, మైనార్టీ సెల్ నాయకులు షేక్ యాసిన్, షేక్ మొహిద్దీన్, సయ్యద్ బాబు, రబ్బానీ, హలీం, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ముస్లింలు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు జగ్జీవన్‌రామ్

పంగులూరు, ఏప్రిల్ 5: సామాజిక సమానత్వం కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవయోధుడు జగ్జీవన్‌రామ్ చిరస్మరణీయురని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని ముప్పవరం గ్రామంలోగల టీడీపీ కార్యాలయంలో శుక్రవారం జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ పేదలు, శ్రామికులు, అణగారిన వర్గాలకు సామాజిక, ఆర్థిక సమానత్వం అందించేందుకు జగ్జీవన్‌రామ్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో వరపర్ల సుబ్బారావు, మందా నాగేశ్వరరావు, మందా ఆమోస్, పూనూరి నరేంద్ర, కుక్కపల్లి ఏడుకొండలు, మస్తాన్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

చీరాల: జగ్జీవన్‌రామ్ నేటితరం నాయకులకు, యువతకు ఆదర్శప్రాయులని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక ముక్కోణపు పార్కు సెంటర్లోని బాబూ జగ్జీవన్‌రామ్ 117వ జయంతి సందర్భంగా పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంఘాల ప్రతినిధులు ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి ఎంఎం కొండయ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ నాయకులు, కార్యకర్తలతో కలసి జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.సురేష్, నీలం శామ్యూల్‌మోజెస్, అలీంబాబు తదితరులు కూడా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలు సంఘాల ప్రతినిధులూ నివాళులు అర్పించారు.


జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించిన వైసీపీ అభ్యర్థి కరణం వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు


జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పిస్తున్న కూటమి అభ్యర్థి కొండయ్య, నాయకులు, కార్యకర్తలు

స్వాతంత్ర్య సమరయోధునిగా భారత ఉపరాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించిన బాబూ జగ్జీవన్‌రామ్ చిరస్మరణీయుడని మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా స్థానిక ముక్కోణపు పార్కు సెంటర్లోని ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు.

ఇంకొల్లు: ఇంకొల్లులో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీడీపీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక సినిమాహాల్ సెంటర్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బేతపూడి సురేష్‌బాబు, వలేరు మార్కు, పాలేరు రామకృష్ణ, రవిచంద్ర, హనుమయ్య, ఎమ్మార్పీఎస్ నేత పల్లెపోగు నాని, బాబు, క్రాంతి పాల్గొన్నారు.


జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

బల్లికురవ: జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని నక్కబొక్కలపాడు ఎస్సీ కాలనీలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే, బల్లికురవ మండల కేంద్రంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు కందుకూరి పేతూరు మాదిగ, కొండ్రు చిన్న సురభి ప్రభాకర్, కొండేటి ఇజ్రాయల్, సర్పంచ్ పందిరి అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

అద్దంకిటౌన్: దళితుల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి జగ్జీవన్‌రామ్ అని ఏపీపీటీడీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నక్కా కాంతారావు అన్నారు. శుక్రవారం జగ్జీవన్‌రామ్ 116వ జయంతి సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జి.శ్యాంసన్, టి.బాబురావు, జోసెఫ్, కోటేశ్వరరావు, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు: జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు శుక్రవారం మండలంలో ఘనంగా జరిగాయి. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండలంలోని నాగులపాలెం గ్రామంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో కొల్లా శ్రీనివాసరావు, అడ్డగడ్డ రామకృష్ణ, అడ్డగడ్డ వెంకటేశ్వర్లు, గన్నపనేని నాని, పోట్రు శోభన్, దాసి కిరణ్, నాగరాజు, సుమన్, లక్కిపోగు సుమన్, పోతురాజు, తదితరులు పాల్గొన్నారు.

కారు ఢీకొని బైకిస్టు మృతి

మార్టూరు, ఏప్రిల్ 5: మార్టూరులో ఇండియన్ పెట్రోలు బంకు ఎదురుగా జాతీయ రహదారిపై శుక్రవారం బైకును వెనుక నుంచి కారు ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనదారుడు నల్లచెర్ల వేమలయ్య (35) మృతి చెందాడు. మృతునికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడు చిలకలూరిపేట మండలం గోవిందపురం గ్రామానికి చెందినవాడు. అతను చిలకలూరిపేటలోని ఓ పెట్రోలు బంకులో పని చేస్తున్నాడు. గురువారం భార్య పుట్టిల్లు అద్దంకికి కుటుంబంతో వెళ్లాడు. శుక్రవారం డ్యూటీ నిమిత్తం అద్దంకి నుంచి ఒక్కడే ద్విచక్ర వాహనంపై చిలకలూరిపేట వెళుతున్నాడు. ఈక్రమంలో నెల్లూరు నుంచి గుంటూరు వైపు వేగంగా వెళుతున్న కారు ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టింది. కారు కొంతదూరం ద్విచక్రవాహనాన్ని ఈడ్చుకుపోయింది. రోడ్డుపక్కన డివైడర్ పైకి కారు ఎక్కింది. ఈ ప్రమాదంలో రోడ్డుపై పడిపోయిన వేమలయ్య తలకు తీవ్రగాయాలు కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి బాధితుడ్ని 108 వాహనంలో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అతనిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుని భార్య మధుమతి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి సాయంత్రం పోలీసులు శవపంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఏఎస్‌ఐ మహబూబ్ బాషా తెలిపారు.

వ్యాపారి ఆత్మహత్య

సంతమాగులూరు, ఏప్రిల్ 5: మండలంలోని పుట్టావారిపాలెం అడ్డరోడ్డులోని ప్రమీళాసీడ్స్ యజమాని చిరుమామిళ్ళ సురేంద్ర గురువారం తెల్లవారుజామున ఆత్మహత్యకు పాల్పడ్డారు. షాపులో పనిచేసే గుమస్తా ఉదయం వచ్చేసరికి పురుగుమందు సేవించి అపస్మారక స్థితిలో పడిఉన్నాడు. గమనించిన గుమస్తా కుటుంబ సభ్యులకు సమాచారం అందించి నర్సరావుపేట వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. సురేంద్ర మృతికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సురేంద్ర స్వగ్రామం సంతమాగులూరు మండలంలోని మిన్నెకల్లు గ్రామం. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సురేంద్ర మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు.

కొప్పెరపాలెంలో 13 గొర్రెలు మృతి


మృతి చెందిన గొర్రెలు

బల్లికురవ, ఏప్రిల్ 5: మండలంలోని కొప్పెరపాలెంలో శుక్రవారం పత్తిపాటి దావీదు అనే రైతుకు చెందిన 13 గొర్రెలు మృతి చెందాయి. అందిన సమాచారం మేరకు.. ఎస్సీ కాలనీకి చెందిన దావీదు గొర్రెల ద్వారా జీవనం సాగిస్తున్నాడు. గత రెండు రోజుల నుంచి గొర్రెల మందలో ఉన్న 13 గొర్రెలు సీజనల్ వ్యాధుల బారినపడి మృతి చెందాయి. దీంతో బాధిత గొర్రెల యజమాని లబోదిబో మంటూ పశువైద్యులను సంప్రదించారు. గొర్రెలకు సీజనల్‌గా ఏదైన జ్వరం లాంటిది వచ్చి ఉంటుందని, అందువలనే మృతి చెంది ఉంటాయని పశువైద్యులు తెలిపారని గొర్రెల యజమాని తెలిపారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని ఆయన కోరారు.

శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి

కారంచేడు(పర్చూరు), ఏప్రిల్ 5: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఇంకొల్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బత్తుల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం కారంచేడు మండలంలోని స్వర్ణ, కేశవరప్పాడు, స్వర్ణపాలెం, కొడవలివారిపాలెం, దగ్గుబాడు, తిమిడితపాడు గ్రామాల్లో ప్రత్యేక పోలీస్(బీఎస్ఎఫ్) బృందాలతో కవాతు నిర్వహించారు. అనుమానాస్పద వాహనాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రశాంత వాతావణంలో ఎన్నికలు నిర్వహించటమే లక్ష్యంగా పోలీసు యంత్రాంగం గ్రామాల్లో పటిష్ట భద్రతను కల్పిస్తున్నట్టు చెప్పారు. అందులోభాగంగా ఇప్పటికే ఇంకొల్లు సర్కిల్ పరిధిలో పలుసమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటుచేశామన్నారు. కార్యక్రమంలో కారంచేడు పోలీసు స్టేషన్ సిబ్బంది, ప్రత్యేక పోలీసు బృందం పాల్గొన్నారు.

విద్యార్థుల విహార యాత్ర


కొత్తపట్నం బీచ్ వద్ద విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు

అద్దంకి, ఏప్రిల్ 5: ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు విహార యాత్రకు వెళ్ళి ఆనందంగా గడిపారు. అద్దంకి మండలంలోని విప్పర్లవారిపాలెం, కొరిశపాడు మండలంలో బొడ్డువానిపాలెం ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు శుక్రవారం కొత్తపట్నం బీచ్‌కు విహారయాత్రకు వెళ్లారు. రెండు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కూకట్ల సుబ్బారావు, అనూరాధ, ఉపాధ్యాయులు శాంతకుమారి, శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి విహారయాత్రకు వెళ్లారు. అల్లూరులోని సాయిబాబా స్తూపం, కొత్తపట్నంలోని చిన్మయ ధ్యాన మందిరం, బీచ్ తదితర ప్రాంతాలలో ఆహ్లాదంగా, ఆనందంగా గడిపారు.

25 ఎకరాలలో జామాయిల్ తోటలు దగ్ధం


ఉప్పలపాడులో దగ్ధమవుతన్న జామాయిల్ తోటలు

అద్దంకి, ఏప్రిల్ 5: జామాయిల్ తోటలకు నిప్పంటుకొని సుమారు రూ.30 లక్షల నష్టం వాటిల్లింది. స్థానికుల కథనం మేరకు.. మండలంలోని ఉప్పలపాడులో శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో జామాయిల్ తోటలకు నిప్పు అంటుకుంది. సాయంత్రం 4 గంటల సమయంలో గ్రామస్థులు మంటలను గమనించి వెళ్ళి సుమారు 2 గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చేసరికి సాయంత్రం 6 గంటలు అయింది. దివికోలు రాధాకృష్ణమూర్తితో పాటు మరో పది మందికి చెందిన 25 ఎకరాలలో జామాయిల్‌తో పాటు నీటి పైప్‌లైన్ సామగ్రి దగ్ధమయ్యాయి. మంటలు ఎలా అంటుకున్నాయన్న విషయమై స్పష్టత లేదు. సుమారు రూ.30 లక్షల ఆస్తి నష్టం వాటిల్లటంతో రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు.

ఉప్పలపాడులో జామాయిల్ తోటలు దగ్ధమైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ బాధిత రైతులకు ఫోన్‌చేసి మాట్లాడారు. ఆస్తి నష్టం వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.

ఆటోను ఢీకొన్న లారీ.. డ్రైవర్‌కు గాయాలు


అద్దంకి, ఏప్రిల్ 5: ఆటోను ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొనటంతో ఆటో డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం కొండలరాయునిపాలెంకు చెందిన అజీంబాషా తన ఆటోతో చిలకలూరిపేట బాడుగకు వెళ్లారు. తిరిగి వచ్చేక్రమంలో శుక్రవారం సాయంత్రం మండలంలోని కలవకూరు పంచాయతీ పరిధిలోని గుర్రంవారిపాలెం వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈప్రమాదంలో ఆటోడ్రైవర్ అజీం బాషాకు తీవ్రగాయాలు కావటంతో 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ప్రయివేట్ వాహనంలో వినుకొండ వైద్యశాలకు తరలించారు.

పలు గ్రామాల్లో పోలీసుల కవాతు

వేటపాలెం(చీరాల), ఏప్రిల్ 5: వేటపాలెం మండలంలోని పలుగ్రామాల్లో శుక్రవారం డీఎస్పీ బేతపూడి ప్రసాద్ ఆదేశాల మేరకు, రూరల్ సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ సూచనలతో ఎస్సై సురేష్, స్థానిక పోలీసులు, కేంద్ర బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. వాహనాలను తనిఖీ చేశారు. ఎన్నికల ప్రశాంతంగా జరిగేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్టు ఎస్సై సురేష్ చెప్పారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

వృద్ధులకు దుస్తులు పంపిణీ

పర్చూరు, ఏప్రిల్ 5: జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆరోగ్యం కుదుటపడాలని శుక్రవారం జనసేనులు పర్చూరులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. త్వరగా కోల్కొని ఎన్నికల ప్రచారం చేపట్టాలని కోరుతూ జనసేనాని నలతోటి సుధాకర్ ఆధ్వర్యంలో స్థానిక నేతాజీ వృద్ధాశ్రయంలోని వృద్ధులకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.





రంజాన్ వేళలు

ఇఫ్తార్ (శనివారం) : 6.23


సహరి (ఆదివారం) : 4.41

ఉష్ణోగ్రతలు

ప్రాంతం	గరిష్ఠం	కనిష్ఠం
నెల్లూరు	39.5	26.5
కావలి	38.0	26.0
కందుకూరు	38.0	28.0
ఆత్మకూరు	41.0	27.0
ఉదయగిరి	42.0	25.0

జిల్లాలో మసకబారిన పోలీసు ప్రతిష్ఠ

కొత్త బాస్‌తోనైనా మార్పు వచ్చేనా!?



- వైసీపీ నేతలకు తొత్తులుగా కొందరు అధికారులు
- ప్రతిపక్ష నేతలే లక్ష్యంగా కేసులు, బెదిరింపులు
- ఎస్‌బీ కేంద్రంగా జారీ అవుతున్న ఆదేశాలు
- వివాదాస్పదంగా ఇద్దరు పోలీసుల తీరు
- కొత్త ఎస్పీ అయినా నిక్కచ్చిగా వ్యవహరించేనా!?

నెల్లూరు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. గడిచిన ఐదేళ్లుగా గమనిస్తున్న వారికి కొందరు పోలీసు అధికారుల తీరు ఎలా ఉందో అవగత మవుతుంది. ప్రతిపక్ష పార్టీల నేతలే లక్ష్యంగా అక్రమ కేసులు, బెదిరింపులు, వీటిని నిరసిస్తూ ప్రతిపక్షాలు రోడ్డెక్కడం వంటి సంఘటనలను జిల్లా ప్రజానీకం చూసింది. మొన్నటిదాకా ఎస్పీగా పనిచేస్తున్న తిరుమలేశ్వరరెడ్డిని ఏకంగా ఎన్నికల కమిషన్ బదిలీ చేసిందంటే జిల్లాలో పోలీసు వ్యవస్థ వ్యవహార శైలి ఎలా ఉందో అర్థమవుతోంది. అయితే, ఎన్నికల కోడ్ వచ్చాక కొందరిలో మార్పు వచ్చింది. తటస్థంగా వ్యవహరిస్తున్నారు. మరి కొంత మంది మాత్రం తమ స్వామిభక్తిని చాటుకుంటూనే ఉన్నారు. కీలక పోస్టుల్లో తిష్ఠ వేసిన సదరు అధికారులు, వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రశాంతతకు, నిజాయితీకి మారుపేరుగా ఉన్న జిల్లాలో గతంలో అనేక మంది గొప్ప అధికారులు ఎస్పీలుగా పనిచేశారు. కానీ ప్రస్తుత పరిస్థితులతో జిల్లా ప్రతిష్ఠ మసకబారుతోంది. ఈ నేపథ్యంలో జిల్లాకు కొత్త ఎస్పీగా ఆరీఫ్ హఫీజ్‌ను ఎన్నికల కమిషన్ నియమించింది. మరి ఆయనైనా నిక్కచ్చిగా వ్యవహరిస్తారా!? ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు వైసీపీ భక్తులుగా మారిన పోలీసులపై దృష్టి పెడతారా? అన్నది చూడాలి.

● ఎస్‌బీలో వైసీపీ విధేయులు?

వైసీపీ నేతల మదిలోని ఆలోచనలు ఎస్పీ కళ్లుగా చెప్పుకునే స్పెషల్ బ్రాంచ్ నుంచి అమలవుతాయన్న ప్రచారం పోలీసు వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. ఎవరినైనా అరెస్టు చేయాలన్నా లేదా కేసులు పెట్టాలన్నా ఎస్‌బీ నుంచే ఆదేశాలు వెళుతాయన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకు ప్రధాన కారణం గడిచిన ఐదేళ్లుగా వైసీపీకి వీరవిధేయులుగా వ్యవహరించిన ఇద్దరు పోలీసు అధికారులు ఎస్‌బీలో ఉండడమేనని చెప్పుకుంటున్నారు. ఇటీవల వీరు ఎస్‌బీలోకి రాగా అంతకముందు జిల్లాలో పలు స్టేషన్లలో పనిచేశారు. ఆ సమయంలో ప్రతిపక్ష నేతలే టార్గెట్ పనిచేశారు. అప్పట్లో ఈ అధికారులకు, ప్రతిపక్ష నేతలకు మధ్య అనేక మార్లు వివాదాలు కూడా జరిగాయి. అటువంటి వివాదాస్పద అధికారులను వివాద రహితమైన ఎస్‌బీలోకి తీసుకోవడంపై అనేక అనుమానాలు కలుగుతున్నాయి. ఎన్నికల నేపథ్యంలో ఈ అధికారులను ఎస్‌బీకు బదిలీ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఎస్‌బీలో ఉన్న ఒక అధికారి వైసీపీ ప్రభుత్వంలో నాలుగున్నరేళ్లపాటు ఒకే మండలంలో పని చేయడం గమనార్హం. ఆయన అక్కడి నుంచి బదిలీ అయిన వెంటనే సొంత తమ్ముడిని తన పోస్టులోకి తీసుకురావడం విశేషం. ఆ మండలం వారి కుటుంబ పాలనగా మారిపోయిందంటూ సదరు మండల ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. తన కుటుంబానికి అండగా నిలిచిన ఆ ఎమ్మెల్యేకు ఎన్నికల్లో సహకారం అందించడం ఆ అధికారి బాధ్యతగా పెట్టుకున్నారని పోలీసు శాఖలో ప్రచారం జరుగుతోంది.


● పార్టీ మారితే ఇబ్బందులు

గడిచిన కొన్ని నెలలుగా వైసీపీ ఎమ్మెల్యేలు ఎన్నికలకు గ్రౌండ్ వర్కును ప్రిపేర్ చేసుకుంటూ వస్తున్నారు. అందులో ప్రధానమైంది తమకు అనుకూలమైన పోలీసులను తమ పరిధిలో నియమించుకోవడమే. ఈ క్రమంలో రెండు నెలల క్రితం భారీగా ఎస్‌ఐల బదిలీ జరిగింది. ప్రతి మండలంలో వారికి అనుకూలురునే నియమించుకున్నారన్న ఆరోపణలు అప్పట్లోనే వెల్లువెత్తాయి. అలానే కీలకమైన పలు ఉన్నత పోస్టుల్లో కూడా ఒకే సామాజిక వర్గానికి చెంది,



అనుకూలమైన వారిని తెచ్చి పెట్టుకున్నారు. అనుకున్నట్లుగానే వీరి చేత ప్రతిపక్ష పార్టీలను ఇబ్బందులు పెట్టేలా చేస్తున్నారని ప్రతిపక్ష నేతలు ఆరోపణలు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీలో చేరేందుకు అన్ని మండలాల్లోనూ నాయకులు ఆసక్తి చూపుతున్నారు. అయితే ఇటువంటి వారిని వైసీపీ నేతలు పోలీసుల అండతో బెదిరిస్తున్నట్లు తెలుస్తోంది. టీడీపీలో చేరిన వైసీపీ నాయకులను కూడా రకరకాల కేసులతో ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇటీవల ముత్తుకూరు మండలంలోని ఓ నాయకుడు టీడీపీలో చేరారు. అయితే ఆ నాయకుడికి సంబంధించి ఓ భూమి వివాదం జరుగుతుండగా పోలీసులు జోక్యం చేసుకొని సదరు నాయకుడిని ఇబ్బందులు పెడుతున్నట్లు ఆ మండలంలో చర్చించుకుంటున్నారు. నెల్లూరు సిటీలో కూడా ఇటీవల ఓ టీడీపీ నాయకుడిని పాత కేసును అడ్డం పెట్టుకొని అరెస్టు చేశారు. ఇటువంటి పరిస్థితులు జిల్లా మొత్తం ఉన్నాయని, అయితే పోలీసులకు భయపడి బాధితులు బయటకు చెప్పుకోవడం లేదని తెలుస్తోంది.

సీఎం సభకు బస్సులు సిద్ధం.. జనానికి యుద్ధం!



● ప్రజలను తరలించేందుకు 500 ఆర్టీసీ బస్సులు?

నెల్లూరు (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సిద్ధం సభ పుణ్యమా అని శనివారం జిల్లావాసులకు ఎర్రబస్సులు కరువు కానున్నాయి. జిల్లా వ్యాప్తంగా 70 శాతం బస్సులు కావలిలో జరిగే సిద్ధం సభకు జనాన్ని తోలడానికి వినియోగిస్తున్నారు. దీంతో అంతర్గత సర్వీసులన్నీ దాదాపుగా రద్దు కానున్నాయి. ఇంకేముంది.. ప్రజలు తమ ప్రయాణాలు వాయిదా వేసుకోవడమో లేదా ప్రత్యామ్నాయ వాహనాలను ఆశ్రయించడమో తప్ప మరోమార్గం కనిపించని పరిస్థితులు నెలకొననున్నాయి. జిల్లా పరిధిలో మొత్తం 680 ఆర్టీసీ బస్సులు ఉండగా, నేటి సిద్ధం సభకు 500లకుపైగా బస్సులు కేటాయించినట్లు సమాచారం. అయితే, 300 బస్సులను కేటాయించినట్లు అధికారులు అధికారికంగా చెబుతున్నారు.

● అంతర్గత సర్వీసులు రద్దు

సిద్ధం సభకు కేటాయించిన బస్సుల సంఖ్యను అంచనా వేస్తే శనివారం జిల్లా అంతర్గత సర్వీసులన్నీ దాదాపుగా రద్దు కానున్నట్లు తెలుస్తోంది. మొత్తం బస్సుల్లో సిద్ధం సభకు పోను మిగిలే బుస్సుల సంఖ్య 180 నుంచి 200 వరకు ఉంటాయి. అవన్నీ జిల్లా నుంచి బయటి జిల్లాకు, రాష్ట్రాలకు నడిచే దూర ప్రయాణ బస్సులు. వీటిని రద్దు చేయడం కుదరదు. కాబట్టి సిద్ధం సభలకు కేటాయించగా మిగిలిన బస్సులు పక్క జిల్లాలు, రాష్ట్రాలకు నడపడానికి సరిపోతాయి. ఇక మిగిలేది 500 బస్సులే. వీటిని సిద్ధం సభకు కేటాయిస్తే జిల్లా పరిధిలో వివిధ ప్రాంతాలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రయాణ కష్టాలు తప్పేలా లేవు.

● లాడ్జీల యజమానులపై ఒత్తిడి

కావలి: "మీరు ఎన్నైనా చెప్పండి. సీఎం బందోబస్తు కోసం బయటి నుంచి పోలీసులు వస్తు న్నారు. వారికి రూములు ఇవ్వాల్సిందే'నంటూ పోలీస్ అధికారులు లాడ్జీల యజమానులపై ఒత్తిడి తెస్తున్నారు. ముందుగా రిజర్వు చేసుకున్నారని చెప్పినా వారు ససేమీరా అనడంతో ఏం చేయాలో దిక్కుతోచక తలలు పట్టుకుంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శనివారం సాయంత్రం కావలిలో 'మేమంతా సిద్ధం' సభకు హాజరవుతున్నారు. సభ బందోబస్తుకు ఇతరప్రాంతాల నుంచి వచ్చే పోలీస్ అధికారులకు లాడ్జీలలో గదులు కేటాయించేందుకు స్థానిక పోలీస్ అధికారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో ముందుగానే లాడ్జీలను పలువురు రిజర్వు చేసుకున్నారు. అనుకోకుండా సీఎం సభ కావలిలో ఖరారు కావటంతో బందో బస్తుకు వచ్చే పోలీస్ అధికారులకు రూముల కోసం స్థానిక పోలీస్ అధికారులు లాడ్జీల యజమానులు, నిర్వహకులపై ఒత్తిడి తెచ్చారు. ముందుగానే రిజర్వు అయిపోయాయని వారు మొత్తుకుంటున్నా వాళ్లు ససేమీరా అంటున్నారు. అవన్నీ తమకు సంబంధం లేదని, గదులు కావాల్సిందేనంటూ ఒత్తిడి చేయడం, పైగా ఆ రూములు కూడా ఉచితంగా ఇవ్వాల్సి ఉండటంతో లాడ్జీల యజమానులు తలలు పట్టుకుంటున్నారు.

● 1.5లక్షల మంది జనసమీకరణ

పట్టణ బైపాస్‌రోడ్డుకు తూర్పున ఉన్న లేఅవుట్లలో సభకు అవసరమైన ఏర్పాట్లను చేస్తున్నారు. 1.5 లక్షల మంది ప్రజలు వస్తారనే అంచనాతో గ్యాలరీలు ఏర్పాటు చేశారు. కాగా, సభా ఏర్పాట్లను శుక్రవారం మధ్యాహ్నం గుంటూరు ఐజీ త్రిపాఠీ, ఎస్పీ హఫీజ్ పరిశీలించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. సీఎం బందోబస్తుకు 1200 మంది పోలీస్ అధికారులు, సిబ్బందిని నియమించగా, వారంతా శుక్రవారం ఉదయానికే కావలికి చేరుకున్నారు.

నేటి నుంచి ఎస్‌ఏ-2 పరీక్షలు

● 19వతేదీ వరకు నిర్వహణ

నెల్లూరు (విద్య), ఏప్రిల్ 5 : పాఠశాల స్థాయిలో జరిగే సమ్మేటివ్ అసెస్‌మెంట్-2(వార్షిక పరీక్షలు) శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. 6 నుంచి 9వ తరగతి వరకు వివరణాత్మక విధానంలో జిల్లా విద్యాశాఖ పర్యవేక్షణలో ఈ పరీక్షలు జరగనున్నాయి. జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్యా పాఠశాలల్లో 1 నుంచి 9వతరగతి వరకు, ప్రైవేట్ యాజమానాల్లో 6 నుంచి 9వతరగతి వరకు ఎస్‌సీఈఆర్టీ ద్వారా జారీ చేయబడిన ప్రశ్నపత్రాలతో మాత్రమే ఈ పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

స్వల్పమార్పులతో నిర్వహణ...

మారిన విద్యావిధానాలకు అనుగుణంగా స్వల్పమార్పు లతో ఎస్‌ఏ-2 పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. 1 నుంచి 8వతరగతి వరకు విద్యార్థులకు క్లాస్‌రూమ్ బేస్డ్ అసెస్మెంట్ (సీబీఏ)ను నిర్వహిస్తారు. 9వ తరగతి విద్యార్థులకు మాత్రం 10వతరగతి మాదిరిగానే ఎస్‌ఏ-2 పరీక్షలు జరగనున్నాయి. క్లాస్‌రూమ్ బేస్డ్ అసిస్మెంట్‌కు ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల విద్యార్థులకు ప్రశ్నపత్రంతోపాటు ఓఎంఆర్ షీట్ అందిస్తారు. వీరిలో కూడా 1 నుంచి 5వతరగతి వరకు అన్ని సబ్జెక్టులకు కలిపి ఒక ఓఎంఆర్, 6, 7, 8 తరగతులకు లాంగ్వేజ్ పరీక్షలకు ఒక ఓఎంఆర్, నాన్ లాంగ్వేజ్ పరీక్షలకు మరో ఓఎంఆర్ షీట్ అందిస్తారు. ప్రైవేట్ యాజమాన్య పాఠశాలల విద్యార్థులకు మాత్రం కేవలం ప్రశ్నపత్రాలను మాత్రమే అందిచనున్నారు. ఆ పత్రంలో అబ్జెక్టివ్ తరహా ప్రశ్నలతోపాటు డిస్క్రిప్టివ్ తరహా ప్రశ్నలు కూడా ఇస్తారు. విద్యార్థులు జవాబులను ప్రశ్నపత్రంలోనే టిక్ చేయాలి, రాయాలి. అలాగే ఓఎంఆర్‌లో బబుల్ చేయాలి. 9వతరగతి విద్యార్థులకు ఎస్‌ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల మాదిరిగా ప్రశ్నపత్రాలు 100 మార్కులకు ఉంటాయి. కాగా, ఈ పరీక్షలకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ షెడ్యూల్ విడుదల చేసింది. 1 నుంచి 8వతరగతి వరకు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, 9వతరగతి విద్యార్థులకు ఉదయం 9 నుంచి 12.15 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ప్రతిరోజూ ఎమ్మార్సీ నుంచి ఉపాధ్యాయులు సంబంధిత ప్రశ్నపత్రాలను గంట ముందు పాఠశాలలకు అందిస్తారని డీఈవో రామారావు తెలిపారు.



బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్

జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

● జిల్లా కలెక్టర్ హరినారాయణన్

నెల్లూరు (వీఆర్సీ) ఏప్రిల్ 5 : స్వాతంత్ర్య సమరయోధుడు, భారత ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు తన జీవితం త్యాగం చేశారని, ఆయన జీవితం నేటితరానికి స్ఫూర్తిదాయకమని కలెక్టర్ హరినారాయణన్ కొనియాడారు. శుక్రవారం జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా నగరంలోని వేదాయపాళెం కూడలిలోని ఆయన విగ్రహానికి కలెక్టర్ పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కలెక్టరేట్‌లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి డీఆర్వో లవన్న పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించారు.

సంగమేశ్వరుడి ఉత్సవాలకు అంకురార్పణ

సంగం, ఏప్రిల్ 5: సంగమేశ్వరుడి బ్రహోత్సవాల్లో భా గంగా మొదటిరోజు ఉదయం స్వామికి అంకురార్పణ పూజ కార్యక్రమంను వైభవంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా వేదపండితులు పెన్నా నది జలాలతో అభిషేకాలు చేశారు. అనంతరం వేద మంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ అంకురార్పణ చేపట్టారు. కార్యక్రమానికి ప్రధాన అర్చకులు టంగుటూరి గోపాలకృష్ణమూర్తి, వెంకటలక్ష్మీ దంపతులు ఉభయ కర్తలుగా వ్యవహరించారు. భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

మార్కెట్ కమిటీలు నిర్వీర్యం!

- ఏళ్ల తరబడి పేరుకుపోయిన బకాయిలు
- గోదాములకు అందని అద్దె
- సివిల్ సప్లయీస్ నుంచే రూ.4.62 కోట్ల పెండింగ్

నెల్లూరు (వ్యవసాయం), ఏప్రిల్ 3 : పంటలపై వసూలు చేసే 2 శాతం సెస్సు, గోదాముల అద్దెలపైనే వ్యవసాయ మార్కెట్ కమిటీల (ఏఎంసీ) ఆదాయం ఆధారపడి ఉంటుంది. ఇలా వచ్చే ఆదాయంతోనే సిబ్బంది జీతాలు, కమిటీ అభివృద్ధి, పాలవర్గ సభ్యులకు గౌరవ వేతనాలు, విద్యుత్ బిల్లులు, అదనపు గోదాముల నిర్మాణం ఇతరత్రా నిర్వహణ జరుగుతుంటుంది. అయితే కొన్నేళ్లుగా గోదాముల అద్దె బకాయిలు రూ.కోట్లలో పేరుకుపోవడంతో నిర్వహణ కష్టంగా మారుతోంది. ఎప్పుడూ వ్యాపారాలతో కళకళలాడే వ్యవసాయ మార్కెట్ కమిటీలు పాలకవర్గం నిర్లక్ష్యం కారణంగా మనుగడే కష్టంగా మారుతోంది. కేవలం రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారుతున్నాయనే భావన రైతుల్లో కలుగుతోంది.

● 8 ఏఎంసీలు.. 50 గోదాములు

జిల్లాలో నెల్లూరు, కోవూరు, కావలి, ఆత్మకూరు, ఉదయగిరి, కందుకూరు, సర్వేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉన్నాయి. ఈ 8 కమిటీల పరిధిలో 50 గోదాములు ఉండగా, దాదాపు 57,650 మెట్రిక్ టన్నుల వరకు వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసుకోవచ్చు. వెయ్యి మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన పెద్ద గోదాము ద్వారా నెలకు దాదాపు రూ.33వేలు, 600 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాము ద్వారా నెలకు రూ.16వేల నుంచి 18వేల వరకు ఆదాయం ఉంటుందని మార్కెటింగ్ శాఖ అధికారులు చెబుతున్నారు. అయితే ఆయా మార్కెట్ కమిటీల పరిధిలోని గోదాములను ఎక్కువగా పౌరసరఫరాల శాఖ అద్దెకు తీసుకుని బియ్యం నిల్వలు చేసుకుంటుంది. మరికొన్ని రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను దాచుకుంటారు. మరికొన్నింటిని గృహనిర్మాణ శాఖ అద్దెకు తీసుకుంది.



రూ.4.62 కోట్ల వరకు బకాయిలు

జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలోని గోదాము లను అద్దెకు తీసుకున్న పౌరసరఫరాల శాఖ నుంచే అధికంగా బకాయిలు ఉన్నట్లు తెలుస్తోంది. గత కొన్నేళ్లుగా కమిటీలకు దాదాపు రూ.4.62కోట్ల అద్దె బకాయిలు రావాల్సి ఉంది. రాపూరు కమిటీకి రూ.24.5 లక్షలు, కందుకూరు కమిటీకి రూ.70.63లక్షలు, ఉదయ గిరిలో రూ.62.68 లక్షలు, అత్యధికంగా కావలి కమిటీకి రూ.3.04కోట్ల వరకు బకాయిలు పేరు కుపోయి ఉన్నాయి. మార్కెటింగ్‌శాఖ అధికారులు సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు సమాచారం ఇస్తున్నారు. అయితే అప్పుడప్పుడు కొంత చెల్లిస్తున్నా బకాయిలు మాత్రం రూ.కోట్లలో ఉన్నాయి. దీం తో సిబ్బందికి వేతనాలు, గోదాముల నిర్వహణ కష్టత రమైందని పలువురు నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక కమిటీకి సెస్సు రూపంలో వచ్చే ఆదాయంలో దాదాపు 45 శాతం ప్రభుత్వానికి జమ చేయాలన్న నిబంధన ఉండటంతో మార్కెట్ కమిటీలకు ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదని, కమిటీల అభివృద్ధిపై సభ్యులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని కేవలం రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి.

మేమేం తప్పు చేశాం మా బకాయిలు ఇవ్వండి!



నెల్లూరులోని విద్యుత్ భవన్

- విద్యుత్ సంస్థకు తేల్చి చెబుతున్న కాంట్రాక్టర్లు
- పర్సంటేజీల కోసం బడా కాంట్రాక్టర్లకు ఇస్తున్నారని ఆగ్రహం
- రూ.10 కోట్ల వరకు పెండింగ్!

నెల్లూరు (జడ్పీ), ఏప్రిల్ 5 : విద్యుత్ శాఖ చిన్న కాంట్రాక్టర్లకు షాక్ ఇస్తోంది. పనులు చేయించు కోవడంలో ఉన్న శ్రద్ధ బిల్లుల చెల్లింపుల్లో లేకపోవడంతో వారు లబోదిబో మంటున్నారు. పర్సంటేజీల కోసం బడా కాంట్రాక్టర్లకు ప్రాధా న్యత ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో అత్యవసర పనులను సైతం తాము చేయలేమని చేతులెత్తేస్తున్నారు. వేసవిలో అత్యవసర పనులు అయిన ట్రాన్స్‌ఫార్మటర్ల ఏర్పాటు, లైన్లు తదితర పనులు చేయించేందుకు అధికారులు నానా అవస్థలు పడుతున్నారు.

● రూ.పది కోట్లకుపైగా బకాయిలు

విద్యుత్ శాఖలో సబ్‌స్టేషన్ల నిర్మాణాలు, పెద్ద పెద్ద లైన్ల ఏర్పాటు తదితర పనులను బడా కాంట్రాక్టర్లు చేస్తుంటారు. ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, విరిగిన స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు, త్రీఫేస్ లైన్ల ఏర్పాటు, కాలనీలు, రైతులకు విద్యుత్ సరఫరా పనులను జిల్లా పరిధిలో చిన్న కాంట్రాక్టర్లు చేస్తుంటారు. జిల్లాలో దాదాపుగా 35 నుంచి 40 మంది వరకు కాంట్రాక్టర్లు ఏళ్ల తరబడిగా ఈ పనులు చేస్తున్నారు. అయితే, వీరికి గడిచిన ఆర్నెల్లుగా బకాయిలు ఆపేసినట్టు సమాచారం. ఒక్కో కాంట్రాక్టర్‌కు రూ.40 లక్షల నుంచి 50 లక్షల మేర బిల్లులు చెల్లించాల్సి ఉండగా, మొత్తంగా రూ.10 కోట్లకుపైగా బకాయిలు నిలిచి ఉన్నాయి. అయితే, గత సీఎండీ కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, కొత్త మీటర్లు అందజేసే ఏజెన్సీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు బడా కాంట్రాక్టర్లకు వెంటనే బిల్లులు మంజూరు చేస్తూ చిన్న కాంట్రాక్టర్లకు బకాయిలు పెడుతూ వచ్చాడని కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు.

● అత్యవసర పనులకు ఇబ్బందులు

వేసవి కావడం, ఎండలు మండుతుండటంతో విద్యుత్ వినియోగం భారీగా పెరిగిపోతోంది. దీంతో ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లపై అదనపు లోడు పడుతుండటంతో మరమ్మతులకు గురవుతున్నాయి. వెంటనే వాటి స్థానంలో వేరే పరికరాలను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరించాల్సి ఉండగా బకాయిలు ఇవ్వనిదే పనులు చేయలేమని కాంట్రాక్టర్లు తెగేసి చెబుతున్నారు. దీంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా బకాయిలు మంజూరు చేస్తే తప్ప వేసవిలో నాణ్యతమైన విద్యుత్‌ను అందించే అవకాశం ఉండదని కాంట్రాక్టర్లు పేర్కొంటున్నారు.

రాష్ట్రాభివృద్ధి కోసమే ఎన్డీయేతో జత

● చంద్రబాబును సీఎంను చేసుకుందాం ● ఆత్మీయ సమావేశంలో ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి పిలుపు

కావలి, ఏప్రిల్ 5 : రాష్ట్రాభివృద్ధి కోసమే టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బీజేపీతో జత కట్టి ఎన్డీఏ కూటమిలో చేరారని ఆ కూటమి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. టీడీపీ, బీజేపీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం శుక్రవారం కావలిలోని ఓ కల్యాణ మండపంలో జరి గింది. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ మూడు పార్టీలు కలిసి కూటమిగా ముందుకు వెళ్లటం రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. నరేంద్ర మోదీ లాంటి ప్రధానమంత్రిని తాను చూడలేదని ఆయన పీఎం కావటం మనదేశ అదృష్టంగా చెప్పుకొచ్చారు. కేంద్రంలో తిరిగి ఎన్డీయే కూటమికి ఎలాంటి ఢోకా లేదన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ అని, ఆయన పేరు చెబితే ఇతర దేశాలలో కూడా ఒక ఇమేజ్ ఉందన్నారు. కూటమిలోని మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు అందరం కష్టపడి సైనికుల్లా పనిచేసి చంద్ర బాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. కేంద్ర సహకారం ఉండటంతో పాటు చంద్రబాబు కు ఉన్న ఇమేజ్‌తో ఇతర దేశాల నుంచి పారిశ్రామిక వేత్తలు వస్తారని అన్నారు.



టీడీపీ, బీజేపీ ఆత్మీయసమావేశంలో మాట్లాడుతున్న వేమిరెడ్డి

ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా కావ్య క్రిష్ణారెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రాన్ని బాగు చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంద న్నారు. బ్రహ్మ, విష్ణు ఈశ్వరుడు కలియికతో రాష్ట్రంలో రాక్షస పాలనను అందరం కలిసి తరిమి కొట్టడానికి సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నేతలు వంశీధర్‌రెడ్డి, సురేంద్ర రెడ్డి, వాకాటి నారాయణరెడ్డి, కందుకూరు సత్యనారాయణ, ఆర్డీ విల్సన్, కంచర్ల మురళీధర్‌నాయుడు, కమల, సీవీసీ సత్యం, కామాక్షమ్మ, ప్రసన్న, పూనూరు మాధవి, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ వస్తే మహిళలకు వడ్డీలేని రుణాలు

- ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్
- నాయకులు, కార్యకర్తల ఘన స్వాగతం


పింఛన్ పెంపు గురించి అవ్వ, తాతలకు వివరిస్తున్న కాకర్ల సురేష్

సీతారామపురం, ఏప్రిల్ 5: టీడీపీ అధికారంలోకి వస్తే మహిళల నైపుణ్యాలు, ఆర్థిక అవకాశాలను పెంపొందించేందుకు 'కలలకు రెక్కలు' పథకం కింద వడ్డీ లేని రుణాలను అందజేస్తామని ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తెలిపారు. శుక్రవారం గుండుపల్లి, ఓగురువారిపల్లి, చింతోడు, బోడసిద్ధయిపల్లి, సీతారామపురం పంచాయతీల్లో ఇంటింటి ప్రచారానికి వెళ్తున్న ఆయనకు మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాకర్ల ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి వద్ద కూర్చొని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల అనంతరం తమ సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చారు. ప్రతిఇంటికి వెళ్లి తెలుగుదేశంకు ఓటు వేయాలని పార్టీ మేనిఫెస్టోని వివరించారు. 40ఏళ్ల రాజకీయ అనుభవం అని చెప్పుకుని తిరిగే మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఏ ఒక్కరికైనా ఆర్థికసాయం చేశాడా, ఏ గ్రామానికైనా మంచి పనులు చేశాడా అని ప్రశ్నించారు. తాను రాజకియాల్లోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా నియోజకవర్గంలో ప్రత్యక్షంగా 20వేల కుటుంబాలకు, పరోక్షంగా పది వేలకు టుంబాలకు ఆర్థికసాయం చేశానన్నారు. వైద్యం, జీవనోపాధి, అన్నదాన కార్యక్రమాలు, మంచి నీటి చలివేంద్రాల ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. సంపాదించిన సొమ్మును పది మందికి పంచి దానం చేసే తాను గొప్పవాడో, ఉన్నది దోచుకుని తినే వైసీపీ నాయకులు మంచివారో ఓటర్లు ఆలోచించాలన్నారు. సొంత మండలం నందవరం తారు రోడ్డు వేయలేని మేకపాటి సోదరులు పక్క నియోజకవర్గం ఉదయగిరికి ఏమి అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. రోజుకో సమస్య సృష్టించి ఎన్నికల్లో గెలవాలని వైసీపీ నాయకులు చూస్తున్నారని వారి మాటలు నమ్మొద్దన్నారు. వైయస్ జగన్ వలంటీర్లకు రాజకీయరంగు అంటించకుండా చట్టభద్రత కల్పించి రాజకీయాలకతీతంగా జీతభత్యాలు ఇచ్చి ఉంటే ఈ రోజు రాష్ట్రంలో వలంటీర్లకు ఇలాంటి సమస్య వచ్చేది కాదన్నారు. తాము వాలంటీర్లకు వ్యతిరేకం కాదని అధికారంలోకి వచ్చిన వెంటనే వలంటీర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామన్నారు. మండల ప్రజలు ఒక్కసారి తనకు, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి మద్దతు పలికి తెలుగుదేశం భారీ మెజారితో గెలుపొందేలా చూడాలన్నారు. ప్రతి ఒక్కరికీ అన్ని వేళలా అందుబాటులో ఉంటానని చెప్పారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు, సూపర్ సిక్సర్ క్యాలెండర్లను పంపిణీ చేశారు. మండల క్లస్టర్ ఇన్‌చార్జి వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, చింతల శ్రీనువాసులు, మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు, చేన్నకేశవులు, బోగినేని కాశి రావు, సీతారామపురం సర్పంచ్ భాగ్య కుమారి, పాలిశెట్టి శ్రీనివాసులు, మాజీ జెడ్పీటీసీ కలివెల జ్యోతి, జాషువా, సర్పంచ్‌లు వెంకటసుబ్బయ్య, ఆదినారాయణ, చంద్రారెడ్డి పాల్గొన్నారు.


ప్రచారరథంపై మాట్లాడుతున్న కాకర్ల

రాక్షస పాలన పోయి.. రామరాజ్యం రావాలి

- ఆత్మకూరు టీడీపీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి


చేజర్లలో బహిరంగ సమావేశంలో నాయకులు, కార్యకర్తలతో ఆనం మనారాయణరెడ్డి

చేజర్ల: రామరాజ్యం రావాలంటే రాక్షసపాలన పోవాలని ఆత్మకూరు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలో టీడీపీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కొమ్మి లక్ష్మయ్యనాయుడుతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సమావేంలో మాట్లాడారు. చెంతనే సోమశిల డ్యాం ఉన్నా ఈ సంవత్సరం సోమశిల దక్షిణ కాలువకు నీటిని విడుదల అడ్డుకునేందు దుకు ప్రస్తుత శాసనసభ్యులు తీవ్రంగా అడ్డుకున్నాడో అధికారులకే తెలుసన్నారు. రాబోయే రోజుల్లో ఆత్మకూరు నియోజరవర్గంలో ఒక్క ఎకరాలకు నీరందలేదు అనే మాట రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా మండలంలో పది కోట్ల రూపాయలు పైగా అభివృద్ధి చేయగా వైసీపీ పాలకులు ఆ జాడే కన్పించలేదన్నారు. కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్ ఈడీ గిరినాయుడు, బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

భారీగా టీడీపీలోకి చేరికలు

బూధళ్ళ రాఘవరెడ్డి - సొసైటీ అధ్యక్షులు, గోపిదేశి అరుణ, సర్పంచ్, తిమ్మాయపాళెం, గొర్ల శివకుమారి- సర్పంచ్ బిల్లుపాడు, పర్చూరు విజయమ్మ- సర్పంచ్ చిత్తలూరు, గుమ్మా వెంకటేశ్వర్లు- సర్పంచ్ పాడేరు, గుమ్మా ప్రభావతి- ఎంపీటీసీ పాడేరు, గార్లపాటి రాజమ్మ- ఎంపీటీసీ వావిలేరు, నాగిపోగు తిరపతమ్మ- ఎంపీటీసీ టికేపాడు, షేక్ మస్తాన్ - ఎంపీటీసీ పుట్టుపల్లి, షేక్ సిరాజుద్దీన్ ముస్లిం మైనార్టీ నాయకులు ఆనం సమక్షంలో టీడీపీలో చేరారు.

అనుచరులతో టీడీపీలో చేరిన వైసీపీ సర్పంచు

అనంతసాగరం: గౌరవరంకు చెందిన వైసీపీ సర్పంచు శాఖమూరి సుబ్బారావు టీ డీపీలో చేరారు. నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఆత్మకూరులో తన అనుచరులు 200మందితో పార్టీలో చేరారు.

బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు స్ఫూర్తిదాయకం

- ఘనంగా ఆయన జయంతి వేడుకలు
- పూలమాలలు వేసి నివాళులర్పించిన నేతలు, నాయకులు
- ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ నేతల ప్రసంగం


ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో నివాళులర్పిస్తున్న వైద్యులు, సిబ్బంది


సీతారామపురం: నివాళులర్పిస్తున్న కాకర్ల సురేష్

సీతారామపురం, ఏప్రిల్ 5: బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం సీతారామపురం బస్టాండ్‌సెంటర్‌లో ఆయన చిత్రపటానికి కాకర్ల సురేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతిఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందాలని వెనుకబడినవర్గాలు ఆనందంగా జీవించాలని కృషి చేసిన మహనీయుడు జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని సమ సమాజ స్థాపనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జి వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, చింతల శ్రీనువాసులు, మండల కన్వీనర్ కప్పా ప్రభకర్ రాజు, సీతారామపురం ఎంపీటీసీ తమ్మిశెట్టి వెంకటసుబ్బమ్మ, చేన్నకేశవులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: ఆత్మకూరులోని ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో సూపరింటెండెంట్ డాక్టర్ శేషారత్నం ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది భారత మాజీ ఉపప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యక్రమంలో ఆర్ఎం డాక్టర్ ఉషాసుందరి పాల్గొన్నారు. ఉప రవాణా శాఖ కార్యాలయంలో ఎంవీఐ రాములు, సిబ్బంది ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక రవితేజ కల్యాణ మండపంలో మాదిగల పోరాట సమితి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏపీఎంఆర్‌పీఎస్ నాయకులు ఏసుపోగు బాబు, అద్దంకి రామకృష్ణ, బి.శ్రీనివాసులు, డాక్టర్ అవినాష్ బాబుజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఉదయగిరి: స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఎంపీపీ మూలె పద్మజా వినయ్‌రెడ్డి, ఎంపీటీసీ గొల్లపల్లి తిరుపతి, మండల వైసీపీ కన్వీనర్ ఓబులరెడ్డిలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అలాగే ఎస్సీ కాలనీలో ఎమ్మార్పీఎస్ నాయకులు బకీరు జాషువా ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్లూరు వెంకటేశ్వరరెడ్డి, మాజీ మండల వైసీపీ కన్వీనర్ అక్కి భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచులు అక్కులరెడ్డి, సుబ్బారెడ్డి, నాయకులు అశోక్, యస్థానీ, ఉప్పుటూరి శ్రీను, ఎంఏ సలీం తదితరులు పాల్గొన్నారు.

దుత్తలూరు(ఉదయగిరి రూరల్): స్వాతంత్య్ర సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతిని దుత్తలూరులో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఎస్పీ జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్‌మాదిగ, మాజీ జడ్పీటీసీ చీదర్ల మల్లికార్జున, నాయకులు గొల్లపల్లి మోహన్‌రావు, బర్రె అర్జున్, కొసినపోగు రవి, గొల్లపల్లి లక్ష్మయ్య, సుందరరాజ్, రమణయ్య, అనిల్ పాల్గొన్నారు.

మర్రిపాడు: మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఉప ప్రధానిగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బొద్దుకూరు మహేష్ మాదిగ, లక్ష్మయ్య మాదిగ, కన్నెమరకల తిరుపతయ్య మాదిగ, అంకయ్య మాదిగ పాల్గన్నారు.


ఉదయగిరిలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ మూలె పద్మజా వినయ్‌రెడ్డి


మర్రిపాడు: నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ముస్లిం పెద్దలకు రంజాన్ కానుక అందజేత

ఆత్మకూరు, ఏప్రిల్ 5: రంజాన్ పవిత్రమాసం సందర్భంగా శుక్రవారం స్థానిక పెద్ద మసీదులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని 12 మసీదులకు సంబంధించిన 40 మంది మౌజన్, పేష ఇమామ్, హాఫీజ్ సాబ్‌ల (మత ప్రబోధకులు)కు గౌరవ పారితోషకం కింద బీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి నగదును అందజేశారు. ముస్లిం సోదరులకు తోడ్పాటు అందిస్తానని తెలిపారు. ముస్లీం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తార్‌నాథ్‌రెడ్డిని పలువురు మసీదు పెద్దలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జమియా మసీదు ముతవల్లి షేక్ అహ్మద్, సెక్రటరీ ఎండీ సాధిక్ హుసేన్, ముజ్జు, సయ్యద్ మున్నా పాల్గొన్నారు.

మసీదుల ముస్తాబు

ఉదయగిరి, ఏప్రిల్ 5: మండలంలోని గ్రామాల మసీదులు రంజాన్ పండుగను పురస్కరించుకుని శుక్రవారం ముస్తాబయ్యాయి. ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో శనివారం షబ్-ఏ-ఖదర్ పండుగను జరుకోనున్నారు. అందులో భాగంగా మండలంలోని గండిపాళెం, వెంగళరావునగర్, దాసరిపల్లి, బిజ్జంపల్లి, పుల్లాయపల్లి, అయ్యవారిపల్లి, ఉదయగిరిలోని మసీదులను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

ఆపస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

సంగం, ఏప్రిల్ 5: స్థానిక అంజనేయస్వామి ఆలయం సమీపంలో ఆపస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు శుక్రవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రతిఏటా వేసవిలో ప్రయాణికుల కోసం ఈ కార్యక్రమం చేపడతామన్నారు. తొలిరోజు మజ్జిగ పంపిణీ చేశారు. రేపటినుంచి రెండు నెలలపాటు చలివేంద్రం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సురేంద్రరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, నారాయణ, అన్నె సురేంద్ర పాల్గొన్నారు.


సంగం: చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేస్తున్న ఆపస్ ఉపాధ్యాయులు

కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యం

వింజమూరు, ఏప్రిల్ 5: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే దేశంలోనూ ఇటు రాష్ట్రంలోనూ అభివృద్ధి సాధ్యమని ఉదయగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సోము అనిల్‌కుమార్ రెడ్డి తెలిపారు. బుక్కాపురం పంచాయతీలో శుక్రవారం 100 మంది ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పది సంవత్సరాలుగా రాష్ట్రంలో కాంగ్రెస్ లేని లోటు అందరూ చూశారన్నారు. గత ప్రభుత్వాలు ముందుచూపు లేకుండా ప్రజలకు ఉపయోగపడే ఏ మంచిపని చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతు రుణమాఫీ, గిట్టుబాటు ధర తీసుకొస్తామన్నారు. ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు అందరికీ ఉచిత విద్యుత్ కూడా అందిస్తామని తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఒక కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మద్దూరు రాజగోపాల్‌రెడ్డి, జగదీష్ ఉన్నారు.

రెండు నెలల్లో చంద్రోదయం

- 11వ వార్డులో వేమిరెడ్డి, కావ్యకు ప్రజల నీరాజనాలు


కావలి: ఓటు అభ్యర్థిస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావ్య క్రిష్ణారెడ్డి

కావలి, ఏప్రిల్ 5: మరో రెండు నెలల్లో చంద్రోదయం రానుందనే ఆనందంతో ఎన్నికల ప్రచారంలో ఓట్లు అడగక ముందే ప్రజలు సైకిల్ గుర్తుకే తమ ఓట్లు అని చెబుతూ ముందుకు వస్తున్నారని నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. కావలి పట్టణ 11వ వార్డులోని అంబేద్కర్ నగర్‌లో శుక్రవారం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ఆ వార్డు ఇన్‌చార్జి జ్యోతిబాబూరావు ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులో ప్రతి ఇంటికీ వెళ్లి వారి సమస్యలు తెలుసుకుంటూ టీడీపీ అధికారంలోకి వస్తే అందించే పథకాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 4వేల పింఛన్ ప్రతినెలా మీ ఇంటికి వచ్చి అందించటం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఉంటున్న ఇళ్లకు నివేశన స్థలాల పట్టాలు లేవని అడుగుతున్నారని, టీడీపీ అధికారంలోకి రాగానే పట్టాలు ఇప్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు, జనసేన ఇన్‌చార్జి అళహరి సుధాకర్, సిద్ధూ, టీడీపీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

- **టీడీపీలోకి భారీ చేరికలు**

కావలి రూరల్ మండలం లక్ష్మీపురం, వెంకటేశ్వరపురం, ఆదినారాయణ పురానికి చెందిన టీడీపీ రూరల్ మండల అధ్యక్షుడు ఆవుల రామకృష్ణ ఆధ్వర్యంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ముసునూరు టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అవ్వ క్రిష్ణారెడ్డి వారికి పార్టీ కండువాలను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే కావలి పట్టణ వైసీపీ అధికారప్రతినిధి గంగు చంద్రశేఖర్ ఏటూరి శివ, మెట్టుకూరు అమరజీవిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరగా కండువా కప్పి కావ్య ఆహ్వానించారు.

టీడీపీ పాలనలోనే బడుగు వర్గాల అభివృద్ధి : మాలేపాటి

బిట్రగుంట (దగదర్తి) : తెలుగుదేశం ప్రభుత్వ పాలనలోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి జరుగుతుందని కావలి నియోజకవర్గ నాయకుడు మాలేపాటి సుబ్బానాయుడు అన్నారు. శుక్రవారం దగదర్తి మండలం చెన్నూరు పంచాయతీలో టీడీపీ నేతలు, కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల కన్వీనర్ అల్లం హనుమంత రావు, నేతలు జలదంకి శ్రీహరినాయుడు, మల్లికార్జునరెడ్డి, రమణయ్య, శ్రీనివాసులు, రమణమ్మ, ప్రసాద్‌నాయుడు, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం

బిట్రగుంట: బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ ఇబ్రహీంపేటలోని కల్యాణ మండలంలోని వైసీపీ, ఇతర పార్టీల నుంచి శుక్రవారం పలువురు టీడీపీలో చేరారు. మండల పార్టీ కన్వీనర్ మాలేపాటి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి పార్టీల కావలి అసెంబ్లీ అభ్యర్థి (కావ్య) దగ్గుమాటి క్రిష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నాగులవరం మాజీ ఎంపీటీసీ వైసీపీ నేత పిన్నిబోయిన సుధాకర్ అతని అనుచరులు దాదాపు 150 మందికిపైగా టీడీపీలో చేరారు. విశ్వనాథరావుపేట పంచాయతీకి చెందిన శ్రీధర్, రాజశేఖర్‌తో పాటు పలువురు పార్టీ కండువా కప్పుకున్నారు. విశ్వనాథరావుపేట కొత్తూరు వార్డు సభ్యులు బాలాజీ మరి కొందరు బీద, కావ్యల చేతుల మీదుగా పార్టీ కండువ కప్పుకున్నారు. కప్పరాళ్ళ తిప్పకు చెందిన పలువురు యువత, మహిళలు టీడీపీలో చేరారు. రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు చెంచయ్య తదితరులు చేరారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ళ పాలనలో అభివృద్ధి శూన్యం అన్నారు. కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబునాయుడుకే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నేత పమ్మిడి రవికుమార్‌చౌదరి, దగ్గుమాటి వేణుగోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, మాధవరావు, సుధీర్‌బాబు, రఘురామ్ నాయుడు, రమేష్‌రెడ్డి, విజయకుమార్, ఆదిశేషయ్య, కోటారెడ్డి తదితరులు ఉన్నారు.


బిట్రగుంట : మాట్లాడుతున్న బీద రవిచంద్ర

ప్రశ్నిస్తే ఇబ్బందులకు గురిచేసే ప్రభుత్వం అవసరమా

అల్లూరు: ప్రశ్నిస్తే ఇబ్బందులకు గురిచేసే ప్రభుత్వం ప్రజలకు అవసరమా అని నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు బీద గిరిధర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన అల్లూరు పట్టణ పరిధిలోని దళితవాడలో శుక్రవారం సాయంత్రం వాకాటి బినీత్‌రెడ్డి, చందన్‌రెడ్డిలతో కలసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బండి శ్రీనివాసులు రెడ్డి, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, అరగల రమణయ్య, అనూరాధ, కరీమా పాల్గొన్నారు.

ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు


బాబు జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వేమిరెడ్డి, కావ్య

కావలి టౌన్, ఏప్రిల్ 5: మాజీ ఉప ప్రధాని దివంగత బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ట్రంకురోడ్డులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నేతలు కిరణ్, మందా వెంకటేశ్వర్లు, కొండయ్య, నరసయ్య, జయంత్, రాఘవులు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి నివాసం వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి, కావ్య కృష్ణారెడ్డిలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే నివాసంలో జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎమ్మెల్యే తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- **కందుకూరు:** దివంగత భారత ఉపప్రధాని డాక్టరు బాబు జగ్జీవన్‌రామ్ జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కందుకూరు సబ్ కలెక్టరు జి విద్యాధరి ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టరు కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం, మండల రెవిన్యూ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాల్లో జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమం నిర్వహించి నివాళులర్పించారు. కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ, జనసేన, బీజేపీల అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, ఎస్సీసెల్ ప్రతినిధులతో కలిసి పట్టణంలోని చర్చి సెంటర్‌లో ఉన్న జగ్జీవన్‌రామ్ కాంస్య విగ్రహం వద్దకు చేరుకుని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీజేపీ నాయకులు గట్టమనేని హరిబాబు, జొన్నాదుల రాఘవయ్య, జగన్నాథం వైకుంఠం, మన్నేపల్లి వరప్రసాదరావు తదితరులు చర్చి సెంటర్‌లోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసీపీ కార్యాలయంలో బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి నివాళులర్పించారు. ఎంఆర్‌పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీల ప్రతినిధులు జగదంకి నరసింగరావు, వర్ల దేవదాస్ మాదిగ, ముత్తు, కిట్టు తదితరులు పట్టణంలోని చర్చి సెంటర్‌లో ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద ఆయన జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు.

కలిగిరి: జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కలిగిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నందిపోగు వెంగళరావు, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు ఐమూరి మోజెస్, ఎమ్మార్పీఎస్ నాయకులు తుమ్మూరి చిన్నా, పేమల మాల్యాద్రి, ఎలికా మాలకొండయ్య పాల్గొన్నారు.

అల్లూరు: టీడీపీ ఎంపీ అభ్యర్థి కార్యాలయంలో శుక్రవారం జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు బీద గిరిధర్, కావ్య కృష్ణారెడ్డి అల్లుడు బినీత్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మేనల్లుడు చందన్‌రెడ్డిలు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు.

ఉలవపాడు: మండల పార్టీ కార్యాలయంలో టీడీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రావినూతల రమేష్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు పొడపాటి సుధాకర్, ఎస్సీ సామాజిక నాయకులు జీ మోషే, రావిపాటి శ్రీనులతోపాటు మండలంలోని అన్ని గ్రామాల నుంచి టీడీపీ నాయకులు ఉన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ లక్ష్మీ సుధారాణి జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

లింగసముద్రం : స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు అడపా రంగయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్‌ల ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బింకం శేషయ్య, సీహెచ్ బాలకోటయ్య, జంపాల శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా : కాకర్ల

కలిగిరి: ఉదయగిరి నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఒక్కసారి అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని కాకర్ల సురేష్ పేర్కొన్నారు. తొలిసారిగా మండలంలోని రావులకొల్లు గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాకర్ల మాట్లాడుతూ ప్రతి గ్రామం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యమన్నారు. పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిని, తనని అఖండ మెజార్టీతో గెలిపిస్తే రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని రోల్ మోడల్ చేస్తామని పేర్కొన్నారు.

పలు కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరిక


ఇంటూరి సమక్షంలో టీడీపీలో చేరుతున్న చెర్లోపాలెం ఎస్సీకాలనీ వాసులు

కందుకూరు, ఏప్రిల్ 5: వలేటివారిపాలెం మండలం చెర్లోపాలెం ఎస్సీ కాలనీకి చెందిన 10 కుటుంబాల వారు కందుకూరు నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. నత్తా సింగయ్య, నత్తా రామారావు, కసుకుర్తి లక్ష్మీనారాయణ, లింగాబత్తిన మాల్యాద్రి, దాసరి సింగయ్య, పులి మోషే తదితరులు వైసీపీకి రాజీనామా చేసి స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ నాగేశ్వరరావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అలాగే ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని కొత్త పల్లెపాలెం గ్రామానికి చెందిన పల్లెకారుల కుటుంబాల వారు గొల్లపోతు సురేష్ ఆధ్వర్యంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారంతా కందుకూరుకు తరలివచ్చి స్థానిక పార్టీ కార్యాలయంలో కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టీడీపీలో చేరగా వారందరికీ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు.

పెద్ద మసీదులో ఇంటూరి ప్రార్థనలు

పట్టణంలోని పెద్ద మసీదులో టీడీపీ, బీజేపీ, జనసేనల ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం రాత్రి ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు. ముస్లిం సోదరులు ఏర్పాటుచేసిన ఇఫ్తార్‌విందులో పాల్గొన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, షేక్ సలాం, షేక్ రఫి, ఖలీల్, ఫిరోజ్, నజీర్, మున్నా, రూబి, ఫాజిల్, వలీబాషా, సుల్తాన్, కాలేషా, షాకీర్ పాల్గొన్నారు.

1వ వార్డులో ఇంటింటి ప్రచారం



కందుకూరు టీడీపీ, జనసేన, బీజేపీల ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ఆయన సతీమణి సౌజన్యలు శుక్రవారం రాత్రి పట్టణంలోని 1వ వార్డు ఎర్రగుంటపాలెంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. టీడీపీ మినీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారంటీ సూపర్‌సిక్స్ పథకాలపై అవగాహన కల్పిస్తూ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావులకు సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. రామాలయంలో పూజలు అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

సాయం చేసిన చేతిని మరువమయ్యా...!


పసుపులేటితో మాట్లాడుతున్న వృద్ధురాలు

బిట్రగుంట, ఏప్రిల్ 5: ఇరుకులు... ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఆదుకుని సాయం చేసిన చేతిని మరువమయ్యా... అన్ని ఓ వృద్ధురాలు పసుపులేటి సుధాకర్ చేయిపట్టుకుని ఆప్యాయంగా పలుకరించింది. శుక్రవారం బోగోలు పంచాయతీ చెంచులక్ష్మీపురంలో స్వతంత్ర అభ్యర్థిగా కావలి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తున్న పసుపులేటి సుధాకర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అమ్మ, పిన్ని, బాబాయ్, అత్త, మామ, అన్న, తమ్ముడూ.. అంటూ పలకరిస్తూ ఇళ్ల వద్దకు వెళ్తున్న పసుపులేటికి ఆనందోత్సాహంతో స్థానికులు స్వాగతం పలికారు. కోవిడ్ సమయంలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా ఇళ్ళకు కూరగాయలు తదితర వస్తువులు పీఎస్ఆర్ ట్రస్ట్ సభ్యుల ద్వారా పంపించి ఆదుకున్నావని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి వేంకటేశ్వర్లు, అంథోని, జగదీష్, పసుపులేటి కృష్ణ, శ్రీహరినాయుడు, శ్రీనివాసులురెడ్డి, వెంకటరమణయ్య, షబ్బీర్, మాబాషా, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

- **ముస్లింల ఆత్మీయ సత్కారం**

కావలిటౌన్ : ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న పీఎస్సార్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్‌కు ముసునూరు ముస్లీం సోదరులు శుక్రవారం ఆత్మీయ సత్కారం చేశారు. పసుపులేటి మాట్లాడుతూ ముస్లీంలు సామాజికంగా వెనుకబాటుతనంలో ఉన్నారని, వారికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నానన్నారు.